RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



20 జూన్ 2025 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:18

# బనకచర్లను అడ్డుకోండి

**తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రాజెక్టు ప్రతిపాదన**

**జీడబ్ల్యూడీటీ, రాష్ట్ర పునర్విభజన చట్టం ఉల్లంఘనలకు పాల్పడుతున్న ఆంధ్రప్రదేశ్**

**గోదావరిలో 1000, కృష్ణాలో 500 టీఎంసీల జలాల వినియోగానికి బ్లాంకెట్ ఎన్‌వోసీ ఇవ్వండి**

**పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు, అన్ని అనుమతులు మంజూరు చేయండి**

**మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించండి....**

**ఇచ్చంపల్లి-నాగార్జున సాగర్ అనుసంధానంపై చర్చకు సిద్ధం..**

**జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతి**

**రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టీకరణ...**



ఢిల్లీ: తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజుబిలిటీ రిపోర్ట్‌ను తిరస్కరించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్-1980 (జీడబ్ల్యూడీటీ), ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రికి వారు తెలియజేశారు. ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. బనకచర్ల ప్రాజెక్టు అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ, పర్యావరణ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఏపీ చెబుతోందని.. జీడబ్ల్యూడీటీ-1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదన్నారు. 2014 ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), జల్‌శక్తి మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి అనుమతి పొందాలని.. బనకచర్ల విషయంలో ఏపీ వీటన్నింటిని ఉల్లంఘిస్తోందని కేంద్ర మంత్రికి తెలియజేశారు. బనకచర్ల విషయంలో ఏ నిబంధనలు పాటించని ఆంధ్రప్రదేశ్ వరద జలాల ఆధారంగా ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెబుతుండడం తీవ్ర అభ్యంతరకరమని జల్ శక్తి మంత్రితో సీఎం పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, జల్‌శక్తి మంత్రిత్వ శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్ట్ ముందుకెళ్లకుండా చూడాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్తపట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఏపీ చేపట్టిందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలియజేశారు. జీడబ్ల్యూడీటీ-1980 నిబంధనల ప్రకారం పోలవరం డిజైన్లు మార్పు చేసిందని, పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడుతోందని.. తాము అభ్యంతరాలు లేవనెత్తినా పనులు మాత్రం కొనసాగిస్తూనే ఉందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం వివరించారు. జాతీయప్రాజెక్టు అయిన పోలవరం విషయంలో ఎటువంటి నిబంధనలు ఉల్లంఘించకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. గోదావరిలో వరద జలాలున్నాయని నిజంగా ఏపీ భావిస్తుంటే పోలవరం-బనకచర్లకు బదులు కేంద్రం నిధులు ఇచ్చే ఇచ్చంపల్లి-నాగార్జున సాగర్ అనుసంధానం ద్వారా పెన్నా బేసిన్‌కు నీళ్లు తీసుకెళ్లే విషయంలో చర్చకు తాము సిద్ధమని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి తెలిపారు. కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 తీర్పు త్వరగా వెలువడేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో తాము ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీపడబోమని, అన్ని వేదికల ద్వారా సమస్యలు సామరస్యపూర్వకంగా పరిష్కారానికి ప్రయత్నిస్తామని సీఎం కేంద్ర మంత్రి పాటిల్ కు తెలియజేశారు. కేంద్ర స్పందన అనుకూలంగా లేకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కేంద్ర మంత్రికి సీఎం స్పష్టం చేశారు.

మేం 1500 టీఎంసీలకు వాడుకునేలా అనుమతులు ఇవ్వండి....

తెలంగాణకు గోదావరి నదిలో 1000 టీఎంసీలు, కృష్ణా నదిలో 500 టీఎంసీలు మొత్తంగా 1500 టీఎంసీల నీటి వినియోగానికి కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) జారీ చేయాలని, దానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 1500 టీఎంసీల నీటితో కోటిన్నర ఎకరాలకు నీరు అందుతుందని.. ఆ తర్వాత ఏపీ చేపట్టే ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను పరిశీలిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులకు అనుమతుల ప్రక్రియలో సత్వరం స్పందిస్తూ తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో మాత్రం అలసత్వం ప్రదర్శించడం తగదని జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ వైఖరితో ఇరు రాష్ట్రాల మధ్య పలు అపోహలు, ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు అన్ని రకాల అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

గంగా, యమునా నదుల ప్రక్షాళనకు నిధులిచ్చినట్లే మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. సుదీర్ఘంగా సాగిన సమావేశంలో తమ విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. బనకచర్లకు సంబంధించిన డీపీఆర్ తమకు అందలేదని కేంద్ర మంత్రి తెలిపారని... త్వరలోనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ తెలిపారు. సమావేశంలో ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పి. జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు వేగంతో రైతు భరోసా

**నాలుగు రోజుల్లోనే రూ.6405 కోట్లు**

**-62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ**




రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వానాకాలం పంటల పెట్టుబడి సాయంగా అందిస్తున్న రైతు భరోసాను రికార్డు వేగంతో పంపిణీ చేస్తోంది. తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు జమ చేస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రకటించిన మేరకు ఆర్థిక శాఖ ఏ రోజుకారోజు నిధులను విడుదల చేస్తుంది. వ్యవసాయ శాఖ అందించిన జాబితాల ప్రకారం రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. 16వ తేదీన రైతు నేస్తం వేదికగా స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా చెల్లింపులను ప్రారంభించారు. నాలుగు రోజుల్లోనే రికార్డు వేగంతో రూ. 6,405 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసింది. గురువారం సాయంత్రం వరకు రాష్ట్రంలో అయిదు ఎకరాల్లోపు భూములున్న రైతులందరి ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమయ్యాయి. ఇప్పటివరకు మొత్తం 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు జమైనట్లు వ్యవసాయ శాఖ ప్రకటించింది. మొత్తం ఒక కోటి ఆరు లక్షల ఎకరాలకు (1.06 కోట్లు) ఎకరాల భూములకు పెట్టుబడి సాయం అందింది. ఒక ఎకరంలోపు 24.22 లక్షల మంది రైతులు, రెండెకరాల లోపు 17.02 లక్షల మంది, మూడు ఎకరాల లోపు 10.45 లక్షల మంది, 4 ఎకరాల లోపు 6.33 లక్షల మంది, 5 ఎకరాల లోపు 4.43 లక్షల మంది ఇప్పటివరకు రైతు భరోసా పథకం ద్వారా లబి పొందారు.వానాకాలం పంటలకు సరైన అదునులో ఎకరానికి రూ.6 వేల చొప్పున పెట్టుబడి సాయం తమ ఖాతాల్లో జమ కావటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం రైతు భరోసా నిధులను వేగంగా చెల్లింపులు చేస్తున్న తీరు కొత్త రికార్డు నెలకొల్పింది.

# హైదరాబాద్ మెట్రో ఫేజ్- ×× మంజూరు చేయండి...



కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

ఢిల్లీ: హైదరాబాద్ మెట్రో ఫేజ్- ×× కు సత్వరమే అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి ఖట్టర్‌తో ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్- ×× అవసరం ఎంతో ఉందని సీఎం కేంద్ర మంత్రికి తెలియజేశారు. రూ.24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. మెట్రో ఫేజ్-×× సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా సాగడంతో పాటు రహదారులపై రద్దీ తగ్గుతుందని.. సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి ఖట్టర్‌కు తెలిపారు. పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు డీపీఆర్ సమర్పించిన విషయాన్ని కేంద్ర మంత్రికి సీఎం గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-×× ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పి.జితేందర్ రెడ్డి, మెట్రో ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# దత్తత పేరుతో వాసాలమర్రిని ఆగం చేసిన కేసీఆర్

**కేసీఆర్ బాధితులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను**

**స్వయంగా అందజేసిన మంత్రి పొంగులేటి**



వాసాలమర్రి, హైదరాబాద్...వాసాలమర్రి గ్రామాన్ని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆగమాగం చేస్తే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా వాసాలమర్రిలో అర్హులైన 205 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంత్రి గారు మంజూరీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ వాసాలమర్రి గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని విమర్శించారు. నాడు గ్రామస్తులతో కేసీఆర్ సంహపంక్షి భోజనం చేసి, ఆగవ్వ అనే వృద్ధురాలిని పక్కన కూర్చోబెట్టుకొని ఇల్లు కట్టిస్తానని ఇచ్చిన హామీ నెరవేర్చలేదని ఇప్పుడు ఆగవ్వ మాటల్లోనే వింటుంటే ఎంతో బాధ కలిగిందన్నారు. ఆగవ్వ చెప్పినట్టు కేసీఆర్ చేసిన పచ్చి మోసం బట్టబయలు అయ్యిందని అన్నారు. కేసీఆర్ మాటలు నమ్మి ఆగవ్వతో పాటు వాసాలమర్రి గ్రామస్తులందరూ ఆగమమయ్యారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వాసాలమర్రినిఅన్ని విధాలుగా ఆదుకుంటూ అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేస్తుందన్నారు. వాసాలమర్రి లాగానే ఇండ్లు ఇస్తామంటూ బొమ్మను చూపి ఓట్లు వేయించుకున్న కేసీఆర్ ఏ ఒక్క ఊరికి ఇండ్లు ఇవ్వకుండా రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారని విమర్శించారు. రాష్ట్రాన్ని 8 లక్షల కోట్లకు పైగా అప్పుల ఊబిలో ముంచితే ప ప్రభుత్వం అసలు, మిత్తి రూ. 6500 కోట్లు ప్రతి నెలా చెల్లిస్తుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్నివున్నా ఇచ్చిన హామీల మేరకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి ఇంటి గుమ్మానికి చేరుస్తుందని మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణపనులు మొదలు పెట్టడానికి డబ్బులు కూడా లేవని ఆగవ్వ చెప్పడంతో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెంటనే లక్ష రూపాయలు అందజేశారు. తక్షణమే ముగ్గు పోసి పనులు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు, రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఛైర్ పర్సన్ బండ్రు శోభారాణి గారు, జిల్లా కలెక్టర్ , సంబంధిత శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాబలం

**20 జూన్ 2025 శుక్రవారం**


## సేవా ముసుగులో ఆర్థిక దోపిడీ

విద్య, వైద్యం అందించడంలో తీవ్రమైన అసమానతలు ఉన్నాయి. ప్రభుత్వ –ప్రైవేటు, ప్రభుత్వ–ప్రభుత్వ, ప్రైవేట్ –ప్రైవేట్ విద్య, వైద్య సంస్థల మధ్య నిర్వహణలో, ఏర్పాట్లలో స్పష్టమైన తేడాలు, అసమానతలున్నాయి. నవోదయ విద్యాలయాలు, ఎస్‌సి, ఎస్‌టి గురుకుల విద్యాలయాలు, సైనిక పాఠశాలలు, రైల్వే పాఠశాలలు, సింగరేణి పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు, ఎయిడెడ్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్స్, మున్సిపల్ స్కూల్స్, ప్రభుత్వ పబ్లిక్ స్కూల్స్, కస్తూరీభా బాలికల స్కూల్స్, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, సక్సెస్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, క్రైస్తవ మిషనరీ స్కూల్స్, ముస్లిం మైనారిటీ విద్యా సంస్థలు, ప్రైవేట్, కార్పొరేట్ తెలుగు, ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ తదితర ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల నిర్మాణంలో, నిర్వహణలో నెలకొన్న అసమానతలకు ప్రత్యక్ష ఉదాహరణలు. నవోదయ పాఠశాలల పట్ల ఉన్న నమ్మకం, విశ్వాసం జిల్లా పరిషత్ పాఠశాలలపై లేదు. నిర్మాణంతోపాటు, నిర్వాహణాపరమైన లోపాలే దీనికి ప్రధాన కారణం.

ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ విద్య–, వైద్య సంస్థల నిర్మాణం, నిర్వహణలో వ్యత్యాసం తీవ్ర స్థాయిలో ఉంది. విద్య, వైద్య రంగాలలో ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాలు ఆడిందే ఆట పాడిందే పాట. వీళ్ళకు ప్రజాస్వామిక విలువలు, మానవత విలువలు ఏమీ పట్టవు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించరు. విద్య, –వైద్యాన్ని సేవలుగా కాకుండా వ్యాపారంగా నిర్వహించడమే వీరి ప్రధాన లక్ష్యం. విద్య, –వైద్యాన్ని కొనడం, –అమ్మడం ద్వారా కోట్ల రూపాయలు గడించి విద్య, వైద్య వ్యాపార సామ్రాజ్యాన్ని ప్రాంతాలుగా విస్తరించడమే వీరి ప్రధాన ఆశయం. వీరి దృష్టిలో మనీ సంబంధాలే తప్ప మానవ సంబంధాలు ఉండవు. సేవా ముసుగులో ప్రైవేట్– కార్పొరేట్ శక్తులు కొనసాగిస్తున్న ఆర్థిక దోపిడీకి అంతు లేదు. ప్రజాప్రతినిధులను, ప్రభుత్వాలను ప్రభావితం చేస్తూ తమ దోపిడీ మార్గాలను విస్తరించుకుంటూ పదిలపరుచుకుంటున్నారు.

ప్రైవేట్ –కార్పొరేట్ విద్య–,(గ్రాతీఅజ్ఞవ –జశీతీజూశీతీథ్వ జు౬బఎఖ్‌అశీఅ) వైద్య సంస్థల్లో పని చేసే ఉపాధ్యాయులకు, వైద్యులకు, ఇతర సిబ్బందికి జీతభత్యాలు ప్రభుత్వ సిబ్బందితో పోల్చుకుంటే చాలా తక్కువ. ప్రైవేట్, కార్పొరేట్ విద్య–, వైద్య సంస్థల యాజమాన్యాలు ప్రజలనుండి ఆర్థిక దోపిడీ, సిబ్బంది నుండి శ్రమదోపిడీ నిరాటంకంగా కొనసాగిస్తూ అక్రమ లాభాలను తిరిగి పెట్టుబడిగా పెడుతూ హైటెక్ ప్రచారంతో బహుళ అంతస్థులతో ప్రజలను మురిపిస్తున్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్య–, వైద్య సంస్థల్లో అందరూ అనుకుంటున్నట్లు అంతా బాగుందనేది కూడా ఒక భ్రమ మాత్రమే. ప్రైవేట్–, కార్పొరేట్ యాజమాన్యాలు పిఆర్‌ఓ (దళారులు)లను నియమించుకొని అన్ని గ్రామాలలో తిప్పుతూ విద్యలో రాణిస్తున్న మెరికల్లాంటి విద్యార్థుల జాబితాను సేకరించి డబ్బు, ఉచిత చదువు, భోజనం, వసతి వంటి ప్రలోభాలకు గురిచేస్తూ తమ విద్యా సంస్థలో చేర్చుకుంటున్నారు. ఆ విద్యార్థులు సాధించిన విజయాలను తమ విద్యా సంస్థ సాధించిన విజయాలుగా ప్రచారం చేసుకుంటున్నారు.

తల్లి దండ్రులను, విద్యార్థులను, ప్రజలను భ్రమల్లో ముంచుతున్నారు. అప్పటి వరకు విద్యార్థులను తీర్చిదిద్దేందుకు అనేక రకాలుగా శ్రమపడిన ప్రభుత్వ విద్యా సంస్థలను, అక్కడి ఉపాధ్యాయులను అవహేళనకు గురి చేస్తున్నారు. ప్రతి సంవత్సరం మొదటి, ద్వితీయ శ్రేణి విద్యార్థులను ప్రైవేట్ –కార్పొరేట్ యాజమాన్యాలు కొనుగోలు చేయగా, తృతీయ శ్రేణి విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలల్లో మిగులుతున్నారు. తృతీయ శ్రేణి విద్యార్థుల ఫలితాలే వాస్తవ ఫలితాలుగా భావించే ప్రజలు ప్రభుత్వ విద్యా సంస్థలపట్ల పెదవి విరుస్తున్నారు. ఎస్‌ఎస్‌సి, ఇంటర్‌లో కొన్ని కార్పొరేట్ విద్యా సంస్థల్లో విజయాలు సాధించిన విద్యార్థుల పూర్వచదువు వివరాలను సేకరిస్తే వాస్తవాలు తేటతెల్లమవుతాయి. ప్రైవేట్, –కార్పొరేట్ యాజమాన్యాల జిమ్మిక్కులు బట్టబయలవుతాయి. ప్రభుత్వ ఉపాధ్యాయుల శ్రమవిజయాలు కార్పొరేట్ యాజమాన్యాల వశమవుతున్నాయి. ఈ కారణంచేత నిరంతరం అంకిత భావంతో కష్టపడి పని చేస్తున్న కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయుల కృషి, పట్టుదల కుదేలవుతున్నది. ఈ మొత్తం తతంగంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, –విద్యా సంస్థలు చేయని నేరానికి శిక్ష అనుభవిస్తూ ప్రజలకు దూరమవుతున్న సందర్భం కనపడుతున్నది. విద్య–, వైద్య రంగాలో విచ్చలవిడిగా ప్రైవేట్–, కార్పొరేట్ యాజమాన్యాలు వచ్చి చేరిన తర్వాతే ఈ పరిణామం చోటుచేసుకున్నది. ప్రాథమిక దశ నుండి సాధారణ విద్యార్థులను మెరిట్ విద్యార్థులుగా తీర్చిదిద్దడం ప్రభుత్వ ఉపాధ్యాయుల వంతు కాగా, మెరిట్ విద్యార్థులను ఆశలు ఎర చూపి తమ విద్యాసంస్థల్లో చేర్చుకొని, వారి ద్వారా వచ్చిన విజయాలను తమ విజయాలుగా ప్రచారం చేసుకుంటూ గొప్పలు చెప్పుకోవడం ప్రైవేట్, –కార్పొరేట్ యాజమాన్యాల వంతుగా మారింది. ఈ తంతు 1990 దశకం నుండి ప్రారంభమైంది. కార్పొరేట్ విద్య, వైద్య సంస్థల అధిపతులు ప్రజాప్రతినిధులుగా, ప్రభుత్వ పెద్దలుగా మారడం దుష్పరిణామం. చాలా వరకు ప్రైవేట్–, కార్పొరేట్ సంస్థలు సరైన అనుభవం గాని, అర్హతలు గాని లేని వారితో నిర్వహిస్తున్నారు. అన్ని రకాల వసతులు, సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ప్రభుత్వానికి రికార్డులు నివేదిస్తారు. వాస్తవానికి చాలా ప్రైవేట్ –కార్పొరేట్ విద్య, వైద్య సంస్థల్లో సరైన మౌళిక వసతులు లేవనేది యదార్థం. ఇదే సందర్భంలో కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు బాధ్యతలు విస్మరిస్తున్నారనేది వాస్తవం. నవోదయ విద్యాలయాల్లో చేర్పించడానికి పోటీపడుతున్న తల్లిదండ్రులు ఇతర ప్రభుత్వ విద్యా సంస్థల్లో చేర్పించడానికి ఎందుకు విముఖత వ్యక్తం చేస్తున్నారనేది ఆలోచించవలసిన విషయం. ఈ రెండు విద్యాసంస్థలను ప్రభుత్వమే నిర్వహిస్తున్నది. కాని ఒకే విధంగా నిర్వహించడం లేదు. ఉపాధ్యాయులు తప్ప మిగతా అన్నింటిలో తీవ్రమైన వ్యత్యాసం వుంది. సొసైటీల రూపంలో విద్య, వైద్య రంగాలలోకి ప్రైవేట్–, కార్పొరేట్ శక్తులు ప్రవేశించాయి.

సొసైటీలను అడ్డం పెట్టుకొని అనేక రాయితీలు, మినహాయింపులు ప్రభుత్వం నుండి పొందుతున్నారు. విచ్చలవిడిగా, పెద్ద మొత్తంలో విద్యార్థుల నుండి అనేక రకాలుగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ఫీజుల రూపంలో నిర్వహిస్తున్న ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ప్రభుత్వానికి ఎలాంటి సమాచారం ఉండదు. ఫీజుల నిర్ణయం, వసూలులో ప్రైవేట్, –కార్పొరేట్ యాజమాన్యాలదే అంతిమ నిర్ణయం. ప్రభుత్వ నియమ నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని పాటించిన దాఖలాలు లేవు. నేడు సమాజంలో పేద, అతి పేద, దిగువ మధ్య తరగతి, ఎగువ మధ్య తరగతి, ధనిక, అతి ధనిక వర్గాలుగా ప్రజలు విడిపోయి ఉన్నారు. వారివారి ఆర్థిక–సామాజిక స్థితిగతులను బట్టి విద్య, –వైద్య సదుపాయాలు అందుతున్నాయి. అందరికీ మెరుగైన, నాణ్యమైన, ఒకే విధమైన విద్య, –వైద్య సదుపాయాలు మాత్రం అందడం లేదు. ఇది భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన ఆవుల రాజిరెడ్డి.......




**ప్రజాబలం కొల్చారం మండలం జూన్ 19** ఓమెదక్ జిల్లా కొల్చారం మండలంలో వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుల గృహ నిర్మాణాలకు భూమి పూజ చేసిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి,మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కల సాకారం కావాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి నాణ్యమైన, పక్కా ఇళ్లు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో పని చేస్తుందని అన్నారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలుగారి శ్రీనివాస్ రెడ్డి కొల్చారం మండల అధ్యక్షులు మల్లేశం గౌడ్ ఉపాధ్యక్షులు గోవర్ధన్ నాయకులు విజయ్ నాగరాజ్ పాహత్ పాషా సుధాకర్ నరసింహులు కొండ కృష్ణ కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొనారు.

## టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు గారితో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భేటీ

తిరుపతి హతిరామ్ బావాజీ మఠంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన బంజారా పీఠాధిపతులకు పూజలు చేసే అవకాశం కల్పించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత టీటీడీకి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని వివిధ బంజారా పీఠాధిపతులతో కలిసి గురువారం హైదరాబాద్ లో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడును ఆమె మర్యాద పూర్వకంగా కలిశారు. ఈనెల 30న హరితామ్ బావాజీ జయంతి సందర్భంగా బంజారా (సుగాలి, లంబాడీ) పీఠాధిపతులు, పూజారులకు మఠంలో ప్రత్యేకంగా పూజలు చేసే అవకాశం కల్పించడంతో పాటు నైవేద్యం సమర్పించడానికి ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే హతిరామ్ బావాజీ పీఠం నిర్వాహకులు, గిరిజన పీఠాధిపతులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు హామీ ఇచ్చారు. హరిరామ్ బావాజీ మఠంలో పూజలు చేయడానికి, హారతి ఇవ్వడానికి సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. 30న హతిరామ్ బావాజీ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేయడానికి, నైవేద్యం సమర్పించడానికి అవకాశం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# వ్యవసాయాన్ని కబళిస్తున్న కార్పొరేట్ కంపెనీలు

**నాలుగింటి ఆధీనంలో విత్తనం, పురుగుమందులు**

**సరళీకరణ విధానాల దుష్ప్రభావాలతో రైతు ఆత్మహత్యలు**

**ధనిక దేశాల్లో రైతులకు సబ్సిడీ ఎక్కువ...మన దేశంలో తక్కువ**

**ఉత్పత్తి ఖర్చు తగ్గించి ఎమ్ఎస్‌పీ నిర్ణయమా నష్టపోతున్న రైతు**

**అన్నదాతపై కరెంట్ మీటర్ల భారంమోపేందుకు కేంద్రం రెడీ**

**రైతు భరోసా, రైతు బీమా కూడా మరణాలను ఆపలేకపోతున్నాయి**

**అరిబండి ఫౌండేషన్, రైతు సంఘం సెమినార్‌లో విజ్జుకృష్ణన్**




మన దేశంలో వ్యవసాయాన్ని నాలుగు కార్పొరేట్ కంపెనీలు మన దేశ వ్యవసాయ రంగాన్ని కలిగిస్తున్నాయని ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ ఆందోళన వ్యక్తం చేశారు. విత్తనాలు, పురుగు మందులు ఆ కంపెనీల గుత్తాధితప్యంలో (46శాతం) బంధీ అవుతున్నాయని విమర్శించారు. అందుకc కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని విమర్శించారు. సరళీకరణ విధానాల(1990) ప్రభావం వ్యవసాయంపై పడిందన్నారు. సరళీకరణ విధానాలతో రైతులకు అనేక సౌకర్యాలు అందుతాయని నాటి పాలకcలు నమ్మబలికారని తెలిపారు. కానీ ఆ తర్వాత దేశంలో రైతులు ఆత్మహత్యలు పెరిగాయన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఎస్‌వీకే దొడ్డి కొమురయ్య హాల్‌లో అరిబండి ఫౌండేషన్, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో 'వ్యవసాయం రంగం– ఎదుర్కొంటున్న సవాళ్లు' అనే అంశంపై అరిబండి ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన సెమినార్‌లో విజూ కృష్ణన్ మాట్లాడారు. 30 ఏండ్లుగా సరళీకరణ విధానాలను అమలు చేయడం ద్వారా దేశంలో నాలుగున్నర లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో కౌలు రైతులు, కూలీలు, ఆదివాసీలు, మహిళా రైతులు ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామనీ, స్వామినాథన్ కమిటీ సిఫారులను అమలు చేస్తామంటూ హామీ ఇచ్చి మోసం చేసిందని విమర్శించారు. పశ్చిమబెంగాల్, గుజరాత్ రాష్ట్రాల్లో అసలు ఆత్మహత్యలే లేవు అని చూపించడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. ఉపాధి కూలీలకు ఏడాదికి రెండు వందల రోజుల పని దినాలు కల్పించాలని కోరుతుంటే, ఆ చట్టానికి బడ్జెట్‌లో నిధులు తగ్గించిందన్నారు. మరోవైపు విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరించే క్రమంలో కరెంట్ మోటార్లకు మీటర్లు బిగించాలని బీజేపీ పట్టుబడుతున్నదని విమర్శించారు. ఒక్కొక్క మీటర్‌కు రూ. 8వేల నుంచి 12 వేల భారం రైతులపై పడుతున్నదని చెప్పారు. వేల కోట్ల ఆస్తులు కలిగి, లాభాల్లో ఉన్న చండీఘర్ విద్యుత్ రంగాన్ని గోయంక కంపెనీకి అప్పగించిందని గుర్తు చేశారు. దీంతో రైతులపై అదనపు భారం పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలు నిర్ణయించడంలో రైతులను తీవ్రంగా మోసం చేస్తున్నదని విమర్శించారు. ఉత్పత్తి ఖర్చును తగ్గించి చూపించి, మద్దతు ధరలు నిర్ణయించడం కార్పొరేట్ కంపెనీలకు మేలు చేస్తున్నదని విమర్శించారు. రాష్ట్రంలో పత్తి సాగు 50 లక్షల ఎకరాల్లో పండుతున్నదనీ, మద్దతు ధరలు తక్కువగా నిర్ణయించడం వల్ల రైతులు ఏటా రూ. 28వేల కోట్లు నష్టపోతున్నారని తెలిపారు. అందుకనుగుణంగానే కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చిందని గుర్తు చేశారు. వాటికి వ్యతిరేకంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో 380 రోజులపాటు సమరశీల ఉద్యమం జరిగిందన్నారు. కేంద్రం దిగొచ్చి ఆ చట్టాలను రద్దు చేయడంతోపాటు రైతులకు క్షమాపణ చెప్పిందన్నారు. ఉద్యమంలో 736 మంది రైతులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మూడు చట్టాలను కలిపి నూతన వ్యవసాయ మార్కెంటింగ్ విధానం పత్రాన్ని తీసుకొచ్చిందని విమర్శించారు. ధనిక దేశాల రైతులకు, ఇండియా రైతులకు సబ్సిడీలు ఇవ్వడంతో రైతుల మధ్య అసమానతలు పెరిగిపోతున్నాయన్నారు. అందుకే విదేశాల నుంచి దిగుమతులు పెరగడంతో మన పంటలకు అధిక ధరలు రావడం లేదని చెప్పారు. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్‌తో రైతులకు తీవ్రమైన నష్టం జరుగుతున్నదని తెలిపారు. మలేషియా, థాయిలాండ్ దేశాల నుండి రబ్బర్ దిగుమతి కావడం వల్ల కేజీ రూ. 230 నుండి కేరళలో ఉత్పత్తి అవుతున్న రబ్బర్‌కు కేజీ రూ. 120 కు పడిపోయిందని అన్నారు. ట్యైర్ల ధరలు మాత్రం పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొండాలక్ష్మణ్‌బాపూజీ ఉద్యానవన విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ డి రాజిరెడ్డి మాట్లాడుతూ... వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటలు వేయాలని సూచించారు. వ్యవసాయం, పాడి పరిశ్రమ కలిపి చేసే చోట రైతు లాభాసాటిగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో మల్టిపుల్ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పత్తి, వరి సాగు చేయడం వల్ల రైతులకు నష్టాలు వస్తున్నాయన్నారు. దీంతోపాటు కోతులు, పందులు, నెమళ్లు పంటలను దెబ్బతీస్తున్నాయన్నారు. ఉద్యాన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పంజాబ్ ప్రభుత్వ కార్యదర్శి అరిబండి వేణు ప్రసాద్ (రిట్కైర్డ్) వ్యవసాయాన్ని చేయడం అంత సులువు కాదన్నారు. పంజాబ్‌లో 1100 ఫీట్లు నుంచి నీటిని తోడి వరి పండిస్తున్నారని తెలిపారు. దీంతో రైతులకు పెద్ద ప్రయోజనం లేదన్నారు. దీనికి కరెంట్ వినియోగం కూడా ఎక్కువ ఉందన్నారు. అందుకే పంజాబ్‌లో రైతుఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షcలు జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయ సమగ్ర ప్రణాళిక లేదని విమర్శించారు. ప్రణాళిక లేకపోవడంతో రైతులు తమకు ఇష్టం వచ్చిన పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు. దీని వల్ల పంట నష్టాలు వచ్చి రైతులు ఆత్మహత్యలు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, అరిబండి ఫౌండేషన్ కార్యదర్శి అరిబండి మనోహర్, కోశాధికారి అరిబండి అనిల్, సభ్యులు అమర్‌నాథ్, అరిబండి ప్రసాదరావు భార్య ఝాన్సీ, ఆయన కోడళ్లు, బంధువులు, రైతు సంఘం రాష్ట్ర నాయకcలు పాల్గొన్నారు.

## మరోసారి పేలిన స్పేస్‌ఎక్స్ స్టార్‌షిప్

న్యూ డిల్లీ జూన్ : ప్రపంచ కుబేరుడు, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ కు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అంతరిక్ష రంగంలో క్రమంగా పురోగతి సాధిస్తున్న ఆయనకు చెందిన స్పేస్‌ఎక్స్ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ప్రయోగాలు వరుసగా విఫలమవుతున్నాయి. తాజాగా స్పేస్‌ఎక్స్ స్టార్‌షిప్ మరోసారి పేలింది.టెక్సాస్‌లోని ఎలాన్ మస్క్‌కు చెందిన పరీక్ష కేంద్రం వద్ద బుధవారం రొటీన్ స్టాటిక్ ఫైర్ టెస్ట్ నిర్వహించారు. ఈ క్రమంలో అది ఉన్నట్టుండి పేలిపోయింది. ఈ విషయాన్ని స్పేస్‌ఎక్స్ ఎక్స్ వేదికగా ధ్రువీకరించింది. బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో ఇది జరిగిందని పేర్కొంది. స్టార్‌షిప్ 10వ విమాన పరీక్షకు సిద్ధమవుతున్న తరుణంలో ఈ ప్రమాదం జరిగిందని వెల్లడించింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేదని, అధికారులు, సిబ్బంది సురక్షితంగా ఉన్నట్లు తెలిపింది. ప్రమాదానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

## జగన్ శవరాజకీయాలు చేస్తున్నారు: మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ

అమరావతి జూన్ 19 : ప్రతిపక్షంలోనూ ఎపి వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి అరాచక వైఖరి మారలేదని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ మండిపడ్డారు. జగన్ శవరాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ..వైసిపి హయాంలోనే నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నారని, నాగమల్లేశ్వరరావు చనిపోయింది గతేడాది జూన్ 9న అని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చింది గతేడాది జూన్ 12 తేదీన అని చెప్పారు. పోలీసుల వేధింపుల వల్లే ఆత్మహత్య అంటూ వైసిపి దుష్ప్రచారం చేస్తుందని కన్నా లక్ష్మీనారాయణ దుయ్యబట్టారు.

# చారిత్రక నాటక పితామహుడు

ఆంధ్ర నాటక రంగానికి ఆధునిక తను ప్రసాదించిన వారిలో ఎన్నదగిన వారు కోలాచలం శ్రీనివాసరావు, ధర్మవరం రామ కృష్ణమా చార్యులు. ఆధునిక ఆంధ్ర నాటక రంగానికి విశిష్ట సేవలు అందించిన ఈ ఇరువురు బళ్ళారికి చెందిన వారే కావడం విశేషం. కోలాచలం శ్రీనివాసరావు (మార్చి 13, 1854 - జూన్ 20, 1919) ప్రముఖ న్యాయవాది. నాటక కర్త, నాటక శాల నిర్మాత, కవి, పరిశోధ కులు, బహు భాషా వేత్త, సంఘ సంస్కర్త, తెలుగు సాహిత్య సేవకులు. కోలాచలం శ్రీనివాసరావు తెలుగు నాట సాహిత్యానికి, తెలుగు నాటక రంగానికి చేసిన సేవ అనన్య సామాన్యం. అనితర సాధ్యం. తెలుగు నాటక కర్తలలో ఉత్తమ శ్రేణి నాటక కర్తగా ప్రసిద్ధులు, నాటక రచనా ప్రయోగాల్లో విజయం సాధించిన వారు. సంఘంలోని దురాచారాలను నిర్మూలించి సంఘ సంస్కరణం చేయడం, వినోదంతో పాటు ప్రజలకు నీతిని బోధించడం, హాస్యం సమ్మిళితం చేసి ప్రేక్షకుల హృదయాలను చూరగొనడం, వీటికి తోడు ప్రధానంగా ప్రజలకు చారిత్రక నాటకాల ప్రదర్శనవల్ల చరిత్ర తెలియ చేయాలన్నది ఆయన లక్ష్యాలు. చారిత్రక రచనలు, సంఘానికి సంబంధించిన రచనలు సమాజానికి అత్యవ సరమని భావించి ఆ దిశగా కృషి చేశారు. అందుకే ఆయన చారిత్రక నాటక పితా మహునిగా పేరెన్నిక గన్నారు. తెలుగు నాటక రంగ అభ్యుదయ, వికాసాలకు తమ జీవితాన్ని అంకితం చేసిన కోలాచలం శ్రీనివాసరావు మల్లినాథ సూరి వంశీయులు. ఆయన పూర్వీకులు విజయనగర సంస్థాన పండి తులు. నాటక సాహిత్యాన్ని స్వాధ్యయనం చేశారు. ఆయన 1854 సంవత్సరం, మార్చి 13న బళ్ళారి జిల్లాలోని హంపి వద్ద కమలాపురం గ్రామంలో అచ్చమ్మ, సేతుపతి శాస్త్రి దంపతులకు జన్మించారు. చిన్న వయసులోనే తెలుగు, కన్నడ, సంస్కృత మరియు ఆంగ్ల భాషలలో పట్టు సాధించారు. 1876లో ఎఫ్.ఏ పరీక్ష ఉత్తీర్ణులై, అనంత పురం జిల్లా గుత్తిలో రెవిన్యూ ఇన్స్పెక్టరుగా పనిచేశారు. 1881లో అనంతపుర మండలం డిప్యూటి కలెక్టరు దగ్గర దివానుగా ఉద్యోగం చేశారు. 1888లో జాతీ యోద్యమ పిలుపునందుకొని ఉద్యోగం వదిలి రెండవ తరగతి ప్లీడరు పరీక్షలో ఉత్తీర్ణుడై బళ్ళారి లో న్యాయవాద వృత్తిని చేపట్టారు. అప్పటి నుండి ఆయన సాహితీ వ్యాసంగంకు అంకితం అయినారు. వృత్తిరీత్యా న్యాయవాది అయినా, నాటక కళ అంటే అత్యంత అభిమానం. రాసిన తళ్ళికోట యుద్ధంలో కీర్తి శేషుడైన రామరాజు కథ ఆధారంగా ఆయన రామరాజు చరిత్ర చారిత్రక రచన చేశారు. మైసూరు రాజ్యము, ప్రతాపాక్బరీయము కూడా చారిత్రక రచనలే. ఆయన భారతదేశం లోనే కాక ఇతర దేశాల నాటకాల చరిత్రలను పరిశోధించి ప్రపంచ నాటక చరిత్ర (ది డ్రమాటిక్ హిస్టరీ ఆఫ్ ది వర్ల్డ్) అనే గ్రంథాన్ని ఆంగ్ల భాషలో రాశారు. తెలుగులో సునందినీ పరిణయము, సుఖమంజరీ పరిణయము మొదలైన నాటకాలు రాశారు. తెలుగులో మొదటి చారిత్రక నాటకం రాసింది కూడా ఆయనే. భగవద్గీత 18 అధ్యాయాలు సవిమర్శగా పఠించి ప్రతి అధ్యాయాన్ని వచనంగా ప్రకటించారు. వ్యవహారిక భాషోద్యమానికి వ్యతిరేకుడు. చారిత్రక నాటకాలకు జీవం పోసి, ఆంధ్ర చారిత్రక నాటక పితామహుడన్న పేరు గాంచడమే కాకుండా, సుమనోరమా సభా నాటక సంస్థను స్థాపించిన, తెలుగు నేలపై ప్రప్రథ మంగా వాణీ విలాస నాటక శాలను బళ్లారిలో నిర్మించిన ఘనత కూడా ఆయనదే. దేశంలో తొలి ప్రపంచ నాటక చరిత్ర అనే గ్రంథం ఆంగ్లంలో రచించిన గొప్పతనం ఆయనకే చెందుతుంది. భారతీయ నాటక సాహిత్య నిర్మాతలలో ప్రాతః స్మరణీయులుగా నిలిచి పోయారు కోలాచలం శ్రీనివాసరావు. ఆయన , 1919 జూన్ 20న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# శరణార్థులకు జీవించే హక్కులు లేదా?

ప్రతి సంవత్సరం జూన్ 20న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే అంతర్జాతీయ శరణార్థుల దినోత్సవం, మానవాళికి సానుభూతి పాఠం నేర్పించే సందర్భం. యుద్ధాలు, మత, జాతి వివక్ష, రాజకీయ హింస, లేదా ప్రకృతి విపత్తుల కారణంగా తమ స్వస్థలాలను విడిచి, జీవన రక్షణ కోసం అన్యదేశాల్లో ఆశ్రయం పొందుతున్న కోట్లాది మంది శరణార్థుల బాధలను గుర్తించడానికి, వారి హక్కులను సమర్థించడానికి, ప్రపంచాన్ని కలుపుకొనే నిబద్ధతకు ఇది గుర్తింపు సూచిక. శరణార్థులు తమకు ఉన్న అన్నిటినీ కోల్పోయిన వారు - ఇల్లు, ఉపాధి, కుటుంబం, దేశం, గౌరవం. కానీ వారు కోల్పోని ముఖ్యమైన గుణం ధైర్యం. అదే ధైర్యం, స్థైర్యం ప్రపంచాన్ని నిశ్శబ్దంగా కదిలిస్తుంది. వారి జీవితాలకు మద్దతుగా నిలబడే ప్రయత్నం చేయడమే ఈ దినోత్సవం యొక్క అసలైన లక్ష్యం. ఈ దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి 2000లో అధికారికంగా గుర్తించింది. 1951 శరణార్థుల ఒప్పందానికి 50 ఏళ్ళు పూర్తైన సందర్భంలో ప్రారంభమై, 2001 నుండి ప్రతి సంవత్సరం విశేషంగా నిర్వహించ బడుతోంది. ప్రతీ ఏడాది ఒక థీమ్ ఆధారంగా శరణార్థుల సమస్యలపై దృష్టి కేంద్రీకరిస్తూ, నూతన ఆలోచనలకు వేదికవుతోంది. 2025 సంవత్సరానికి ఎన్నికైన నినాదం ఎశీజూవ-ూఝుఎ ఖీతీశీఎ ఎశీఎవ:-ూ షశీతీశ్రీ్స ఎష్ట్రవతీవ తీవటబస్త్రవవం ఖతీవ ఖశ్రీఝుఎం ఆఅఎశ్రీబనవస. ఈ నినాదం శరణార్థులు తాత్కాలిక బాధితులు కాదని, శాశ్వత సమాజ భాగస్వాములని, వారికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని వివరిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా 12 కోట్లకు పైగా శరణార్థులు, అంతర్గత వలస దారులు, దేశ విహీనులు ఉన్నారని ఐక్యరాజ్య సమితి శరణార్థుల సంస్థ 2024 నివేదిక వెల్లడించింది. సిరియా, ఆఫ్ఘనిస్తాన్, మయన్మార్, ఉక్రెయిన్, సూడాన్, సోమాలియా వంటి దేశాల్లో సంక్షోభాలు తీవ్రంగా ఉండటంతో లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. వారిలో చాలామంది పిల్లలు, మహిళలు, వృద్ధులు - ప్రాథమిక హక్కుల కంటే జీవిత హక్కు కోసం పోరాడుతున్న వారే. ఈ శరణార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు - సురక్షిత నివాసం లేకపోవడం, ఆహార, నీరు, వైద్య సేవల కొరత, విద్యా రాహిత్యం, ఉపాధి అవకాశాల లేమి, మానసిక ఒత్తిడి, మరియు కొన్ని సందర్భాల్లో నిర్దాక్షిణ్యమైన వివక్ష. వలసలో ప్రాణాలు కోల్పోయిన వారు వేలల్లో. సముద్రం దాటి బోట్లలో ప్రాణాలతో పయనించే వారు - మనిషి బతుకు విలువను ప్రశ్నించే నిదర్శనాలు.అంతర్జాతీయ చట్టాల ప్రకారం, శరణార్థులకు ఆశ్రయం, ఆహారం, ఆరోగ్యం, విద్య, తమ దేశానికి తిరిగి వెళ్లే స్వేచ్ఛ వంటి హక్కులు ఉన్నాయి. కానీ వాటి అమలులోని అసమానతలు, అనేక సందర్భాల్లో రాజ్యాల రాజకీయాలకు అనుగుణంగా మారుతుండటం గమనార్హం.భారతదేశం 1951 ఒప్పందానికి అధికారికంగా సంతకం చేయక పోయినా, వాస్తవానికి శరణార్థుల పట్ల అత్యంత ఉదారంగా వ్యవహరించిన దేశాల్లో ఒకటిగా నిలిచింది. తిబెటీయులు, శ్రీలంక తమిళులు, బంగ్లాదేశ్ వలస దారులు, ఆఫ్ఘన్ హిందూ - సిక్కు మైనారిటీలతో పాటు ఇటీవల రోహింగ్యాల వలసలతో భారతం మరోసారి మానవతా విలువలను చాటింది. పలు నగరాల్లో శరణార్థుల పునరావాస శిబిరాలు, పిల్లలకు విద్య, ఉపాధి శిక్షణలూ అందించడంలో దేశం ముందుండింది.ఈ దినాన్ని పురస్కరించుకొని వివిధ స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, ప్రజాసంఘాలు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తాయి. శరణార్థుల కథలు ప్రదర్శనలు, డాక్యుమెంటరీలు, చర్చావేదికలు, విరాళ సేకరణలు, అవగాహన ర్యాలీలు - ఇవన్నీ వారి బాధను ప్రపంచానికి తెలిసే ప్రయత్నమే. శరణార్థుల పట్ల మానవతా దృక్పథాన్ని సమాజంలో బలపరిచే విధంగా, ప్రతి ఒక్కరినీ చైతన్యవంతుల్ని చేసే విధంగా ఈ కార్యక్రమాలు సాగుతాయి. ఇలాంటి సందర్భంలో మనం చేయవలసినది...శరణార్థుల సమస్యలపై అవగాహన కల్పించటం, స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం, శరణార్థుల సంక్షేమానికి విరాళాలు అందించడం, వారిని మన సమాజంలో భాగంగా అంగీకరించటం. శరణార్థుల దినోత్సవం కేవలం గడిచి పోయిన బాధిత జ్ఞాపకానికి కాదు - అది నేడు ఉన్న బాధితులకు భవిష్యత్తును అందించేందుకు మనం చేసే ప్రయత్నానికి గుర్తింపు. ప్రతి శరణార్థి, మిగిలిన ప్రతి మనిషిలా, గౌరవంతో, హక్కుతో జీవించడానికి అనువైన పరిస్థితులు కల్పించ బడాలి.

# విప్లవకారుడు గయా ప్రసాద్

ఎందరో వీరుల త్యాగఫలం మనం నేడు అనుభవిస్తున్న స్వాతంత్ర్యం. భారత దేశ స్వాతంత్ర పోరాటంలో ఎంతోమంది విప్లవ వీరులు మరిచి పోలేని, వెల కట్టలేని త్యాగాలు చేశారు. ఆలాంటి వారిలో భారతీయ స్వాతంత్ర్య సమరంలో చురుకుగా పాలుపంచుకున్న భారతీయ విప్లవకారుడు గయా ప్రసాద్ ఎన్నదగిన వాడు. ఆయన గురించి నేటి తరానికి పెద్దగా తెలియక పోవడం శోచనీ యం. గయాప్రసాద్ కటియార్ (20 జూన్ 1900 10 ఫిబ్రవరి 1993) "హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్"కు చెందిన విప్లవ వీరుడు. ఆయన 1900, జూన్ 20వ తేదీన నందరాణి, మౌజీరామ్ దంపతులకు కాన్పూర్ జిల్లా బిల్హౌర్ తాలూకా జగదీష్ పూర్ గ్రామంలో జన్మించాడు. ఉన్నత పాఠశాల విద్య తర్వాత ఇతడు కాన్పూర్లో మెడిసినల్ ప్రాక్టీస్ కోర్సులో చేరాడు. తర్వాత ఆర్య సమాజంలో చేరాడు. హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసి యేషన్ (హెచ్.ఆర్.ఎస్.ఎ)కు చెందిన ఇతర విప్లవ కారుల వలె ఆయన కూడా 1921లో సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నాడు. 1926లో భగత్ సింగ్, రాజ్ గురులు హెూళీ పండగ సందర్భంగా జగదీషాపూర్ వచ్చినప్పుడు వారితో ఆయనకు గట్టి అనుబంధం ఏర్పడింది. ఆయన విప్లవ పార్టీ బాంబులు తయారీ కారులకు చోటు కల్పించడం ముఖ్య మైన చర్యగా ఉండేది. ఆయన ఒక మారుపేరుతో వైద్య శాలను ప్రారంభించేవాడు. ఇతర విప్లవ కారులు ఆయన వైద్యశాలలో పనివారుగా నటించేవారు. ఆ వైద్యశాలలో రహస్యంగా బాంబులు తయారటయ్యేవి. ఆ సందర్భంగా రసాయనాల నుండి వచ్చే వాసనను మందులు తయారు చేయడంవల్ల వచ్చిందిగా చుట్టుపక్కల వారు భావించేవారు. డాక్టర్ బి.ఎస్.నిగం అనే మారు పేరుతో ఆయన ఫిరోజ్పుర్లోని తూరి బజార్లో 1928 ఆగస్ట్ 10 నుండి, 1929 ఫిబ్రవరి 9 వరకూ ఒక ఆసుపత్రి ముసుగులో బాంబుల కారా?నా నడిపాడు. దీనిలో శివ్ వర్మ అనే విప్లవకారుడు రామానారాయణ్ కపూర్ పేరుతో, మహావీర్ సింగ్ ప్రతాప్ సింగ్ పేరుతో, చంద్రశేఖర్ ఆజాద్ పండిత్ జీ పేరుతో, సుఖదేవ్ బలే జర్ పేరుతో, జయదేవ్ అనే విప్లవకారుడు గోపాల్ అనే మారు పేరుతో పనిచేసేవారు. పోలీసుల నిఘా చర్యలు అధికం కావడంతో తమ స్థావరాన్ని పరహస్పూరు మార్చారు. ఇన్ఫార్మర్ అయిన ఫిరోజ్పూర్ నివాసి కాలూరాం అనే మంగలి స్వంతపని మీద షరహన్పూర్ వచ్చి అక్కడ డాక్టర్ నిగమ్ టను చూసి, గయా ప్రసాద్ గుర్తించి స్థానిక పోలీసులకు ఈ విషయం తెలియ జేశాడు. 1929, మే 13న పోలీ సులు చౌబే పరిష్ ప్రాంతంలోని వీరి స్థావరంపై దాడి చేసి శివ్ వర్మ, జయదేవ్ కపూర్లను అరెస్ట్ చేశారు. కాన్పూరుకు వెళ్ళిన గయాప్రసాద్ నిధులు సమకూర్చుకోలేక 1929 మే 15న షహ రన్ పూర్కు తిరిగి వచ్చాటడ. అయితే పోలీసులు చుట్టుముట్టి క్షణాలలో ఆయన చేతికి బేడీలు తగిలించారు. ఆయనను పోలీస్ స్టేషన్కు తరలించే సమయంలో గయాప్రసాద్ తన జేబులోని ఒక కాగితంలో కాకోరీ కుట్ర కేసులో నిందితులు తరఫున వాదించిన లక్నో న్యాయ వాదులు చంద్రభాను గుప్త, మోహన్లాల్ సక్సేనాల పేర్లు ఉండటాన్ని గుర్తు చేసుకుని ఆ కాగితాన్ని ఉండ చుట్టుకుని నోటిలో పెట్టుకుని మ్రింగడానికి ప్రయత్నించాడు. అది గొంతులో అడ్డం పడి విపరీతంగా దగ్గు వచ్చింది. నీరు కావాలని కానిస్టేబులు సంజ్ఞ చేసి నీటితో పాటు ఆ కాగితాన్ని మ్రింగివేశాడు. ఆయనను ఇతర హెచ్.ఆర్.ఎస్.ఎ విప్లవకారులతో కలిపి లాహెూర్ తరలించారు. అక్కడ ఆయన నిరాహారదీక్ష చేపట్టాడు. లాహెూర్ కుట్ర కేసులో విచారించి జీవిత ఖైదును విధించి అండమాన్ సెల్యులార్ జైలుకు తరలించారు. ఆ జైలులో ఖైదీల పట్ల చూపుతున్న అమానవీయ చర్యలకు నిరసనగా ఆయన అక్కడ కూడా 46 రోజుల పాటు నిరాహారదీక్ష చేశాడు. ఆయన హెచ్.ఆర్.ఎస్.ఎ. సహచరుడు మహావీర్ సింగ్ ఈ సమ్మెలో మరణించాడు. దానితో ఆయనను ఆ జైలు నుండి తరలించారు. మళ్ళీ 1937లో ఆయనను సెల్యులార్ జైలుకు పంపారు. చివరకు 1946లో విడుదల చేశారు. స్వాతంత్ర్యానంతరం కూడా తన విప్లవ ధోరణితో రైతుల, కార్మికుల పక్షాన పోరాడాడు. ఫలితంగా 1958లో 6 నెలలపాటు, మళ్ళీ 1966-68లో ఒకటిన్నర సంవత్సరాలు జైలు జీవితం గడిపాడు. ఆయన 1993, ఫిబ్రవరి 10వ తేదీన మరణించాడు. ఆయన జ్ఞాపకార్థం 2016, డిసెంబర్ 26వ తేదీన భారత తపాలాశాఖ ఒక స్మారక తపాలాబిళ్ళను, ఫస్ట్ డే కవర్ను విడుదల చేసింది.2002లో విడుదలైన "ది లెజెండ్ ఆఫ్ భగత్ సింగ్" అనే సినిమాలో ఆయన పాత్రను నీరజ్ షా పోషించాడు.

# రాజకీయనేతలకు గుడ్ న్యూస్

## ఏపీలో పెరగనున్న 225 నియోజకవర్గాలు

విజయవాడ, జూన్ 19, తెలుగు రాష్ట్రాల్లో( నియోజకవర్గాల సంఖ్య పెరగనుందా? పునర్విభజన కచ్చితంగా చేపడతారా? కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. నియోజకవర్గాల పెంపునకు సంబంధించి కదలిక వచ్చింది. కేంద్ర ప్రభుత్వం జన గణనకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడంతో తప్పనిసరిగా నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందని ప్రచారం సాగుతోంది. జన గణనతో పాటు కుల గణన కూడా చేపట్టనున్నారు. తద్వారా నియోజకవర్గాల పెంపు, రిజర్వేషన్ల కేటాయింపునకు ఈ రెండు అంశాలు దోహదపడతాయని భావిస్తున్నారు. కులగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో.. తరువాత పునర్విభజన ప్రక్రియ చేపట్టి 2029 ఎన్నికలకు వెళ్తారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఆశావహుల్లో ఒక రకమైన ఆనందం కనిపిస్తోంది.రాష్ట్ర విభజనజరిగి 11 సంవత్సరాలు అవుతోంది. ఇప్పటికే 2014, 2019, 2024 ఎన్నికలు పూర్తయ్యాయి. అయితే రాష్ట్ర విభజన జరిగిన సమయంలోనే నియోజకవర్గాల పెంపు ఉంటుందని అంతా భావించారు. విభజన హామీల్లో సైతం నియోజకవర్గాల పెంపు విషయాన్ని ప్రస్తావించారు. అయితే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలి. పునర్విభజన చేపట్టాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉంది. కానీ జన గణన, కుల గణన జరగకపోవడంతో దానిపై ముందడుగు వేయలేకపోయింది కేంద్రం. వాస్తవానికి 2011లో చివరిసారిగా జనగణన జరిగింది. ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన చేపట్టాల్సి ఉంది. ఈ లెక్కన 2021లో చేపట్టాల్సిన జనగణన.. కరోనా వైరస్ కారణంగా చేపట్ట లేకపోయారు. దేశంలో వచ్చే ఏడాది రెండు విడతల్లో జనగణన చేపట్టేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. దీంతో తప్పనిసరిగా నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందని అంచనాలు వెలువడుతున్నాయి.పునర్విభజనలో భాగంగా ఏపీలో అసెంబ్లీ సీట్లు50 వరకు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం 175 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 25 పార్లమెంట్ స్థానాలు కొనసాగుతున్నాయి. ప్రతి పార్లమెంటు స్థానంలో రెండు నియోజకవర్గాల చొప్పున పెరిగే అవకాశం ఉంది. ఈ పునర్విభజన పైనే చాలామంది నేతలు ఆశలు పెట్టుకున్నారు. సాధారణంగా అధికార పార్టీకి పునర్విభజన అనేది ఎంతగానో ఉపయోగపడుతుంది. తమకు అనుకూలంగా పునర్విభజన చేపట్టే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఏపీలో కూటమి పార్టీల నేతలు ఎక్కువగా పునర్విభజన పై ఆశలు పెట్టుకున్నారు. 50 అసెంబ్లీ సీట్లు పెరిగితే.. ఆశావహులకు సైతం చాలా సులువుగా సీట్లు కేటాయించవచ్చని పార్టీలు భావిస్తున్నాయి.చివరిసారిగా ఉమ్మడి రాష్ట్రంలో 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది.

అప్పట్లో కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఉండేది. రాష్ట్రంలో సైతం కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. ఆ సమయంలో అధికార పార్టీకి అనుకూలంగా పునర్విభజన జరిగిందన్న కామెంట్స్ వినిపించాయి.

2009లో ఏపీలో కాంగ్రెస్ పార్టీ రెండోసారి విజయం సాధించడం వెనుక పునర్విభజన ప్రక్రియ దోహద పడిందన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉండడం, కేంద్రంలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో తప్పకుండా కూటమికి అనుకూలంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశం ఉంది. అయితే 2027 ద్వితీయార్థంలో పునర్విభజన ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

# జగన్ కిం కర్తవ్యం

విజయవాడ, జూన్ 19, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై ఈ సారి నేతల నుంచి వత్తిడి ఖచ్చితంగా పెరుగుతుంది. ఉచిత పథకాలను మరింతగా ప్రకటించాలని నేతలు ఇప్పటికే అభిప్రాయపడుతున్నారు. జగన్ హామిల విషయంలో చేతులు ముడుచు కూర్చుంటే ఈసారి కూడా అధికారంలోకి రావడం కష్టమేనని ఇప్పటికే కొందరు నేతలు బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. ప్రాంతాలకు అతీతంగా ఇటువంటి డిమాండ్లు ఊపందుకున్నాయి. జనం నాడిని పట్టి వెళ్లాలని, అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తామా? లేదా? అన్నది పక్కన పెట్టి అధికారంలోకి రావాలంటే ప్రజల ఆలోచనలకు అనుగుణంగా వెళ్లడం మంచిదని ఇప్పటికే నేతలు అంటున్నారంటే రానున్న కాలంలో వైసీపీ నేతల నుంచి జగన్ పై మరింత వత్తిడి పెరిగే అవకాశముంది. బీజేపీతో పొత్తుకు జగన్ ప్రయత్నించాలని నెల్లూరు జిల్లాకు చెందిన కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పార్టీలో కలకలం రేపాయి. ఎందుకంటే ఆయన క్షేత్రస్థాయిలో జరిగిన విషయాలను పసిగట్టి ఆ కామెంట్స్ చేసి ఉండవచ్చు. బీజేపీతో పొత్తు పెట్టుకుంటే కేంద్రంలో అధికారంలో ఉండటంతో ఎలక్షనీరింగ్ కు కూడా ఇబ్బందులుండవన్న అభిప్రాయం కావచ్చు. ఎన్నికలో తమ హవా కొనసాగాలంటే బీజేపీతో పొత్తు పెట్టుకోవాల్సిందేనని ఆయన అన్నారు. అందులోనూ నిజం లేకపోలేదు. ఎందుకంటే బయట నుంచి మద్దతు ఇచ్చే కంటే ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకుంటే తప్పేమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు. కానీ జగన్ మాత్రం ఒంటరిగానే పోటీ చేయాలని భావిస్తున్నారు. ఈ డిమాండ్ నేతల్లో పెరిగితే ఏం జరుగుతందన్నది మాత్రం చూడాలి.. ఇక అమరావతిపై మాజీ మంత్రి జోగి రమేష్ కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజధాని అమరావతి విషయంలో వైసీపీ తన నిర్ణయాన్ని మార్చుకోవాలని ఆయన నేరుగానే చెప్పారు. అమరావతిలో అభివృద్ధి చేయకుండా మూడు రాజధానుల నినాదంతో వెళ్లి పదకొండు సీట్లకే పరిమితం కావడానికి రాజధాని అంశం కూడా ఒక కారణమని ఆయన చెప్పకనే చెప్పారు. అమరావతిని మార్చేది లేదని, రాజధానిగా కొనసాగిస్తామని, మూడు రాజధానుల స్థానంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని ప్రకటించి ఎన్నికలకు వెళితేనే ప్రయోజనం ఉంటుందని జోగి రమేష్ అన్నారంటే ఆ విషయంలోనూ జగన్ తన నిర్ణయాన్ని మార్చుకుంటారా? అన్నచర్చ జరుగుతుంది. గుంటూరు, కృష్ణా, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లా వైసీపీ నేతల్లో ఇదేరకమైన అభిప్రాయం ఉందంటున్నారు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కూడా ఉచిత హామీలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల ప్రచారంలోనే తాను జగన్ కు చెప్పానని, మహిళలకు ఉచితబస్సు ప్రయాణం కల్పిస్తానని చెప్పాలని, మ్యానిఫేస్టోలో చేర్చాలని చెబితే అందుకు జగన్ అంగీకరించలేదన్నారు. ఫలితంగా చంద్రబాబు ఆ నినాదం అందుకుని విజయం సాధించారని కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. 2014 ఎన్నికల్లోనూ రైతులకు రుణమాఫీ విషయంలో హామీ ఇవ్వాలని కోరామని, అప్పుడు కూడా జగన్ అంగీకరించకపోవడంతో పార్టీ ఓటమిపాలయిందని, ఉచిత హామీల విషయంలో ఈసారి జగన్ తన వైఖరి మార్చుకోక తప్పదంటున్నారు. ఎందుకంటే అధికారంలోకి రావాలంటే ఉచిత హామీలు ఇవ్వాలని నేతలు ఖచ్చితంగా వత్తిడి తెస్తారన్నది వాస్తవం. ఈసారి అధికారంలోకి రాకుంటే ఇబ్బందులు తప్పవని అందుకు చంద్రబాబుకు మించి హామీలు ఇవ్వాలని జగన్ పై వత్తిడి తెస్తారన్నది వాస్తవం.

# బడి బాట ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చిన్నారెడ్డి

## ప్రభుత్వ పాఠశాల చిన్నారులకు అక్షరాభ్యాసం

ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజుల పాటు నిర్వహించిన బడి బాట గురువారం ముగింపు కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ లోని చిలకలగూడ ప్రభుత్వ ప్రైమరీ ఆంగ్ల మీడియం స్కూల్ లో జరిగిన ఉత్సవంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జీ. చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రైమరీ స్కూల్ చిన్నారులతో చిన్నారెడ్డి అక్షరాభ్యాసం చేయించారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మత పెద్దలు కూడా హాజరై చిన్నారులకు ఆశీర్వదించారు. కన్నుల పండువగా ఈ కార్యక్రమం సాగింది.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా శాఖను బలోపేతం చేయడంతోపాటు విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంకిత భావంతో విధులు నిర్వహిస్తే ఆయన పాఠశాల రూపురేఖలు మారిపోతాయని చిన్నారెడ్డి పేర్కొన్నారు. చిలకలగూడ ప్రైమరీ స్కూల్ హెచ్.ఎం. మల్లికార్జున్ రెడ్డి స్కూల్ కోసం చేస్తున్న కృషిని చిన్నారెడ్డి కొనియాడారు. మాతృ భాషతోపాటు ఆంగ్ల, హిందీ భాషల్లో విద్యార్థులకు విద్యా బోధన, భాషా పరిజ్ఞానం ఉండాలని, ఉపాధ్యాయులు అందు కోసం పాటు పడాలని చిన్నారెడ్డి సూచించారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడం, స్కూల్స్ తిరిగి తెరిచేలోపే యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలు అందించడం రేవంత్ రెడ్డి తీసుకున్న గొప్ప నిర్ణయాలని చిన్నారెడ్డి అన్నారు.విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చుని, ప్రభుత్వ స్కూల్ లో చదువుకుని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్య ప్రకాష్, డిప్యూటీ డి. ఈ. వో. శ్రీధర్, ఎం ఈ వో మదన్ మోహన్ రెడ్డి, అమ్మ కమిటీ అధ్యక్షులు ప్రేమదేవి, తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్ల చుట్టూ రాజకీయం

తిరుపతి, జూన్ 19, బనకచర్ల ప్రాజెక్టు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు జల భద్రతను ఇచ్చే కవచంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివర్ణిస్తుంటే, తెలంగాణకు ఈ ప్రాజెక్టు శాపమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు.గోదావరి నదిలో వృథాగా కలుస్తున్న 3 వేల టీఎంసీల వరద కలుస్తోందని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. ఈ మూడు వేల టీఎంసీలలో 200 టీఎంసీల వరద నీటిని కరవు పీడిత ప్రాంతం రాయలసీమతోపాటు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు తరలించడం ప్రాజెక్టు లక్ష్యం. ఇది కరవు ప్రాంతాలను సస్యశ్యామలం చేయడంతోపాటు ఏపీకి తాగునీటి కొరత తీర్చేందుకు ఉద్దేశించి ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. దాదాపు 80 లక్షల మందికి సురక్షిత తాగునీరు అందుబాటులోకి వస్తుంది. వ్యవసాయ పరంగా చూస్తే సుమారు 7.5 లక్షల నుండి 12 లక్షల ఎకరాల వరకు కొత్తగా సాగు నీరు అందించవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. ఇది రాయలసీమకు వరప్రదాయినిగా చెప్పవచ్చు. వ్యవసాయ ఉత్పత్తులు ఈ ప్రాంతంలో గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుందని ఏపీ ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. దీంతో పాటు ఇప్పటికే ఉన్న 22.59 లక్షల ఎకరాల ఆయకట్టును సాగునీటిని స్థిరీకరించవచ్చు. కృష్ణా డెల్టాలో 13.08 లక్షల ఎకరాలకు, నాగార్జునసాగర్ కుడి కాలువ కింద 8 లక్షల ఎకరాలకు సాగునీటి స్థిరీకరణకు ఈ బనకచర్ల ప్రాజెక్టు ఉపయోగపడుతుందని అంచనా. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఏపీ పారిశ్రామిక అవసరాల కోసం 20 టీఎంసీల నీటిని వినియోగించుకోవచ్చు. ఇది పారిశ్రామిక అవసరాలను తీర్చే ప్రాజెక్టు కూడా. కొత్త పరిశ్రమలు స్థాపించేందుకు ఇది దోహదం చేస్తుంది.సెంట్రల్ వాటర్ కమిషన్‌కు బనకచర్ల ప్రాజెక్టుపై "ప్రీ-ఫీజిబిలిటీ రిపోర్ట్ " ను ఏపీ ప్రభుత్వం 2025, మే 22న సమర్పించింది. దీనిపై కేంద్ర జల సంఘం దృష్టి సారించింది. దీనిపై డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ ను సమర్పించడానికి ఏపీ నీటిపారుదల శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. పర్యావరణ అనుమతులు ఈ ప్రాజెక్టుకు కీలకమైనవి. ఈ క్రమంలో కేంద్ర పర్యావరణ నిపుణుల అంచనా కమిటీ జూన్ 17, 2025న సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం - పర్యావరణ ప్రభావంపై ప్రాథమికంగా చర్చించింది. ఈ ప్రాజెక్టుకు మంజూరు చేయాలని ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోంది. ఈ అనుమతుల కోసం ఏపీ ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. అంతే కాకుండా, ఈ ప్రాజెక్టుకు నిధుల సమీకరణ కోసం జలహారతి కార్పొరేషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు అనేది గోదావరి-కృష్ణా-పెన్న నదులను అనుసంధానం చేసే ప్రణాళిక. గోదావరి నీటిని పెన్నా బేసిన్‌కు తరలించడం ముఖ్య లక్ష్యం. మూడు దశలుగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. పోలవరం నుండి కృష్ణా నది వరకు తొలి దశగా, కృష్ణా నది నుంచి బొల్లపల్లి రిజర్వాయర్ వరకు రెండో దశగా, బొల్లపల్లి రిజర్వాయర్ నుంచి బనకచర్ల రెగ్యులేటర్ వరకు మూడో దశగా నిర్మాణాన్ని చేపట్టేలా ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇలా గోదావరి వరద జలాలను గోదావరి బేసిన్ నుంచి పెన్నా బేసిన్‌కు తరలించి రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో వినియోగించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం.బనకచర్ల కరువు పీడిత రాయలసీమకు పునరుజ్జీవం కల్పించే ప్రాజెక్టు. 2027 నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఏపీలో జలవనరులు మరింత పెరుగుతాయి. తద్వారా కలిగే నీటి సమృద్ధి వల్ల వ్యవసాయ రంగంలో ఏపీ విప్లవాత్మకమైన అభివృద్ధి సాధించే వీలుంటుంది. ఏపీ స్థూల దేశీయోత్పత్తి పెరుగుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు బలోపేతం అవుతాయి. వలసలు తగ్గి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. వ్యవసాయ రంగానికి మాత్రమే కాకుండా పారిశ్రామిక అవసరాలకు ఈ ప్రాజెక్టు నీటిని వినియోగించనున్నారు. తద్వారా పారిశ్రామిక రంగం అభివృద్ధి దిశగా పయనిస్తుంది. మొత్తం మీద ఏపీ సమగ్రాభివృద్ధికి బనకచర్ల ప్రాజెక్టు కీలకం అని చెప్పాలి

# విశాఖకు ఇంటర్నేషనల్ బ్రాండ్...

విశాఖపట్టణం, జూన్ 19, అంతర్జాతీయ స్థాయిలో మరోసారి విశాఖపట్నం మార్మోగ నుంది. ఈనెల 21న ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు విశాఖలో జరగనున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఐదు లక్షల మందితో యోగా దినోత్సవ వేడుకలు జరిపేందుకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసింది. ఇప్పటికే విశాఖ సిటీ పర్యాటకంగా గుర్తింపు పొందింది. వాణిజ్యపరంగా అభివృద్ధి సాధిస్తోంది. ఆసియా ఖండంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న మెగాసిటీగా గుర్తింపు సాధించింది. అందుకే సిటీ ఆఫ్ డెస్టినీ గా పేర్కొంటారు. ఇక టూరిజం అంటే విశాఖ అని అంతర్జాతీయ పర్యాటకులు భావిస్తారు. అటువంటి చోట ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు జరుపుతుండడంతో.. మరోసారి అంతర్జాతీయ స్థాయిలో విశాఖ చర్చకు దారితీస్తోంది.యోగాకు ప్రపంచ గుర్తింపు తీసుకొచ్చింది భారత్. అందుకే యోగా విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఏటా ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ ఈసారి విశాఖలో జరిగే వేడుకలకు హాజరవుతానని ముందుగానే ప్రకటించారు. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మోడీ.. ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలకు సాగర తీరానికి వస్తానని రాష్ట్ర ప్రభుత్వానికి ఆఫర్ ఇచ్చారు. ఇది ఒక విధంగా చెప్పాలంటే విశాఖ అభివృద్ధికి అడుగులు పడినట్టే. ఇప్పటికే ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థలు విశాఖకు క్యూ కడుతున్నాయి. ఇంకోవైపు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు పెద్ద ఎత్తున ఏర్పాటు అవుతున్నాయి. ఆర్థిక రాజధానిగా విశాఖ మారుతున్న క్రమంలో ఇటువంటి అంతర్జాతీయ వేడుకలకు వేదికగా నిలవడం శుభపరిణామం.ప్రధాని విశాఖ పర్యటనక సంబంధించి షెడ్యూల్ ముందుగానే ఖరారు అయింది. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ప్రత్యేక ప్రకటన వచ్చింది. ఈనెల 20న ప్రధాని నరేంద్ర మోడీ భువనేశ్వర్ నుంచి విశాఖకు చేరుకోనున్నారు. ఆ రాత్రికి అక్కడే బస చేస్తారు. ఆ తరువాత రోజు ఉదయం 6:30 గంటలకు విశాఖ బీచ్ రోడ్ లో యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొనున్నారు. అదేరోజు మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో విశాఖ నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు.ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో విశాఖకు ప్రముఖుల తాకిడి పెరిగింది. ఇప్పటికే ఏర్పాట్లను సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఆయన ఈనెల 20న విశాఖకు చేరుకుంటారు. ప్రధాని నరేంద్ర మోడీకి స్వాగతం పలకనున్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్ నేరుగా విశాఖకు చేరుకుంటారు. కేంద్ర మంత్రులతో పాటు రాష్ట్ర మంత్రులు కూడా పెద్ద ఎత్తున హాజరవుతారు. ఒకరోజు ముందుగానే విశాఖ నగరం భద్రత వలయంలోకి వెళ్తుంది. ఇప్పటికే నగరం నిఘా నీడలో ఉంది. మొత్తానికైతే విశాఖకు అంతర్జాతీయ ఖ్యాతి రావడం పై నగరవాసులతోపాటు ఉత్తరాంధ్ర ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# 80 లక్షల బంగారం ఏం చేశాడో తెలుసా

గాంధీనగర్, జూన్ 19,డబ్బు కోసం అయిన వాళ్లను అంతం చేస్తున్న రోజులు ఇవి. ఆస్తుల కోసం అడ్డగోలు పనులు చేస్తున్న దారుణమైన దినాలు ఇవి. ఇలాంటి రోజుల్లో ఇతడు ఒకరకంగా బంగారం అని చెప్పుకోవచ్చు. ఇతర వ్యక్తిత్వం స్వర్ణ సమానం అని భావించవచ్చు.మనుషుల మధ్య మానవత్వం కనుమరుగవుతోంది. బంధాలు, అనుబంధాలు మాయమవుతున్నాయి. అవసరాలు మాత్రమే కీలక పాత్ర పోషిస్తున్నాయి. అవసరాలు మనుషులను ఎంత దాకైనా తీసుకెళ్తున్నాయి. అందువల్లే మానవ సంబంధాలు "మనీ" బంధాలుగా మారిపోతున్నాయి. అయితే అప్పుడప్పుడు కొందరి రూపంలో మానవత్వం పరిమళిస్తూనే ఉంది. గంజాయి వనంలో తులసి మొక్క లాగా కనిపిస్తూనే ఉంది. అలాంటిదే ఈ సంఘటన కూడా.. వాస్తవానికి కళ్ళ ముందు 70 తులాల బంగారం ఉన్నప్పటికీ.. ఇతడు ఏమాత్రం పట్టించుకోలేదు. పైగా దానిని చేరాల్సిన చోటుకు చేర్చాడు. మనిషిగా మానవత్వం ఉన్న వ్యక్తిగా 100 మెట్లు పైకి ఎక్కాడు.ఇటీవల ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. ఈ దారుణంలో దాదాపు 200 మందికి పైగా దుర్మరణం చెందారు. ఇప్పటికీ మృతదేహాలను సంబంధిత అధికారులు వారి బంధువులకు అందిస్తూనే ఉన్నారు. అయితే ఈ దారుణం జరిగిన పరిసర ప్రాంతంలో మృతులకు సంబంధించిన ఆభరణాలు, ఇతర వస్తువులు పడిపోయాయి. భారీగా విస్ఫోటనం జరగడంతో అవన్నీ కూడా దూర ప్రాంతాల్లో పడిపోయాయి.. అయితే అవి అధికారుల కంటపడలేదు. మృతుల కుటుంబ సభ్యులకు దొరకలేదు. అయితే వాటన్నింటినీ ఓ వ్యక్తి సేకరించాడు. పది రూపాయల నోటు రోడ్డు మీద కనపడగానే జేబులో వేసుకొని ఈ రోజుల్లో విమాన ప్రమాద స్థలంలో ఏకంగా 70 తులాల బంగారం స్వయంగా సేకరించి పోలీసులకు అప్పగించాడు ఆ మహానుభావుడు.ఆ బంగారం విలువ దాదాపు ఇప్పటి బహిరంగ మార్కెట్ ప్రకారం 80 లక్షల వరకు ఉంటుంది. అయినప్పటికీ అతడు ఏమాత్రం ఆ బంగారం కోసం ఆశపడకుండా వెంటనే అధికారులకు అప్పగించాడు.అయితే అతడి పేరు గాని, వివరాలు గాని బయటపడలేదు. మరోవైపు అతనికి సంబంధించి జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి.. ఈ రోజుల్లో డబ్బుకు మాత్రమే ప్రయారిటీ ఇచ్చి మనుషులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. అలాంటిది చనిపోయిన వారు ఎవరో తెలియదు.వారితో ఎటువంటి సంబంధమూ లేదు. అయినప్పటికీ అతడు తీవ్రంగా ప్రయాసపడ్డాడు. సుదీర ప్రాంతాలలో ఉన్న వస్తువులను సేకరించాడు. ఇందులో బంగారం కూడా ఉంది. ఆ బంగారం మొత్తం 70 తులాల వరకు ఉంటుంది. ఇప్పటి బహిరంగ మార్కెట్లో దాని విలువ 80 లక్షల వరకు ఉంటుంది. అయినప్పటికీ ఆ వ్యక్తి ఏమాత్రం ఆశపడకుండా ఆ బంగారం మొత్తాన్ని సంబంధిత అధికారులకు ఇచ్చాడు. బాధిత కుటుంబ సభ్యులకు దానిని చేరవేయాలని అతడు కోరాడు.అతడు చేసిన పనిని అధికారులు అభినందించారు.మానవత్వాన్ని బతికించావని భుజం తట్టారు.

ఈ ప్రమాదం జరిగిన తర్వాత కేవలం మృతదేహాల కోసమే అధికారులు ప్రయత్నాలు చేశారు. అంతేతప్ప మృతులు ధరించిన వస్తువులను సేకరించే పని మాత్రం చేపట్టలేకపోయారు.అయితే ఇప్పటికి కూడా అధికారులు ఆదేశాగా ఆలోచన చేయలేదు.

అయితే ఆ వ్యక్తి మాత్రం మృతుల కుటుంబ సభ్యుల వస్తువులను సేకరించే పనిలోపడ్డాడు. తను సేకరించిన వస్తువులను మొత్తం అధికారులకు అందించాడు.అంతేకాదు అవన్నీ క ?డా మృతుల కుటుంబ సభ్యులకు ఇవ్వాలని వారిని కోరాడు..

## ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పై చర్యలు తీసుకోవాలి -సిపిఎం

కర్నూలు జిల్లా ఆదోనిలో ఈనెల 16వ తేదీన అధికారికంగా జరిగిన కార్యక్రమంలో ఎస్సీ సర్పంచి చంద్రశేఖర్ ని వేదికపైకి పిలవకుండా అవమానించడం అనాగరికమని దళితులపైన చిన్న చూపు చూడడం అంటే రాజ్యాంగ ధిక్కరణమే అని వెంటనే ఆదోని ఎమ్మెల్యే పార్థసారథిపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణ నాయకులు ఏ సురేంద్ర,వీరన్న, జి నాగేశ్వరావు, లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత 11 సంవత్సరాల పాలనలో దళితులపైన వివక్ష చూపుతూనే ఉందని దళితులు అభివృద్ధి కాకుండా చూస్తుందని దళితులు ఎక్కడైనా అభివృద్ధి చెందుతు ఉన్నారంటే వారిపైన కక్షగట్టి వివక్ష చూపి ప్రజల మధ్యన హేళన చేస్తూ మరింత దిగజారుస్తుందని ఇందుకు తార్కానమే సర్పంచ్ ని వేదికపైకి పిలవాలని మొదట ప్రతిపాదించిన ఎమ్మెల్యే పార్థసారథి తర్వాత అతను ఎస్సీ అని తెలియగానే ఆగిపోవడం దుర్మార్గమని కుల వివక్ష ఒక ప్రజా ప్రతినిధి ఇంత నిస్సిగ్గుగా పాటించడం రాజ్యాంగ వ్యతిరేకమే కాకుండా అనాగరికం కూడా అని ఇలాంటివారికి పదవిలో కొనసాగే అర్హత లేదని అన్నారు. ఇలాంటి వివక్ష ఘటన లు పునరావృతం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, దళితులపైన ఏ విధమైన చిత్తశుద్ధి ఉందో నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

# తల్లికి వందనంలో నిబంధనాలు...తొలగింపు

నెల్లూరు, జూన్ 19, ఏపీలోతల్లికి వందనం పథకం సందడి నెలకొంది. బ్యాంకులు రద్దీగా మారుతున్నాయి. ఇంకోవైపు వస్తువుల కొనుగోలుతో మార్కెట్లు కూడా కిటకిటలాడుతున్నాయి. ఈ నెల 12న విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యింది. అదే రోజు తల్లికి వందనం నిధులను విడుదల చేసింది రాష్ట్ర ప్రభుత్వం. తల్లుల ఖాతాలలో నిధులు జమ కావడంతో రాష్ట్రవ్యాప్తంగా సందడి నెలకొంది. అయితే డబ్బులు ఖాతాలలో పడని వారు లబో దీపం అంటున్నారు. తమనెందుకు లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించారంటూ గ్రామ సచివాలయ సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. అయితే మీరంతా నెలకు 300 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్తు వినియోగించారని చెబుతుండడంతో షాక్ కు గురవుతున్నారు. అయితే తాము అంత విద్యుత్ వాడలేదని వారు చెబుతున్నారు. అటు నుంచి అటే విద్యుత్ శాఖ కార్యాలయానికి వెళ్లి ఆరా తీస్తున్నారు. అయితే అనర్హుల జాబితాలో ప్రతి మండలం నుంచి వేలాదిగా ఉండడంతో వారు మండల కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నారు.ప్రభుత్వం విడుదల చేసిన తల్లికి వందనం పథకానికి సంబంధించి ఖాతాలో సొమ్ము పడినవారు సంతోషంగా ఉన్నారు. పడని వారు మాత్రం కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు. ముందుగా స్థానిక సచివాలయాల్లో ఆరా తీస్తున్నారు. విద్యుత్ వినియోగం అధికం గా ఉందన్న సమాధానం రావడంతో మండల విద్యుత్ కార్యాలయాల వద్దకు వెళ్తున్నారు. తమ కరెంట్ బిల్లు తక్కువగా వచ్చినా.. ఎందుకు ఎక్కువగా చూపారంటూ నిలదీస్తున్నారు. తాము వాడిన విద్యుత్ వినియోగానికి సంబంధించి స్టేట్మెంట్ కోరుతున్నారు. అయితే అది తమ చేతిలో లేదని.. కేవలం 6 నెలలు మాత్రమే స్టేట్ మెంట్ ఇవ్వగలమని తేల్చి చెబుతున్నారు. అయితే సచివాలయ సిబ్బంది మాత్రం 12 నెలల స్టేట్మెంట్ అడుగుతున్నారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది ఈ కారణంతోనే తల్లికి వందనం పథకానికి దూరం కావడంతో.. ప్రభుత్వానికి భారీగా ఫిర్యాదులు వెళ్లాయి. ఈ క్రమంలో ప్రభుత్వం పునరాలోచనలో పడింది. సచివాలయాల్లో ఫిర్యాదుల విభాగానికి వినతులు ఇచ్చుకోవాలని సూచించింది.ఈనెల 20 వరకు ఫిర్యాదు చేసుకోవచ్చు. 21 నుంచి 28 వరకు ఫిర్యాదులు పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారు. అప్పుడు అర్హత సాధిస్తే అర్హుల జాబితాలో పేరు చేర్చుతారు. ఈనెల 30న సచివాలయాల్లో అర్హుల జాబితాను ప్రదర్శిస్తారు. జూలై 5న లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తారు. అయితే విద్యుత్ వినియోగానికి సంబంధించి పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడం, ప్రతిపక్షాలకు ఇది ప్రచార అస్త్రంగా మారడం, గతంలో వైసిపి ఇదే నిబంధనను తెరపైకి తేగా అప్పట్లో వ్యతిరేకించడం? వంటి కారణాలతో ప్రభుత్వం ఇప్పుడు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. విద్యుత్ వినియోగానికి సంబంధించి అనర్హులను అర్హులుగా తేల్చి.. వారి ఖాతాల్లో నిధులు జమ చేసేందుకు నిర్ణయించినట్లు సమాచారం. ఈ విద్యుత్ వినియోగానికి సంబంధించి ఫిర్యాదులను పక్కన పెట్టాలని.. వారందరి ఖాతాల్లో నిధులు జమ చేస్తామని సచివాలయాలకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం దీనిపై ప్రకటన చేసే అవకాశం ఉంది.

# రాయలసీమలో కూటమి డేంజర్

అనంతపురం, జూన్ 19, రాయలసీమలో( కూటమి డేంజర్ జోన్ లో ఉందా? అక్కడ కూటమి ఎమ్మెల్యేలపై వ్యతిరేకత పెరిగిందా? వచ్చే ఎన్నికల్లో వారు గెలవడం కష్టమా? ఇటీవల ఓ సర్వేలో ఇదే అంశాలు వెల్లడయ్యాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితులు చూస్తే మాత్రం వాస్తవానికి దగ్గరగా ఉన్నాయి పరిణామాలు. సహజంగానే రాయలసీమ అంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతం. 2014, 2019 ఎన్నికల్లో రాయలసీమలో స్పష్టమైన మెజారిటీ సాధించింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ 2024 ఎన్నికలకు వచ్చేసరికి సీన్ మారింది. కూటమి దాదాపు స్వీప్ చేసినంత పని చేసింది. కడప జిల్లాలో సైతం ఆ పార్టీకి ఎదురు దెబ్బ తప్పలేదు. కర్నూలు, చిత్తూరు జిల్లాలో రెండేసి స్థానాల్లో సరిపెట్టుకుంది. అయితే మునుపెన్నడూ లేనివిధంగా కూటమి కట్టడంతోనే టిడిపి ఘన విజయం సాధించింది. అయితే అదే పట్టు కొనసాగించాలని చూస్తోంది. కానీ క్షేత్రస్థాయిలో కూటమి నేతల మధ్య విభేదాలు తారాస్థాయిలో ఉన్నాయి. అవే ప్రతికూలత చూపుతున్నాయి.కడప జిల్లాల్లో కూటమి నేతల మధ్య సమన్వయం లేదు. కడప జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి దూకుడుగా ఉన్నారు. అదే స్థాయిలో ఆ నియోజకవర్గంలో విభేదాలు ఉన్నాయి. ఇక బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సొంత పార్టీ నేతలతో విభేదాలు పెంచుకుంటున్నారు. ముఖ్యంగా ఎంపీ సీఎం రమేష్ తో ఆయనకు విభేదాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. మరోవైపు స్థానికంగా ఉన్న పరిశ్రమల యాజమాన్యాలకు బెదిరిస్తున్నారు అన్న ఫిర్యాదులు కూడా ఉన్నాయి. దీంతో ఆయన తీరుతో రాయలసీమ బిజెపి నేతలు విభేదిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. అందుకే కడప జిల్లాలో మొన్నటి గెలుపు శాశ్వతం చేసుకోవడంలో కూటమి వెనుకబడిందన్న ప్రచారం జరుగుతోంది.కొన్ని నియోజకవర్గాల్లో. అనంతపురం జిల్లాలో పరిస్థితి బాగానే ఉన్నా కొన్ని నియోజకవర్గాల విషయంలో మాత్రం.. పరిస్థితి చేయి దాటుతున్న టాక్ వినిపిస్తోంది. కూటమి నేతల మధ్య ఇక్కడ సమన్వయం లేదు. ఈ పరిస్థితి కారణంగానే కొన్ని నియోజకవర్గాల్లో విభేదాలు బయటకు వస్తున్నాయి. కర్నూలు జిల్లాలో కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల తీరుపై అసంతృప్తి ఉంది. చిత్తూరు జిల్లాలో మాత్రం టిడిపి కూటమి సమన్వయంతో ముందుకు సాగుతోంది. ఇక్కడ నేతల మధ్య చిన్న చిన్న అభిప్రాయ బేధాలు తప్ప.. విభేదాలు మాత్రం లేవని తెలుస్తోంది. అయితే కేవలం సమన్వయ లోపంతోనే సర్వేల్లో ప్రతికూల ఫలితాలు వస్తున్నట్లు తెలుస్తోంది.2024 ఎన్నికల్లో రాయలసీమలోని ఉమ్మడి నాలుగు జిల్లాల్లో టిడిపి కూటమి 45 సీట్లను కైవసం చేసుకుంది. 52 సీట్లకు గాను ఏడు అసెంబ్లీ స్థానాలతో సరిపెట్టుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అంతకుముందు ఎన్నికల్లో ఇక్కడ టిడిపి గెలిచింది కేవలం మూడు స్థానాలు. దానితో పోల్చుకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మెరుగైన సీట్లే సాధించింది. కానీ ఇప్పుడు సర్వేల్లో టిడిపి కూటమికి వ్యతిరేక ఫలితాలు వస్తున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం ఏర్పడుతున్నట్లు సంకేతాలు వస్తున్నాయి. ఈ తరుణంలో టిడిపి కూటమి జాగ్రత్త పడకపోతే మాత్రం ఇబ్బందికర పరిస్థితులు తప్పవని విశ్లేషకులు

# తిరుపతిలో ఎవరికి వారే..యమునా తీరే

తిరుపతి, జూన్ 19, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసీపీ రాజకీయం విచిత్రంగా తయారైంది. ఓ వైపు అక్రమ అరెస్టులు, మరో వైపు ప్రభుత్వ వైఫల్యాలు అంటూ.. వైసీపీ వెన్ను పోటు పుస్తకాల అవిష్కరణ కార్యక్రమాలు చేపడుతోంది. జిల్లా మామిడి రైతుల అందోళనల్ని క్యాష్ చేసుకోవాలని ప్రయత్నిస్తున్న వారికి సొంత తప్పిదాలు నెగిటివ్ అవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఐక్యతా రాగం వినిపించాల్సిన ప్రతిపక్ష నేతలు .. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తూ.. క్యాడర్‌ను నిర్లక్ష్యం చేస్తుండటం.. పార్టీ శ్రేణులే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయంట. తల్లికి వందనం నిధుల విడుదలతో సర్వత్రా హర్షం. ఏడాది పాలన ముగిసిన సందర్భంగా కూటమి ప్రభుత్వం.. తల్లికి వందనం నిధులు విడుదల చేయడంతో.. సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వం ఇంటికొకరికి మాత్రమే అమ్మఒడి ద్వారా రూ.13వేలు ఇచ్చింది. అయితే కూటమి ప్రభుత్వం 13వేలు చొప్పున ఇంటిలో ఎంతమంది బడికి వెళ్ళే పిల్లలు ఉంటే అంతమందికి అందజేయడం, అది కూడా ఓకే రోజు బ్యాంకు అకౌంట్స్‌లో పడటంతో పాజిటివ్ గా మారిందని అంటున్నారు. ముఖ్యంగా జిల్లాలో మైనార్టీ కుటుంబాలకు అతి ఎక్కువ మొత్తం పడటంపై.. హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. పీలేరు నియోజకవర్గం కలికిరిలో అయితే ఏకంగా ఓ మైనార్టీ కుటుంబంలో 12 మందికి అమ్మకు వందనం కింద సాయం అదింది. కిలో మామిడికి రూ.4 సబ్సిడీ ప్రకటించిన ప్రభుత్వం. గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాలో మామిడి పంట ఈసారి పండింది. ఏకంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో.. ఐదులక్షల టన్నుల మామిడి ఉత్పత్తి అయింది. దానికితోడు గత రెండు సంవత్సరాలుగా పల్ప్ యూనిట్లలో మామిడి గుజ్జు నిల్వ ఉంది. మామిడి అమ్మకాలకు అంతర్జాతీయంగా సమస్యలు ఉన్నాయని అంటున్నారు. గుజ్జు ఎక్కువగా ఎగుమతి అయ్యే యూరప్ దేశాలలో యుద్ధవాతావరణం వల్ల అమ్మకాలు సాగించలేక పోతున్నట్లు అధికార యంత్రాంగం చెపుతోంది. ఈ స్థితిలో మామిడికి కిలో నాలుగు రూపాయలు చొప్పున ప్రభుత్వం సబ్సిడి ప్రకటించింది. పల్ప్ యూనిట్లు కిలో రూ.8కి కొనాలని ఆదేశం. పల్ప్ యూనిట్లు కిలో 8 రూపాయలకు కొనాలని ప్రభుత్వం అదేశించింది. అయితే పల్ప్ యూనిట్లు ఈ విషయంలో తమకు బ్యాంకు నుంచి నిధులు ఇప్పించాలని మెలిక పెట్టాయి. చివరకు అధికారులు బ్యాంకర్లతో మాట్లాడి జిల్లాలో ఉన్న మెజార్టీ పల్ప్ యూనిట్లను తిరిగి తెరిపించే లోగా రైతులు రోడ్డెక్కారు. మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రమే వారికి మద్దతుగా ప్రెస్ నోట్ రిలీజ్ చేసారు. అయితే పెద్దిరెడ్డికి చెందిన పల్ప్ యూనిట్లలో.. ఎంతకు కొనుగోలు చేస్తున్నారని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. అయన యూనిట్లలో సైతం కేవలం 5-6 రూపాయలు ఇస్తున్నారని, అయన 8 రూపాయలు ఇచ్చి మాట్లాడాలని కౌంటర్ ఇస్తున్నారు. పాత పద్దతిలో కూటమి పెద్దలపై రోజా విమర్శలు. మరో వైపు మాజీ మంత్రి రోజా పదేపదే సీఎం చంద్రబాబుతో పాటు లోకేష్, పవన్ లపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ మధ్య వరుసగా లోకేష్ , చంద్రబాబులపై రోజా పాత పద్దతిలో విమర్శలు చేస్తున్నారు. లోకేష్‌ను మళ్లీ పప్పు అని సైతం విమర్శించారు. దాంతో పాటు తాజాగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్‌లపై దిగజారుడు విమర్శలు గుప్పించారని క్యాడర్ ఫైర్ అవుతోంది. తిరుపతిలో జరిగిన మీడియా సమావేశంలో సైతం ఇదే విధంగా మాట్లాడిన రోజాపై.. తెలుగు తమ్ముళ్లు నిప్పులు చెరుగుతూ కేసులు పెట్టడానికి సిద్ధమవుతున్నారు. రోజా రైతుల సమస్యల గురించి ఏమాత్రం పట్టించుకోకుండా వ్యక్తిగతంగా విమర్శలు గుప్పిస్తుండటంపై ప్రజల్లో కూడా చర్చ జరుగుతోంది. విజిలెన్స్ నోటీసులు పట్టించుకోని చెవిరెడ్డి. మరో వైపు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి వ్యవహారం మరింత హీటెక్కింది. మద్యం స్కామ్‌తో పాటు తుడా విజిలెన్స్ విచారణ ఇప్పుడు తెరమీదకు వచ్చింది. తుడాపై జరుగుతున్న విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్‌మెంటు విచారణకు సంబంధించి తుడా మాజీ చైర్మన్‌లు అయిన చెవిరెడ్డి, అయన కూమారుడు మోహిత్ రెడ్డిలకు నోటీసులు ఇచ్చినా పట్టించుకోక పోవడంతో , విజిలెన్స్ రెండో దఫా నోటీసులు జారీ చేసింది. వ్యక్తిగత సిబ్బందిని సిట్ వేధిస్తోందని చెవిరెడ్డి విమర్శలు. మరో వైపు మద్యం కేసులో తన వ్యక్తిగత సిబ్బందిని సిట్ వేధిస్తోందని చెవిరెడ్డి విమర్శిస్తున్నారు. తాజాగా చెవిరెడ్డికి గత పది సంవత్సరాలు.. గన్ మ్యాన్ గా పనిచేసిన మదన్‌రెడ్డి డీజీపీకి రాసినట్లు చెబుతున్న లేఖ బయటకు రావడంతో.. వ్యవహారం మరింత హీట్ ఎక్కింది. తనను టార్గెట్ చేసి కావాలని కేసులో ఇరికించడానికి.. జరుగుతున్న ప్రయత్నమే ఇదని చెవిరెడ్డి చెప్పుకుంటున్నారు. దానికి విదేశాలకు వెళ్లాలనుకున్న చెవిరెడ్డిని లుక్ అవుట్ నోటీసులు ఉండటంతో.. బెంగుళూరు విమానాశ్రయంలో పోలీసులు అడ్డుకున్నట్లు తెలుస్తోంది. ఆ విషయం బయటకు పొక్కడంతో త్వరలో చెవిరెడ్డి అరెస్ట్ ఖాయమని వైసీపీ శ్రేణుల్లోనే చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారాలన్నీ చూస్తూ జిల్లాకు చెందిన పలువురు వైసీపీ సీనియర్లు బయటకు వచ్చి మాట్లాడటానికే భయపడుతుండటంతో వైసీపీ క్యాడర్ దిక్కులేకుండా తయారైందంటున్నారు.

# లారీ యజమాని ఆత్మహత్యాయత్నం

వరంగల్ జిల్లా (ఎనుమాముల మార్కెట్ యార్డ్) వద్ద ఉన్న లారీ అసోసియేషన్ ఆగడాలు మితిమీరుతున్నాయని లారీ యజమానులు ఆరోపించారు. అసోసియేషన్ లో ఉన్న పెద్దలకే సీరియల్ నెంబర్లు ఇస్తున్నారు అంటూ లారీల యజమానుల ఆవేదన. తమకు సీరియల్ నెంబర్ ఉన్న ఇవ్వలేరంటూ ఓ లారీ యజమాని(రాజు) పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసాడు. ఎంజీఎంలో చికిత్స పొందుతున్న లారీ యజమాని పరిస్థితి విషమం గా వుంది.

# వన్ నేషన్, వన్ ఎలక్షన్ కు రోడ్ మ్యాప్

జమిలి ఎన్నికలపై వ్యవహారం మెల్లగా ముందుకు కదులుతోంది. ఇప్పటికే పార్లమెంట్ ముందుకు బిల్లు తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం.. జాయింట్ పార్లమెంటరీ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. సో ఇప్పుడు ఆ జేపీసీ సంప్రదింపుల్లో బిజీబిజీగా ఉంది.. ఎటు చేసి వన్ నేషన్, వన్ ఎలక్షన్ కు రోడ్ మ్యాప్ క్లియర్ చేస్తున్నట్లుగానే పరిస్థితులు చూస్తే అర్థమవుతోంది. అంతా కుదిరితే 2034 నుంచి సింగిల్ పోల్ ను వర్కవుట్ చేసే ప్రయత్నాల్లో ఉన్నారు.

వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై పెరిగిన స్పీడ్. భారత్ లో జమిలి ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఒకే దేశం ఒకే ఎలక్షన్.. విషయంపై మోడీ ప్రభుత్వం చాలా సీరియస్ గానే వర్కవుట్ చేస్తోంది. మాటిమాటికీ ఎన్నికలు రావడం, ఏదో ఒక రాష్ట్రంలో, ఏదో ఒక ప్రాంతంలో పోలింగ్ తో ఎలక్షన్ కోడ్ లు, అభివృద్ధి ఆగడం ఇవన్నీ సమస్యలను పెంచుతోంది. ఇదంతా కాదు.. ఒకేసారి ఎలక్షన్ జరిపేస్తే.. ఇక ఐదేళ్ల దాకా ఆ జోలికి వెళ్లే పరిస్థితి ఉండదు. పాలన సాఫీగా చేసుకోవచ్చు అన్న ఆలోచనతో కేంద్రం ఉంది. ఇప్పటికే జమిలి బిల్లును గతేడాది డిసెంబర్ లో లోక్ సభ ముందుకు తీసుకొచ్చింది. మరింత సంప్రదింపుల కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ జేపీసీకి పీపీ చౌదరి చీఫ్ గా ఉన్నారు. ఇటీవలే ఆయన కొన్ని విషయాలు షేర్ చేయడంతో జమిలి టైం దగ్గరపడిందన్న విషయాలు బయటికొచ్చాయి. దీంతో పొలిటికల్ సర్కిల్స్ లో ఉత్కంఠ పెరుగుతోంది. ఎప్పుడూ ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు. స్వాతంత్ర్యం వచ్చాక అటు లోక్ సభకు, ఇటు రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే ప్రభుత్వాలు కూలిపోవడం, రద్దవడం వంటి చర్యలతో మొత్తం ప్రాసెస్ మారిపోయింది. ఏదో ఒక ఏడాది.. ఏదో ఒక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు చాలా కామన్ అయ్యాయి. దీంతో ఎప్పుడు చూసినా భారత్ లో ఎన్నికల వాతావరణమే కనిపిస్తోంది. ఇది టిపికల్ గా మారిపోయిందన్న వాదనలు పెరిగాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి జమిలి ఎన్నికలను తెరపైకి తీసుకొచ్చింది. మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసింది. ఆ కమిటి అన్ని రాష్ట్రాల్లో పర్యటించి రాష్ట్రపతికి రిపోర్ట్ కూడా సమర్పించింది. కాబట్టి ఇదంతా ముగిసిన చరిత్ర. మరి వాట్ నెక్ట్స్? 2034లో జమిలికి ముహూర్తమన్న జేపీసీ ఛైర్మన్. 2034లో జమిలి ఎన్నికలకు దాదాపుగా ముహూర్తం ఖరారైనట్లే అని జేపీసీ ఛైర్మన్ పీపీ చౌదరి అంటున్నారు. ఈలోపు పరిష్కరించాల్సిన సమస్యలు, రాజ్యాంగ సవరణలు, రాష్ట్రపతి నోటిఫై చేయడం, రాజకీయ నిర్ణయాలు, లాజిస్టికల్ ఇష్యూస్ ఇవన్నీ ఉన్నాయి. మరోవైపు రాష్ట్రాల్లో సంప్రదింపులు కూడా జరగాల్సి ఉంది. ఇప్పటికే కోవింద్ కమిటీ సంప్రదింపులు చేసి రిపోర్ట్ ఇచ్చినా.. జేపీసీ ఆధ్వర్యంలో మరోసారి సంప్రదింపులు జరుగుతున్నాయి. నిజానికి 2034కి ముందు జమిలి ప్రణాళిక అమలు చేయాలనుకున్నారు. అయితే చాలా సవాళ్లు దాటాల్సి ఉండడంతో 2034కి షిఫ్ట్ అయింది. ఆర్టికల్ 82ం ని కలపాలన్న ప్రతిపాదన. పైగా ఈ జమిలి బిల్లు ఇంకా మార్పులు చేర్పుల దశలో ఉంది. అంతే కాదు.. ఈబిల్లులో పేర్కొన్న విషయం ప్రకారం చూస్తే రాజ్యాంగంలో ఆర్టికల్ 82ం ని కలపాలన్న ప్రతిపాదన ఉంది. కొత్తగా ఎన్నికైన లోక్‌సభ తొలి సమావేశం సందర్భంగా రాష్ట్రపతి అపాయింటెడ్ డేట్ ప్రకటించడానికి ఈ ఆర్టికల్ అనుమతిస్తుంది. కానీ ప్రస్తుత లోక్‌సభ మొదటి సమావేశం 2024లో ప్రారంభమవడంతో 2029లోనే చేయవచ్చు. రాష్ట్రపతి అపాయింటెడ్ డేట్ ప్రకటించడం కీలకం.

అపాయింటెడ్ డేట్ రాష్ట్రపతి నోటిఫికేషన్ చేసిన తర్వాత, ఆ తర్వాత ఎన్నికైన రాష్ట్ర శాసనసభల పదవీకాలం 2029లో ప్రారంభమయ్యే లోక్‌సభ ఐదేళ్ల పదవీకాలానికి తగ్గట్లుగా మారుస్తారు. దీనర్థం ఏంటంటే.. అపాయింటెడ్ తేదీ తర్వాత ఎన్నికైన ఏ రాష్ట్ర అసెంబ్లీ అయినా దాని పదవీకాలం 2031 లేదా 2033లో ప్రారంభమైనా 2034 నాటికి ముగియాల్సిందే. సో ఈ మొత్తం ఎపిసోడ్ లో రాష్ట్రపతికి తదుపరి నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం 2029 లోక్‌సభ ఎన్నికల తర్వాతే వస్తుంది. అప్పటికి బిల్లు ఆమోదం పొందితే నెక్ట్స్ లోక్‌సభ 2034 వరకు కొనసాగుతుంది. 50 శాతం రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం అవసరం. అప్పుడే జమిలికి ఛాన్స్ ఉంది. అయితే ఈ వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు చట్టంగా మారాలంటే పార్లమెంట్ ఉభయ సభలు మూడింట రెండు వంతుల మెజారిటీతో ఆమోదించాలి. అంతటితో మ్యాటర్ ఆగదు. చట్టం అయిన తర్వాత కనీసం 50 శాతం రాష్ట్రాల అసెంబ్లీల కూడా దీన్ని ఆమోదించాలి. అయితే ఈ విషయంలో ఎన్డీఏ ఎక్కువ రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. ఆ పని సులువు అవుతుంది. 20 రాష్ట్రాల్లో ఎన్డీయే పార్టీలు అధికారంలో ఉంటే ఇండియా బ్లాక్ 10 చోట్ల అధికారంలో ఉంది. లోక్‌సభలో 364 సీట్లు, రాజ్యసభలో 164 సీట్లు కావాలి. ప్రస్తుతం ఔఆంకి లోక్‌సభలో 292 సీట్లు, రాజ్యసభలో 129 సీట్లు ఉన్నప్పటికీ బిల్లును ఆమోదించడానికి అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లేదు. లోక్‌సభలో 364 సీట్లు, అలాగే రాజ్యసభలో 164 సీట్లు అవసరం. కానీ ఇప్పుడు ఎన్డీఏకు ఆ బలం లేదు. దీంతో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఇండియా కూటమి పార్టీలు, అలాగే తటస్థ పార్టీల మద్దతు అవసరం. మరి అవి ఎంత వరకు సపోర్ట్ ఇస్తాయన్నది కీలకంగా మారుతోంది. జాతీయ ప్రయోజనాల గురించి ఆలోచించే పార్టీలు బిల్లుకు మద్దతు ఇస్తాయని ఎన్డీఏ నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. 2027లో ఎన్నికలు జరిగితే 2032లో టెన్యూర్ ముగింపు. లోక్ సభతో పాటే ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు ఈ జమిలితో పదవీకాలానికి వచ్చిన ఇబ్బంది ఏమీ లేదు. కానీ వెనకా ముందు ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లోనే పరిస్థితి మారబోతోంది. అంటే 2026, 2027, 2028లో జరిగే రాష్ట్రాల అసెంబ్లీలు ఐదేళ్లు ప్రశాంతంగానే ఉంటుంది. ఆ తర్వాతే కథ మారుతుంది. అంటే 2027లో అసెంబ్లీ ఎన్నికలు జరిగితే.. ఆ టెన్యూర్ 2032లో ముగుస్తుంది. అంటే 2034లో జమిలి వస్తే.. రెండేళ్లకే పదవీకాలం ముగిసిపోతుంది. అంటే 2032లో ఎలక్షన్ జరిగితే 2034లో డిజాల్వ్ కావాల్సిందే అన్న మాట. సో అక్కడ కొంచెం ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయి. ఇక 2033లో రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే అప్పుడు ఏం చేస్తారన్నది ఇంట్రెస్టింగ్ గా మారుతోంది.

ఆపద్ధర్మ సీఎంగా ప్రకటించి ఏడాది కొనసాగిస్తారా.. లేదంటే రాష్ట్రపతి పాలన విధిస్తారా అన్నది కీలకంగా మారింది. ఎందుకంటే ఏడాది వ్యవధిలోనే రెండుసార్లు ఎన్నికలు అంటే ఖర్చు భారమే. ఓటర్లకు కూడా ఇబ్బందికరమే. యూపీ, పంజాబ్, మణిపూర్, గోవా ఎన్నికలు. 2027లో గుజరాత్, హిమాచల్, ఉత్తరాఖండ్, యూపీ, పంజాబ్, మణిపూర్, గోవాలో ఎన్నికలు ఉన్నాయి. వీటి టెన్యూర్ 2032లో ముగుస్తుంది. అంటే రెండేళ్ల కోసం మళ్లీ ఇక్కడ ఎలక్షన్ జరపాల్సి ఉంటుంది. ఇక 2028లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్, తెలంగాణ, మిజోరాంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. 2033 వరకు టెన్యూర్ ఉంటుంది. ఆ తర్వాత ఈ అసెంబ్లీ పదవీకాలాన్ని ఏడాది పాటు అంటే 2034లో జరగబోయే జమిలి ఎన్నికల వరకు పొడగించే అవకాశం ఉంటుంది. ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని కంటిన్యూ చేసే ఛాన్స్ ఉంది. అసోం, కేరళ, తమిళనాడు, బెంగాల్ కు మూడేళ్ల పదవీకాలం దొరకనుంది. సో రాష్ట్రాల్లో పరిస్థితులు పూర్తిగా మారుతాయి. ఈవీఎంలు పెంచుకోవాల్సిన అవసరం. పార్లమెంటులో బిల్లును ఆమోదించడానికి విస్తృతమైన చర్చ అవసరం. రాజ్యాంగం, చట్టాలు, రూల్స్ అన్నీ ఓకే అయ్యాక అప్పుడు మరో సవాల్ మొదలువుతుంది. లాజిస్టిక్, ఆర్థిక సవాళ్లు ఎదురవుతాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల సంఖ్యను రెట్టింపు చేసుకోవాలి. అలాగే ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడానికి మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేయాలి. .

జమిలితో జవాబుదారీతనం తగ్గుతుందన్న వాదన. సో ఓవరాల్ గా చూస్తే.. చిన్న, ప్రాంతీయ పార్టీలు.. జాతీయ పార్టీలతో పోటీ పడలేవని దీనివల్ల వాటి రాజకీయ ప్రాతినిధ్యం తగ్గే అవకాశం ఉందంటున్నారు. ఎన్నికలు తరచూ జరగడం వల్ల ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా ఉంటాయని, కానీ జమిలి ఎన్నికల వల్ల ఈ జవాబుదారీతనం తగ్గుతుందని ప్రతిపక్ష పార్టీలు వాదిస్తున్నాయి. ప్రభుత్వాలు నడిపే పార్టీలకు భయం లేకుండా పోతుందంటున్నాయి. సో జమిలి బిల్లుపై ఏర్పాటైన జేపీసీ ఛైర్మన్ పీపీ చౌదరి నేతృత్వంలోని 39 మంది సభ్యుల ప్యానెల్ రాబోయే రెండున్నరేళ్లలో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు వెళ్లి మరింతగా సంప్రదింపులు పూర్తి చేయబోతోంది. అంటే జమిలికి వ్యతిరేకంగా ఉన్న పార్టీలను ఒప్పించే లక్ష్యంతో ఉన్నారు.

## పాక్ ఆర్మీచీఫ్ కు వైట్ హౌస్ లో లంచ్

వాషింగ్టన్, జూన్ 19 (న్యూస్ పల్స్) ప్రపంచానికి సుద్దులు చెబుతుంటాడు. అదేపనిగా నీతులు వల్లె వేస్తుంటాడు. కానీ తాను మాత్రం వాటిని పాటించడు. పైగా ప్రపంచం మీద పెత్తనం సాగించాలని భావిస్తుంటాడు. అడ్డగోలుగా టారిఫ్ లు వేస్తూ నరకం చూపిస్తుంటాడు. చదువుతుంటే ఇప్పటికే అర్థమై ఉంటుంది అతడు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అని.. ఇటీవల భారత్ పాకిస్తాన్ మీద ఆపరేషన్ సిందూర్ యుద్ధం చేసినప్పుడు.. పానకంలో పుడకలాగా వచ్చాడు. రకరకాల జిత్తుల మారి వ్యవహారాలకు పాల్పడి.. భారత్ పరోక్షంగా మూయించాడు. ఇప్పుడు ఏకంగా ఇరాన్ మీద కత్తి కట్టాడు. భారత్ అప్పుడు చేసింది తప్పు అని చెప్పిన శ్వేత దేశ అధిపతి.. ఇప్పుడేమో తనకు గిట్టని దేశం మీద పడ్డాడు. ఏకంగా ఇరాన్ అధ్యక్షుడిని టార్గెట్ చేసి మాట్లాడాడు. చంపేస్తా అంటూ హెచ్చరించాడు. అమెరికా ప్రయోజనాలు మాత్రమే కాదు, తన ప్రయోజనాలు కూడా చూసుకుంటాడు ట్రంప్. అందువల్లే తెర వెనుక రకరకాల ప్రయత్నాలు చేస్తుంటాడు. భారత్ ముందు పాకిస్తాన్ దేశాన్ని తిడుతుంటాడు. ఉగ్రవాద దేశమంటూ మండిపడుతుంటాడు. ఆ తర్వాత నాలుక మడత పెడుతుంటాడు. పాకిస్తాన్ కు తెర వెనుక సహాయం చేస్తూనే ఉంటాడు. తాజాగా పాకిస్తాన్ సర్వ సైన్యాధ్యక్షుడిని అమెరికాకు ఆహ్వానించాడు శ్వేత దేశ అధిపతి. అంతేకాదు అతనితో లంచ్ కూడా చేశాడు. పాకిస్తాన్ సర్వ సైన్యాధ్యక్షుడిని శ్వేత భవనం దాకా తీసుకెళ్లాడు. క్యాబినెట్ రూంలో వారిద్దరూ ఇవాళ లంచ్ కూడా చేశారు. అయితే ఆ లంచ్ మొత్తం అత్యంత ప్రైవేట్ గా సాగింది. చివరికి ఈ భేటీకి విలేకరులను కూడా ఆహ్వానించలేదు. అంతేకాదు ఈ లంచ్ పూర్తి అయిన తర్వాత అమెరికా స్టేట్ సెక్రటరీ రూబియో, అమెరికా డిఫెన్స్ సెక్రటరీ పీట్ తో మునీర్ భేటీ అయ్యాడు. ఇక ఆపరేషన్ సిందూర్ విషయంలో అనవసరంగా జోక్యం చేసుకున్న ట్రంప్.. ప్రపంచం ముందు గప్పాలు కొట్టాడు. ఆపరేషన్ సిందూర్ ను తానే ఆపివేసినట్టు ప్రచారం చేసుకున్నాడు. ఇక బుధవారం నాడు ట్రంప్, నరేంద్ర మోడీకి ఫోన్ కాల్ చేస్తే.. ఆపరేషన్ సిందూర్ విషయాన్ని ప్రస్తావిస్తే.. ఆ విషయంలో తాము వెనక్కి తగ్గబోమని.. ఆపరేషన్ సిందూర్ కచ్చితంగా కొనసాగుతుందని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. మునీర్ పర్యటన నేపథ్యంలో అమెరికా దేశంలో అతడికి వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం అయ్యాయి. అమెరికాలో స్థిరపడిన పాకిస్తాన్ సొంత దేశస్తులు మునీర్ పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అతడిని పిరికి పందగా వ్యాఖ్యానించారు. అత్యంత అవినీతిపరుడని మండిపడ్డారు. దేశ ప్రజల సొమ్ముతో జల్సాలు చేస్తున్న అంటూ ఆరోపించారు.. దానికి సంబంధించిన వీడియోలను కూడా వారు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు.. ఇక గతంలో పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ అనుచరులు కూడా మునీర్ మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రజల సొమ్మును దోచుకుంటూ, విదేశాలలో దాచుకుంటున్నాడని అతని మీద మండిపడ్డారు. ప్రపంచ దేశాల వద్ద అప్పులు తీసుకొచ్చి.. ప్రజల సంక్షేమం కోసం ఖర్చుపెట్టకుండా.. వాటిని దొడ్డిదారిన ఇతర దేశాలలో దాచుకుంటున్నాడని మునిర్ మీద ఇమ్రాన్ ఖాన్ అనుచరులు ఆరోపణలు చేశారు.. అతడు పాకిస్తాన్ దేశానికి పట్టిన శని అని మండిపడ్డారు.

## ఏం చేయాలి... ఎలా ముందుకెళ్లాలి

హైదరాబాద్, జూన్ 19, రైతు భరోసా పథకం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కార్యక్రమాల్లో ఒకటి. ఇది రైతులకు సాగు కోసం ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి ఆర్థిక భద్రతను నిర్ధారించడానికి రూపొందించబడింది. ఈ పథకం కింద, అర్హత కలిగిన రైతులకు ఎకరానికి ఏటా రూ.12 వేలు అందించబడుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు కోసం గణనీయమైన ఆర్థిక వనరులను సమీకరించేందుకు బహిరంగ మార్కెట్ నుంచి రుణాలను సేకరిస్తోంది. ఈ క్రమంలో జూన్ 2025లో రాష్ట్ర ఆర్థిక శాఖ మూడు విడతల్లో మొత్తం రూ.8,500 కోట్ల రుణాలను సమీకరించేందుకు ప్రభుత్వ బాండ్లను వేలం వేసింది. జూన్ 3న రూ.1,500 కోట్లు, జూన్ 10న రూ.3,000 కోట్లు, జూన్ 17న మరో రూ.4,000 కోట్లను సేకరించేందుకు ఈ బాండ్ల వేలం జరిగింది. ఈ చర్యలు రైతులకు వానాకాలం సాగు కోసం పెట్టుబడి సాయం అందించేందుకు ఉద్దేశించినవి. రైతు భరోసా పథకం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కార్యక్రమాల్లో ఒకటి. ఇది రైతులకు సాగు కోసం ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి ఆర్థిక భద్రతను నిర్ధారించడానికి రూపొందించబడింది. ఈ పథకం కింద, అర్హత కలిగిన రైతులకు ఎకరానికి ఏటా రూ.12 వేలు అందించబడుతుంది. దీనిని రెండు విడతలుగా (ఎకరానికి రూ.6,000 చొప్పున) చెల్లిస్తారు. 2025 జూన్ 16 నాటికి, 41.25 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.2,349.83 కోట్లు జమ చేయబడ్డాయి. తొమ్మిది రోజుల్లో 70.11 లక్షల మంది రైతులకు రూ.9 వేల కోట్లు అందించే లక్ష్యంతో ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ పథకం ద్వారా, 1.49 కోట్ల ఎకరాలకు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. రైతు భరోసా పథకం కోసం రూ.8,500 కోట్ల రుణం సమీకరణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని పెంచుతోంది. గత ప్రభుత్వం నుంచి రూ.8 లక్షల కోట్ల అప్పుల భారాన్ని వారసత్వంగా పొందినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ అప్పుల భారం మధ్య, కొత్త రుణాల ద్వారా నిధుల సమీకరణ రాష్ట్ర ఆర్థిక శాఖకు సవాలుగా మారింది. జూన్ 2025లో జారీ చేసిన బాండ్లు రాష్ట్ర ఖజానాకు గణనీయమైన నిధులను అందించినప్పటికీ, ఈ రుణాల వడ్డీ చెల్లింపులు భవిష్యత్తులో ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచే అవకాశం ఉంది. రాష్ట్ర ఆర్థిక శాఖ ఈ బాండ్లను బహిరంగ మార్కెట్‌లో విక్రయించడం ద్వారా నిధులను సమీకరిస్తోంది, అయితే ఈ రుణాల దీర్ఘకాలిక ప్రభావం రాష్ట్ర ఆర్థిక స్థిరత్వంపై ఆధారపడి ఉంటుంది. రైతు భరోసా నిధుల కోసం రూ.15 వేల కోట్లకు పైగా అవసరమని అంచనా. ఈ రుణాలు తాత్కాలిక ఊరటనిచ్చినప్పటికీ, దీర్ఘకాలిక ఆర్థిక వ్యూహం అవసరమని విశ్లేషకులు సూచిస్తున్నారు. రైతు భరోసా నిధుల సమీకరణ, విడుదలలో వేగం తెలంగాణ ప్రభుత్వం రైతుల అసంతృప్తిని తగ్గించేందుకు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు రాజకీయ గుడ్‌విల్ సంపాదించేందుకు ఉద్దేశించినవిగా భావించబడుతోంది. అయితే, ప్రతిపక్ష నాయకులు, ముఖ్యంగా మాజీ మంత్రి హరీశ్ రావు, 47 లక్షల మంది రైతులకు ఇంకా నిధులు అందలేదని, ప్రభుత్వం హామీలను పూర్తిగా నెరవేర్చలేదని విమర్శించారు. ఈ విమర్శలు ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచుతున్నాయి, ముఖ్యంగా రైతుల ఆత్మహత్యలు, ఆర్థిక సంక్షోభం వంటి సమస్యలను ప్రతిపక్షం హైలైట్ చేస్తోంది. రైతు భరోసా పథకం రైతుల ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. 18 నెలల్లో రైతుల కోసం రూ.1.01 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ నిధులు రైతులకు పెట్టుబడి సాయంగా మాత్రమే కాకుండా, వ్యవసాయ రంగంలో సాంకేతికత, డ్రిప్ ఇరిగేషన్, సోలార్ పంప్‌సెట్ల వంటి ఆధునిక పద్ధతులను ప్రోత్సహించడానికి కూడా ఉపయోగపడుతున్నాయి. అయితే, అర్హత లేని రైతులకు గతంలో నిధులు దుర్వినియోగమైనట్లు ఆరోపణలు ఉన్నాయి, దీనిని సరిదిద్దేందుకు ప్రభుత్వం సమగ్ర నివేదికల సేకరణ, ధరణి రికార్డుల సవరణలపై దృష్టి పెట్టింది. రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు రైతులకు ఊరటనిచ్చినప్పటికీ, రుణాలపై ఆధారపడటం రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యానికి సవాలుగా మారుతుంది. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడానికి, రుణ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఆదాయ వనరులను విస్తరించే వ్యూహాలపై దృష్టి సారించాలి. ఉదాహరణకు, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి, సేంద్రీయ వ్యవసాయ ప్రోత్సాహం, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి వంటి చర్యలు ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించగలవు. అదే సమయంలో, రైతు భరోసా నిధుల వినియోగంలో పారదర్శకత, అర్హత గల రైతులకు మాత్రమే సాయం అందేలా కఠిన చర్యలు అవసరం.

## కరీంనగర్ ఊయలలో మొదటి

**ప్రభుత్వ ఆసుపత్రిలో ఆడపిల్లను వదిలి వెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు**

**చేరదీసి వైద్య పరీక్షలు చేసిన వైద్యులు**

**చైల్డ్ కేర్ హోం కు తరలింపు**

**పిల్లలు లేని వారికి అప్పగించేందుకు అధికారుల సన్నాహాలు**

కరీంనగర్ మాతా శిశు ఆసుపత్రిలో ఊయల గదిలో గుర్తు తెలియని వ్యక్తులు పాపను వదిలి వెళ్ళారు. గురువారం తెల్లవారుజామున ఆసుపత్రిలోని ఊయలలో వైద్యసిబ్బంది పసిపాప ఉండడం గమనించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే చేరదీసిన వైద్యులు పాపకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యంగా ఉండడంతో చైల్డ్ కేర్ హోం కు అప్పగించారు. ఆడపిల్లనో లేక అక్రమ సంబంధంతో కలిగిన సంతానమనో కారణమేదైనా పసిపిల్లలను చెత్తకుప్పలో మురికి కాలువలో పడేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పిల్లలను అనాధలుగా పడేయొద్దని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఊయల కార్యక్రమం ఏర్పాటు చేసింది. గత నెలలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రులో ఊయల గది ఏర్పాటు చేయగా మొట్టమొదటిసారిగా పసి పాప ఆ ఊయలలో పడ్డారు. పసిపిల్లలను కాపాడాలని ఉద్దేశంతో కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాలతో మాతా శిశు ఆసుపత్రిలో గత నెలలో ఊయల గదిని ప్రారంభించామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఉయ్యాలలో పడ్డ పాప ఆరోగ్యంగా ఉండడంతో చైల్డ్ కేర్ హోం కు అప్పగిస్తున్నామని తెలిపారు. పిల్లలను పోషించలేని స్థితిలో ఉన్నవారు ఊయల లో వేస్తే చేరదీసి పిల్లలు లేని దంపతులకు అప్పగించడం జరుగుతుందని చెప్పారు.

## మాగంటి వారసులకు టిక్కెట్ కష్టమేనా

హైదరాబాద్, జూన్ 19, జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల మరణించారు. ఆయన అకాల మరణంతో జూబ్లీ హిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. దీంతో తెలంగాణలో ఉప ఎన్నికల హీట్ మొదలయింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 2014లో టీడీపీ నుంచి, 2018, 2023 నుంచి మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. ఆయన మూడు దఫాలుగా ఎమ్మెల్యేగా ఉన్న నియోజకవర్గాన్ని ఆయన కుటుంబంలో టిక్కెట్ ఇచ్చే అవకాశం తక్కువగానే కనిపిస్తున్నాయి. అందుకే వేరే వారికి ఉప ఎన్నికలో సీటు ఇస్తారన్న ప్రచారం జరుగుతుంది. సహజంగా ఎమ్మెల్యే ఆకస్మికంగా మరణిస్తే కుటుంబ సభ్యులు పోటీ చేస్తే ఎన్నిక ఏకగ్రీవం కావడం మామూలుగా జరుగుతుంది. అయితే ప్రస్తుతం తెలంగాణలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా మాగంటి కుటుంబం నుంచి ఎవరూ పోటీ చేసే అవకాశం లేదంటున్నారు. వారు కూడా రాజకీయాల్లో మాగంటి వారసత్వాన్ని కొనసాగించేందుకు సుముఖంగా లేరని చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే వేరే వారికి టిక్కెట్ ఇస్తే మిగిలిన పార్టీలు కూడా పోటీకి దిగే అవకాశముంటుంది. అందుకే ఇప్పటి నుంచే బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు జూబ్లీ హిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇప్పటి నుంచే అభ్యర్థులను సిద్ధం చేస్తున్నాయి. బీఆర్ఎస్ తమ అడ్డాగా భావించిన జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలలో గెలవాలని భావిస్తుంది. ఇందుకోసం పీజేఆర్ కుమారుడు విష్ణువర్థన్ రెడ్డి పేరును పరిశీలిస్తుంది. ఇక కాంగ్రెస్ పార్టీలో గత ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన అజారుద్దీన్ కూడా తనకు టిక్కెట్ ఇవ్వాలని పట్టుబడుతున్నారు. ఇప్పుడు ఎంఐఎంతో సఖ్యత ఉండటంతో ఈసారి గెలుపు తథ్యమని అజార్ భాయ్ భావిస్తున్నారు. ఇక శ్రీశైలం యాదవ్ కుమారుడు నవీన్ యాదవ్ కూడా టిక్కెట్ ఆశిస్తున్నారు. 2014 ఎన్నికల్లో నవీన్ యాదవ్ ఎంఐఎం నుంచి పోటీ చేసి దాదాపు నలభై వేల కు పైగానే ఓట్లు సాధించారు. ఇక పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి కూడా తనకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. దీంతో కాంగ్రెస్, ఎంఐఎం లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకుంటే గెలుపు తథ్యమని భావిస్తుండటంతో పోటీ ఎక్కువయిందంటున్నారు. భారతీయ జనతా పార్టీకి హైదరాబాద్ నగరంలో మంచి పట్టుంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలకు ముందే వస్తున్న ఈ ఉప ఎన్నికల్లో గెలిచి సత్తా చాటాలనుకుంటోంది. ఏపీలో టీడీపీ తో పొత్తులో ఉండటం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తమకు కలిసివస్తుందని కమలనాథులు అంచనా వేస్తున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థిని నిలబెట్టగలిగితే విజయం తమదేనన్న ధీమాలో ఉన్నారు. గత ఎన్నికల్లో బీజేపీ నుంచి జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన దీపక్ రెడ్డి పేరు పరిశీలనలో ఉన్నా మరొక కొత్త పేరు కమ్మ సామాజికవర్గానికి చెందిన ఒకపారిశ్రామిక వేత్త పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇటీవల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చంద్రబాబుతో భేటీ అయినప్పుడు జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై కూడా చర్చించినట్లు తెలిసింది. మొత్తం మీద మూడు పార్టీ తమదైన వ్యూహాలతో ఉప ఎన్నికకు సిద్ధమవుతున్నాయి.

## సారపాకలో బైక్ దొంగతనం ...సిసి కెమెరా లో నమోదు అయిన చోరీ దృశ్యాలు...

భద్రాద్రి కొత్తగూడెం బూర్గంపాడు మండలం సారపాక లో బైకు దొంగతనం అంశం సంచలనం రేకెత్తించింది. ఇంటిముందు పార్క్ చేసి ఉంచిన ద్విచక్ర వాహనాన్ని అగంతకుడు చాకచక్యంగా అపహరించాడు. బైక్ దొంగతనం కోసం వచ్చి ఓపిగ్గా బండి వద్దే కూర్చుని ఎవరు రావడంలేదని నిర్ధారించుకొని వాహనాన్ని తీసుకొని పరారయ్యాడు. ఈ దృశ్యాలు ఇంటి యజమాని సీసీ కెమెరాలు నమోదయ్యాయి. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బైక్ యజమాని తెలిపాడు. పారిశ్రామిక ప్రాంతం సారపాకలో చోరీ ఘటనలు ఎక్కువయ్యాయని దీనిపై పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

# రైతులకు మళ్లీ సంకెళ్లా...

మహబూబ్ నగర్, జూన్ 19, గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్దధన్వాడ వద్ద ఇథనాల్ పరిశ్రమ వద్దని ధర్నా చేసిన రైతులను పోలీసులు అరెస్టు చేశారు. వారిని కోర్టుకు తరలించే క్రమంలో సంకెళ్లు వేయడం సంచలనంగా మారింది. దీనిపై ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. చర్యను తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం పోలీసు అధికారులపై చర్యలు తీసుకుంది. నాడు లగర్లలో కూడా రైతును సంకెళ్లతోనే ఆసుపత్రికి తరలించారు. గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్దధన్వాడలో ప్రభుత్వం ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. దీన్ని వ్యతిరేకించిన స్థానిక రైతులు జూన్ 4న ఆందోళన చేశారు. అక్కడ పరిశ్రమ ఏర్పాటుకు ముందుకొచ్చిన సంస్థ ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. దీంతో ఆ సంస్థ ఫిర్యాదు మేరకు పోలీసులు కొందరు రైతులను అరెస్టు చేశారు. దాదాపు 41 మందిపై కేసులు పెడితే 12 మందిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రిమాండ్‌లో ఉన్న రైతులను మహబూబ్‌నగర్ జైలు నుంచి అలంపూర్ కోర్టుకు తరలించారు. ఈ క్రమంలో ఇద్దరికి సంకెళ్లు వేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వాన్ని, అధికారుల చర్యలను ప్రశ్నించాయి. కంపెనీకి కొమ్ముకాస్తు రైతులపై కేసులు పెట్టడమే కాకుండా వారికి సంకెళ్లు వేసి తరలించడం ఏంటని నిలదీశాయి. మాజీ మంత్రి హరీష్‌రావు సోషల్ మీడియా వేదికగా ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. "లగచర్ల నుంచి రాజోలి దాకా రైతు చేతులకు సంకెళ్లు.. పౌర హక్కుల నేతలపై నిర్బంధాలు. ఇవే రేవంత్ రెడ్డి చెప్పే ఇందిరమ్మ రాజ్యం ఆనవాళ్లు!" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ..."జోగులాంబ గద్వాల్ జిల్లా పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పోరాడిన రైతుల చేతులకు సీఎం రేవంత్ బేడీలు వేయడం అత్యంత దుర్మార్గమైన చర్య. అలంపూర్ కోర్టు వద్ద అన్నదాతలకు పోలీసులు సంకెళ్లు వేసిన ఘటన ముఖ్యమంత్రి రాక్షస మనస్తత్వానికి పరాకాష్ట. పెద్ద ధన్వాడలో గత కొన్ని నెలలుగా ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న అనేక గ్రామాల ప్రజలపై అక్రమ కేసులు పెట్టి వేధించడమే దారుణమైతే.. చివరికి దొంగలు, నేరస్తుల లాగా బేడీలు వేయడం క్షమించరాని నేరం. గతంలో లగచర్లలో అల్లుడి ఫార్మా కంపెనీని అడ్డుకున్నారనే కోపంతో గుండెపోటు వచ్చిన రైతుపై కనికరం కూడా లేకుండా బేడీలు వేసి, ఈ ముఖ్యమంత్రి మహాపాపాన్ని మూటగట్టుకున్నారు. ఇప్పుడు పెద్ద ధన్వాడ రైతుల విషయంలో కూడా ఇంత నిరంకుశంగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి అన్నదాతల చేతిలో గుణపాఠం తప్పదు. ముఖ్యమంత్రి కనుసన్నల్లోనే ఇదంతా జరుగుతుంది కాబట్టి రేవంత్ వెంటనే రైతులందరికీ క్షమాపణ చెప్పాలి. " అని డిమాండ్ చేశారు. సర్వత్రా విమర్శలు రావడంతో సంకెళ్లు వేసిన అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఒక ఆర్ఎస్ఐ. ఇద్దరు ఏఆర్ఎస్ఐలను సస్పెండ్ చేసింది. ఇలా సంకెళ్లు వే?కొని కోర్టులో హాజరుపరిచిన రైతులకు జిల్లా న్యాయమూర్తి ప్రేమలత షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. దీంతో వాళ్లను మహబూబ్‌నగర్ జైలుకు తరలించి విడుదల చేశారు.

# తెలంగాణలో రాజాసింగ్ చిచ్చు



హైదరాబాద్, జూన్ 19, తెలంగాణ బీజేపీలో గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ తన వివాదాస్పద వ్యాఖ్యలతో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తారు. గత కొంతకాలంగా రాష్ట్ర నాయకత్వంపై విమర్శలు గుప్పిస్తూ వచ్చిన రాజాసింగ్, తాజాగా జూన్ 17, 2025న ఓ సంచలన ప్రకటనతో ఐక్యత పిలుపునిచ్చారు....తెలంగాణ బీజేపీలో గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ తన వివాదాస్పద వ్యాఖ్యలతో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తారు. గత కొంతకాలంగా రాష్ట్ర నాయకత్వంపై విమర్శలు గుప్పిస్తూ వచ్చిన రాజాసింగ్, తాజాగా జూన్ 17, 2025న ఓ సంచలన ప్రకటనతో ఐక్యత పిలుపునిచ్చారు. కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డితో సమస్యలు చర్చించేందుకు సిద్ధమని, వ్యక్తిగత విభేదాలు పక్కనపెట్టి పార్టీ కోసం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.రాజాసింగ్ గత కొన్ని నెలలుగా తెలంగాణ బీజేపీ నాయకత్వంపై, ముఖ్యంగా రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డి, ఇతర సీనియర్ నేతలపై నిరంతరం విమర్శలు చేస్తూ వచ్చారు. కొందరు బీజేపీ నేతలు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డితో రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నారని, పార్టీని ఒక నిర్దిష్ట కులం ఆధీనంలో ఉంచారని, కార్యకర్తలను, సీనియర్ నేతలను అణచివేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల జూన్ 3, 2025న కూడా, పార్టీ నుంచి సస్పెన్షన్ లేదా నోటీసులు వస్తే, తాను మౌనంగా ఉండనని, పార్టీ నేతల వ్యక్తిగత, రాజకీయ నేపథ్యాన్ని బహిర్గతం చేస్తానని హెచ్చరించారు.రాజాసింగ్ విమర్శలు తెలంగాణ బీజేపీలో అంతర్గత విభేదాలను బహిర్గతం చేశాయి. రాజాసింగ్ హిందుత్వ భావజాలంతో కార్యకర్తల్లో బలమైన ఆదరణ కలిగిన నేతగా, తన వ్యాఖ్యలతో పార్టీలో చర్చనీయాంశంగా మారారు. అయితే, ఈ విమర్శలు పార్టీ ఐక్యతకు భంగం కలిగించాయని, రాష్ట్ర యూనిట్‌లో అస్థిరతను పెంచాయని విశ్లేషకులు భావిస్తున్నారు.జూన్ 17, 2025న రాజాసింగ్ విడుదల చేసిన ప్రకటన విమర్శల నుంచి ఐక్యత వైపు మళ్లినట్టు కనిపిస్తోంది. ఈ ప్రకటనలో, తాను పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేస్తున్నానని, కానీ కొందరు తనను లక్ష్యంగా చేసుకుని అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ, కిషన్‌రెడ్డిని కలిసి సమస్యలు చర్చించేందుకు సిద్ధమని, వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారురాజాసింగ్ ఇటీవలి వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ నాయకత్వం నోటీసులు జారీ చేసే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, సస్పెన్షన్ లేదా ఇతర క్రమశిక్షణా చర్యలను నివారించేందుకు రాజాసింగ్ సామరస్య ధోరణి అవలంబించి ఉండవచ్చు. తెరవెనుక జరిగిన చర్చలు లేదా పార్టీ సీనియర్ నేతల సలహాలు రాజాసింగ్ వైఖరిలో మార్పును తీసుకొచ్చి ఉండవచ్చు. రాష్ట్ర నాయకత్వంతో సంధి కుదిరే ప్రయత్నంలో భాగంగా ఈ ప్రకటన ఉండొచ్చు. రాజాసింగ్ తన హిందుత్వ ఇమేజ్‌ను, కార్యకర్తల్లో ఆదరణను కాపాడుకుంటూనే, పార్టీలో తన స్థానాన్ని బలోపేతం చేసుకునే వ్యూహంలో భాగంగా ఈ ఐక్యత పిలుపును ఇచ్చి ఉండవచ్చు.రాజాసింగ్ ఈ ఐక్యత పిలుపు వెనుక నిజమైన ఉద్దేశాలు ఏమిటన్నది స్పష్టంగా తెలియడం లేదు. అయితే, కొన్ని అంశాలు ఈ నిర్ణయానికి దోహదపడి ఉండవచ్చు. రాజాసింగ్ కిషన్‌రెడ్డిని కలవాలని కోరడం, సమస్యలు చర్చించేందుకు సిద్ధమనడం రాష్ట్ర నాయకత్వంతో సయోధ్యకు చేరువయ్యే ప్రయత్నంగా కనిపిస్తోంది. తెలంగాణ బీజేపీలో కొత్త రాష్ట్ర అధ్యక్షుడి నియామకం, జిల్లా యూనిట్ అధ్యక్షుల నియామకాలపై అసంతృప్తి నెలకొంది. ఈ సమయంలో రాజాసింగ్ తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడానికి ఈ ఐక్యత వ్యూహాన్ని ఎంచుకుని ఉండవచ్చు. రాజాసింగ్ తన వ్యాఖ్యలను కార్యకర్తల గొంతుగా ప్రచారం చేస్తూ వచ్చారు. కార్యకర్తల మద్దతును కోల్పోకుండా, పార్టీ నాయకత్వంతో సమన్వయం చేసుకునే ప్రయత్నంలో ఈ ప్రకటన ఉండొచ్చు.రాజాసింగ్ ఐక్యత పిలుపు తెలంగాణ బీజేపీలో ఐక్యతను తీసుకొస్తుందా లేదా తాత్కాలిక ఒప్పందంగానే మిగిలిపోతుందా అన్నది కీలక ప్రశ్న. రాజాసింగ్, కిషన్‌రెడ్డి మధ్య సయోధ్య కుదిరితే, రాష్ట్ర యూనిట్‌లో అంతర్గత విభేదాలు తగ్గి, పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు గట్టి ప్రతిపక్షంగా బలపడవచ్చు. రాజాసింగ్ గతంలో హిందుత్వ భావజాలంతో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నేపథ్యం, సోషల్ మీడియాలో హేట్ స్పీచ్ ఆరోపణలు ఎదుర్కొన్న చరిత్ర ఉన్నాయి. ఇవి పార్టీ ఇమేజ్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. రాజాసింగ్ ఈ ఐక్యత పిలుపును కొనసాగిస్తారా లేదా మళ్లీ విమర్శలకు దిగుతారా అన్నది పార్టీ అంతర్గత డైనమిక్స్‌పై ఆధారపడి ఉంటుంది.

# ఫోన్ ట్యాపింగ్ లో జగన్ కు ప్రమాదం!

హైదరాబాద్, జూన్ 19, వైయస్సార్ కాంగ్రెస్నేతలు కేసుల్లో చిక్కుకొని విలవిలలాడుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో జరిగిన అవినీతిని బయటకు తీస్తోంది. ఇప్పటికే మద్యం కుంభకోణంలో కీలక నేతలు అరెస్ట్ అయ్యారు. మరికొందరు అరెస్ట్ అవుతారని ప్రచారం సాగుతోంది. వల్లభనేని వంశీ మోహన్ రిమాండ్ లో ఉన్నారు.

మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సైతం జైల్లోనే ఉన్నారు. ఇప్పుడు తాజాగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. మరోవైపు కోల్ కత్తా విమానాశ్రయంలో మాజీ మంత్రి కొడాలి నానిని పోలీసుల అదుపులోకి తీసుకున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఈ వరుస పరిణామాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న జగన్మోహన్ రెడ్డికి మరో షాక్ తగిలేలా ఉంది. తెలంగాణలో ఫోన్ ట్యాపింగు బాధితులు ఏపీకి చెందిన నేతలు కావడంతో జగన్ సర్కార్ హస్తంపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల, ప్రస్తుత సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఫోన్లు అప్పట్లో ట్యాపింగ్ కు గురైనట్లు తాజా విచారణలో తెలుస్తోంది. జగన్మోహన్ రెడ్డికి రాజకీయ లబ్ధి చేకూర్చేందుకు అప్పటి తెలంగాణ సర్కార్ ఈ ఫోను ట్యాపింగుకు పాల్పడినట్లు అనుమానాలు ఉన్నాయి.వైయస్ షర్మిల తెలంగాణలో పార్టీని ఏర్పాటు చేశారు. అప్పట్లో కెసిఆర్ అధికారంలో ఉండేవారు. జగన్మోహన్ రెడ్డికి ఆయన అత్యంత స్నేహితుడు కూడా. దీంతో కెసిఆర్ కు వ్యతిరేకంగా షర్మిల తెలంగాణలో పార్టీని పెట్టడాన్ని జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకించారు. మరోవైపు కుటుంబ విభేదాలు తలెత్తిన నేపథ్యంలో తనకు వ్యతిరేకంగా షర్మిల గళం ఎత్తుతారని జగన్మోహన్ రెడ్డి భావించారు. అయితే షర్మిల ఒకానొక దశలో జగన్మోహన్ రెడ్డిని వ్యతిరేకించే మీడియాతో ఎక్కువగా టచ్లోకి వెళ్లారు. ఆమె ఏపీ రాజకీయాల వైపు వస్తున్నారని తెలిసి జగన్ జాగ్రత్త పడినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా షర్మిల ఫోన్ ట్యాప్ చేసినట్లు తాజాగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు తెరపైకి వచ్చింది. అప్పట్లో కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ సర్కార్ రాజకీయ ప్రత్యర్థుల సమాచారాన్ని తెలుసుకునేందుకు ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడిందన్న ఆరోపణలు ఉన్నాయి. దీనికి బాధిత వర్గాలుగా కాంగ్రెస్, బిజెపి, టిడిపి నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా అప్పటి కీలక అధికారిని ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేపడుతోంది. ఈ క్రమంలో ఏపీలో జగన్మోహన్ రెడ్డికి రాజకీయంగా లబ్ధి చేకూర్చేందుకు చంద్రబాబుతో పాటు లోకేష్ ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు సదరు అధికారి విచారణలో వెల్లడించినట్లు ప్రచారం నడుస్తోంది. అప్పట్లో జగన్మోహన్ రెడ్డి కోరిక మేరకు తెలంగాణ సర్కార్ ఇదంతా చేయించిందని తాజాగా విచారణలో వెలుగు చూడడం సంచలనంగా మారింది.అయితే ఇప్పటివరకు జగన్మోహన్ రెడ్డి పై నమోదైన అవినీతి కేసులు కంటే.. ఫోన్ ట్యాపింగ్ కేసులు తీవ్రమైనవి. ఈ విషయంలో కెసిఆర్ తో పాటు జగన్మోహన్ రెడ్డి పై సైతం ఉచ్చు బిగిస్తున్నట్లు తెలుస్తోంది. నిజంగా ఫోన్ ట్యాపింగు అనేది తీవ్రమైన నేరము. గతంలో చాలా ప్రభుత్వాలతో పాటు నేతలు దీనికి మూల్యం చెల్లించుకున్నారు. తప్పకుండా ఈ ఇద్దరి నేతలపై గట్టిగానే ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇప్పుడు ఉన్న కేసులు చాలావు అన్నట్టు.. ఫోన్ ట్యాపింగ్ కేసు మెడకు చుట్టుకోవడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన ఆందోళన కలిగిస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# ఆర్టీసీ లో కండక్టర్ల కొరత

వరంగల్, జూన్ 19, ప్రస్తుతం ఆర్టీసీలో 2 వేల కండక్టర్ పోస్టుల కొరత ఉంది. గత కొన్ని నెలల్లో 1,500 మంది కండక్టర్లు ఉద్యోగ విరమణ చేయనున్నారు.తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మానవ వనరుల కొరత సమస్యను పరిష్కరించేందుకు ఔట్సోర్సింగ్ పద్ధతిని ఆశ్రయిస్తోంది. రెండు నెలల క్రితం డ్రైవర్ల నియామకం తర్వాత, ఇప్పుడు సుమారు 800 మంది కండక్టర్లను తాత్కాలికంగా ఔట్సోర్సింగ్ ద్వారా నియమించుకోవాలని నిర్ణయించింది. ఈ చర్య హైదరాబాద్, సికింద్రాబాద్, వరంగల్ రీజియన్లలో అమలు కానుంది.ప్రస్తుతం ఆర్టీసీలో 2 వేల కండక్టర్ పోస్టుల కొరత ఉంది. గత కొన్ని నెలల్లో 1,500 మంది కండక్టర్లు ఉద్యోగ విరమణ చేయనున్నారు. 500 మంది రెగ్యులర్ కండక్టర్లు కార్గో సర్వీసులు, పెట్రోల్ బంకులు వంటి అనుబంధ విభాగాల్లో పనిచేయడం ఈ కొరతకు కారణాలు. ఫలితంగా, ప్రస్తుత సిబ్బందిపై అదనపు డ్యూటీ భారం పడుతోంది. రోజుకు 10?12 గంటలు పనిచేయాల్సి రావడంతో కండక్టర్లు శారీరక, మానసిక అలసటకు గురవుతున్నారు. అదనపు డ్యూటీకి ఓవర్‌టైమ్ చెల్లింపులు అందినప్పటికీ, ఈ ఒత్తిడి వారిలో అసంతృప్తిని పెంచుతోంది.ఆర్టీసీ హైదరాబాద్‌లో 600, వరంగల్‌లో 200 మంది కండక్టర్లను ఔట్సోర్సింగ్ ద్వారా నియమించనుంది. రెండు నెలల క్రితం వెయ్యి మంది డ్రైవర్లను ఇదే పద్ధతిలో నియమించిన అనుభవం ఈ నిర్ణయానికి ఆధారం. ఔట్సోర్సింగ్ కండక్టర్లకు నెలవారీ కన్సాలిడేటెడ్ వేతనం రూ.17,969, అదనపు గంటకు రూ.150, రాత్రి డ్యూటీకి గంటకు రూ.200 చెల్లిస్తారు. ప్రతి ఆరు రోజులకు ఒక రోజు వీక్లీ ఆఫ్ కల్పిస్తారు.ఈ నియామకాల కోసం త్వరలో నోటిఫికేషన్ జారీ కానుంది. రవాణా మంత్రి కార్యాలయం అనుమతి ఇవ్వడంతో, సిద్ధంగా ఉన్నారు. ప్రభుత్వం ఇప్పటికే 4 వేల పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపినప్పటికీ, టీఎస్పీఎస్సీ, వైద్యారోగ్య శాఖ, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డుల ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ ఆలస్యమవుతోంది. నియామక క్యాలెండర్, ఎస్సీ వర్గీకరణ రోస్టర్ ఖరారు వంటి అడ్మినిస్ట్రేటివ్ సమస్యలు ఈ జాప్యానికి కారణాలు. ఫలితంగా, ఆర్టీసీలో ఖాళీల సంఖ్య పెరిగి, సేవల నాణ్యతపై ప్రభావం పడుతోంది.తాత్కాలిక నియామకాలు కండక్టర్ల కొరతను తగ్గించి, సేవలను సాఫీగా నిర్వహించడానికి దోహదపడతాయి. రెగ్యులర్ సిబ్బందిపై ఒత్తిడి తగ్గుతుంది. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానమైన స్థిరత్వం, ప్రయోజనాలు లభించవు. శిక్షణ, సమన్వయంలో ప్రారంభ సవాళ్లు ఉండవచ్చు. ఔట్సోర్సింగ్ తాత్కాలిక పరిష్కారం మాత్రమే. రెగ్యులర్ నియామకాలు వేగవంతం కాకపోతే, ఈ సమస్య మళ్ళీ తీవ్రమవుతుంది.ఆర్టీసీలో కండక్టర్ల కొరతను పరిష్కరించేందుకు ఔట్సోర్సింగ్ ఒక ఆచరణీయమైన దశ అయినప్పటికీ, రెగ్యులర్ నియామకాల ఆలస్యం సమస్యకు మూల కారణం. ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం ఈ ఖాళీల శాశ్వత భర్తీకి చర్యలు తీసుకోకపోతే, సేవల నాణ్యత, ఉద్యోగుల సంక్షేమం దెబ్బతినే ప్రమాదం ఉంది. ఈ సందర్భంలో, ఔట్సోర్సింగ్, రెగ్యులర్ నియామకాల మధ్య సమతుల్య విధానం ఆర్టీసీకి కీలకం.

# పదకొండేళ్ల బిజెపి పాలన స్వర్ణయుగం..

### 2047 కల్లా వికసిత్ భారత్..

### బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..



జగిత్యాల/పెగడపెల్లి, పదకొండేళ్ల బిజెపి పాలనలో ప్రజా సంక్షేమం,అభివృద్ధి శరవేగంగా దూసుకుపోతున్నాయని నరేంద్రమోదీ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా, సురక్షితంగా ఉన్నారని అందుకే నరేంద్రమోదీ పదకొండేళ్ల పరిపాలన కాలం స్వర్ణయుగం లాంటిదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ పేర్కొన్నారు.గురువారం

పెగడపెల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2047కల్లా వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగానే పదకొండేళ్లలో తెలంగాణాకు కేంద్రం నుండి పదకొండు లక్షల కోట్లు నిధులు మంజూరు అయ్యాయని అందులో భాగంగానే ఉపాధి హామీ పథకానికి 32,414 కోట్లు వ్యవసాయ రంగ అభివృద్ధికి 1,345 కోట్లు పన్నుల్లో వాటాకు గాను 1,96,420 కోట్లు, సర్వ శిక్ష అభియాన్ కింద 8,114 కోట్లు అంగన్వాడీలకు 9,172 కోట్లు గిరిజన విశ్వవిద్యాలయానికి 980 కోట్లు కంపా పథకానికి 4,018 కోట్లు పెన్షన్ల కోసం 2,078 కోట్లు 14వ ఆర్థిక సంఘం ద్వారా 8,760 కోట్లు, 15వ ఆర్థిక సంఘం ద్వారా 10,882 కోట్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 9,597 కోట్లు స్మార్ట్ సిటీస్ కింద 500 కోట్లు అమృత్ పథకం కింద 3,856 కోట్లు ఎన్టీపీసీకి 10,997 కోట్లు విద్యుత్ రంగ బలోపేతానికి 7,086 కోట్లు, సాగునీటి కోసం 2,436 కోట్లు, జాతీయ రహదారులకు 1,58,000 కోట్లు, రైల్వేల అభివృద్ధికి 34,992 కోట్లు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనకు 2,672 కోట్లు, జలజీవన్ మిషన్ కింద 1,582 కోట్లు, కిసాన్ సమ్మాన్ నిధికి 10,086 కోట్లు, కనీస మద్దతుధర, ధాన్యం సేకరణకి 1,86,640 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం 46,000 కోట్లు రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్దరణ కొరకు 6,500 కోట్లు, వరంగల్, ఆదిలాబాద్ మెడికల్ కాలేజీలకు 240 కోట్లు, ఆయుష్మాన్ భారత్ కోసం 902 కోట్లు, జాతీయ ఆరోగ్య మిషన్ కింద 6,968 కోట్లు, కరోనా వ్యాక్సిన్ కోసం 1,800 కోట్లు, స్వచ్ఛభారత్ అభియాన్ కింద 4,418 కోట్లు, ప్రధానమంత్రి గరీబు కళ్యాణ్ అన్న యోజన కింద 1,425 కోట్లు, రీజినల్ రింగ్ రోడ్డుకు 20,000 కోట్లు, ముద్ర యోజన పథకానికి 80 వేల కోట్లు, ప్రదానమంత్రి స్వనిదికి 840 కోట్లు ఇలా పదకొండు లక్షల కోట్ల నిధులు తెలంగాణాకు మంజూరు చేస్తే కేంద్రం నుండి నిధులేమి రావడం లేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి పదే పదే వెళ్తున్నారని బిఆర్ఎస్ నాయకులు వ్యంగ్యంగా మాట్లాడినప్పుడు ఇది ఫెడరల్ ప్రభుత్వం అని కేంద్రంతో సఖ్యతగా ఉండడం వల్లే గడిచిన ఏడాదిన్నర కాలంలో లక్ష యాభై వేల కోట్లు నిధులు తెలంగాణా అభివృద్ధికి తేగలిగామని కాంగ్రెస్ ఎంపీలు చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు.తెలంగాణా నుండి పన్నుల రూపంలో కేంద్రానికి వెళ్తున్న నిధులు గురించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి తెలంగాణా బడ్జెట్ లో డెబ్బై శాతానికి పైగా నిధులు ఒక్క హైదరాబాద్ మహానగరం నుండి మాత్రమే వస్తుందని అలాంటప్పుడు వెనుకబడ్డ ఆదిలాబాద్,ఆసిఫాబాద్ జిల్లాలకు నిధుల కేటాయింపు చేయకూడదా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కట్టడానికే సరిపోతుందని కెసిఆర్ చేసిన అప్పులను దాచిపెట్టిందని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయకముందు ఒక భాధ్యతయుతమైన ఎంపీగా పీసీసీ అధ్యక్షుడిగా ఉండి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలియదనడం సిగ్గుచేటన్నారు.అరవై ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ దేశవ్యాప్తంగా 74 విమానాశ్రాయాలు నిర్మిస్తే బిజెపి ప్రభుత్వం 2014 నుండి 2024 వరకు 152, కాంగ్రెస్ హయాంలో 7 ఎయిమ్స్ ఉంటే బిజెపి పదకొండేళ్లలో వాటిని 22 కు పెంచిందని కాంగ్రెస్ హయాంలో జాతీయ రహదారులు 91,287 ఉంటే వాటిని 1,78,603 కు పెంచిందని రైల్వే మార్గం 22,048 ఉంటే 55,198 కిలోమీటర్ల మేర నిర్మించిందని, విద్యుత్ సౌకర్యం దేశవ్యాప్తంగా 40 శాతం ఉంటే ఇప్పుడు 95 శాతం కి పెరిగిందని పదకొండవ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ 4వ స్థానంలోకి వచ్చిందని దానిని 3వ స్థానంలోకి తీసుకురావడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య ఉపాధ్యక్షులు కోట మల్లేశం సీనియర్ నాయకులు తడగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తమ్ముడు పై అన్నదమ్ముల దాడి

మొగల్తూరు మానవత్వం , రక్తసంబంధాన్ని మరిచి ఆస్తికోసం విలువలను కూడా పక్కనపెట్టి తోబుట్టిన సోదరుని నడి రోడ్డుమీద కు ఈడ్చి కర్రలతో చితకబాదారు.. పరిసర చుట్టుపక్కల వాళ్ళు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ వారిని పక్కకు గెంటి నలుగురు అన్నదమ్ములు తమ్ముడ్ని కిందపడేసి విచక్షణ రహితంగా కొట్టారు .ఈ సంఘటన పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కాళీపట్నం గ్రామంలో చోటు చేసుకుంది

కాళీపట్నం గ్రామానికి చెందిన కౌరు కాలికేశ్వరరావుకు ఐదుగురు కుమారులు చిన్న కుమారుడైన కౌరు మణి బాబు కు పది సెంట్లు స్థలాన్ని ఇచ్చాడు ఐదు సెంట్లు స్థలం ఇచ్చిన అన్నదమ్ములు మిగిలిన ఐదు సెంట్లు ఇవ్వడం లేదు ఇలా అడిగినప్పుడల్లా తమ్ముడ్ని నలుగురు కలిసి కొడుతున్నారు బుధవారం... దంపతులిద్దరూ స్థలాన్ని అడగ్గా తమ్ముడు పై నలుగురు అన్నదమ్ములు వారి పిల్లలు విరుచుకుపడ్డారు రోడ్డుమీద పడేసి కర్రలతో కొట్టారు. ఇంటికి వెళ్లి మరదల పై కూడా చేయి చేసుకున్నారు దీన్ని అడ్డుకునేందుకు వెళ్లిన స్థానికులను కూడా పక్కకు లాగేసారు తీవ్రంగా గాయపడిన కౌరు మణి బాబును స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మొగల్తూరు పోలీసులు కేసు నమోదు చేసి విచక్షణారహితంగా నడిరోడ్డు మీద కొట్టిన కౌర్ శీను, భాస్కర్, మురళి, రామకృష్ణ, రంగా, అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బాలింత మృతి..బంధువుల ఆందోళన

శ్రీకాకుళం రాజాం సన్రైజ్ హాస్పిటల్ లో బాలింత మృతి చెందడం కలకలం రేపింది. వైద్యురాలు మాధవిలత నిర్లక్ష్యంతో నిండు బాలింత మృతి చెందిదని బంధువులు ఆరోపించారు. హాస్పిటల్ ఎదురుట బంధువులు ఆందోళనకు దిగారు. డాక్టర్ తలే రాజేష్,సిబ్బందితో వాగ్వాదం తోపులాట జరిగింది. దాంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలంటూ బాదితులు డిమాండ్ చేపసారు. పోలీసులు రంగ ప్రవేశం చేసారు. వైఎస్ఆర్సిపి పార్టీ రాజాం నియోజకవర్గ ఇంచార్జ్ తలే రాజేష్ హాస్పిటల్లో ఘటన జరిగింది

# కలహాల కమలం... ముందుకు సాగని కార్యాచరణ



హైదరాబాద్, జూన్ 19, తెలంగాణలో అధికార పీఠాన్ని దక్కించుకోవడమే టార్గెట్‌గా అడుగులు వేస్తున్న కమలదళం వ్యూహాలు అంతగా వర్కౌట్ అవ్వడం లేదా? కొత్త కొత్త కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లాలన్న ఆలోచనలు.. కార్యరూపం దాల్చడంలో ఎదురు దెబ్బలు తగులుతున్నాయా? అందుకే ఇప్పుడు కాషాయ నేతలు సరికొత్త స్ట్రాటజీతో ప్రజల ముందుకు వస్తున్నారా? అసలు తెలంగాణ బీజేపీలో ఏం జరుగుతుందో చూద్దాం. ప్రతి రోజు ప్రజలకు అందుబాటులో ఒక ప్రజా ప్రతినిధి. పులిని చూసి ఇంకేదో వాత పెట్టుకున్నట్టు ఉంది ప్రస్తుత బీజేపీ వ్యవహారం.. బీజేపీ భరోసా పేరుతో ప్రజలకు అండగా నిలవాలని.. ప్రజల నుంచి వారి సమస్యలపై ఫిర్యాదులు తీసుకోవడం మొదలుపెట్టింది. రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ప్రతి రోజు ఒక ప్రజా ప్రతినిధి ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ప్రజల నుంచి ఫిర్యాదులు సేకరించడం ప్రారంభించారు. దీనికి తగ్గట్టుగానే ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. ఉదయనీ 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పార్టీ కార్యాలయంలో రోజుకొక ప్రజా ప్రతినిధి అందుబాటులో ఉంటున్నారు. ఇక్కడి వరకు అంతా బాగానే ఉంది. కానీ బీజేపీ తల పెట్టిన ఈ కార్యక్రమంపై ఇప్పుడు అనేక విమర్శలు వస్తున్నాయట. గాంధీభవన్ వేదికగా ప్రజలకు అందుబాటులో ఓ మంత్రి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన మంత్రులతో ముఖాముఖి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుంది. ప్రజా సమస్యలను తీర్చేందుకు వారంలో ఓ మంత్రి గాంధీభవన్ వేదికగా ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. వీలైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అంతే కాదు తాజా ప్రజాప్రతినిధులతో పాటు, పార్టీ కీలక ప్రతినిధులు సైతం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రేవంత్ సర్కార్ ప్లాన్ చేస్తోంది. మరోవైపు పూలే భవన్ వేదికగా వారంలో రెండు రోజులు అంటే.. మంగళవారం, శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహిస్తూ ప్రజా సమస్యలపై ఫోకస్ చేస్తున్నారు. ఇప్పుడు బీజేపీపై వస్తున్న విమర్శలు ఏంటంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ చేస్తున్న కార్యక్రమాన్ని.. బీజేపీ కాపీ చేస్తోందని విమర్శిస్తున్నారు ఆ పార్టీ నేతలు. బీజేపీ భరోసాకు ప్రజలే కరువయ్యారనే చర్చ. అంతేకాదు బీజేపీ భరోసాకు ప్రజలే కరువయ్యారనే చర్చ మొదలైందట. ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రజలు బీజేపీ పార్టీ ఆఫీస్ మెట్లు ఎక్కడం లేదనే టాక్ వినిపిస్తోంది. రోజుకొక ప్రతినిధి పార్టీ కార్యాలయానికి చేస్తూ వెళ్తున్నారు. ఎన్ని ఫిర్యాదులు వచ్చాయో చెప్పలేని పరిస్థితుల్లో నాయకత్వం ఉందనే గుసగుసలు వినిపిస్తున్నాయట. తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి రైతులు, కార్మికులు, వివిధ వర్గాల నుంచి వేలాదిగా ఫిర్యాదులు వస్తున్నాయి అంటూ బుకాయింపులు తప్పితే బీజేపీ చేపట్టిన భరోసాలో ప్రజలు, ప్రజా సమస్యలపై ఫిర్యాదులు లేవనే కామెంట్లు ఇటు పొలిటికల్ సర్కిల్లో.. అటు కాంగ్రెస్ సర్కిల్లో వినిపిస్తున్నాయట. రియల్ ఎస్టేట్ దందాలకు సంబంధించిన సెటిల్‌మెంట్ అంశాలే ఎక్కువనే చర్చ. బీజేపీ భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించింది రెండు వారాలు గడుస్తోంది. ఇందులో ప్రజా సమస్యలు కాకుండా రియల్ ఎస్టేట్ దందాలకు సంబంధించిన సెటిల్ మెంట్ అంశాలే ఎక్కువగా వస్తున్నాయనే గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాదు గత బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆగడాలు మినహాయిస్తే? ప్రజా పాలనపై బీజేపీ తలపెట్టిన భరోసా కార్యక్రమానికి ఎలాంటి ఫిర్యాదులు ఇప్పటి వరకు రాకపోవడం ఆ పార్టీలో చర్చనీయాంశంగా మారిందట. కాంగ్రెస్ పాలనపై పొద్దున లేస్తే దుమ్మెత్తి పోయడమే పనిగా పెట్టుకున్న బీజేపీ నేతలకు ప్రజా పాలనపై క్లారిటీ వచ్చిందనే విమర్శలు కాంగ్రెస్ నుంచి వినిపిస్తున్నాయి. ముగియనున్న జీహెచ్ఎంసీ కౌన్సిల్ గడువు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. అంతేకాదు 9 నెలల్లో జీహెచ్ఎంసీ కౌన్సిల్ గడువు కూడా ముగియనుండటంతో బీజేపీ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ సంస్థాగత బలం పెంచుకోవడానికి వ్యూహాలు పన్నుతోంది. పార్టీ కార్పొరేటర్లు ఉన్న డివిజన్లలో వారిని, కార్పొరేటర్లు లేని చోట డివిజన్ స్థాయి నాయకులు కాస్త ముందు నుంచే ప్రజల్లోకి వెళ్లాలని పార్టీ ఆదేశించినట్లు కాషాయ శ్రేణులు చెబుతున్నాయి. అందుకే కొత్త కొత్త కార్యక్రమాలతో ప్రజల్లో ఉండాలని చూస్తోంది. 2020లో జరిగిన గ్రేటర్ ఎన్నికల్లో 40కి పైగా సీట్లు సాధించిన బీజేపీ, మజ్లిస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు వ్యూహం రచిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే హైదరాబాద్ ప్రజలను అకట్టుకునేందుకు జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేసి, హైదరాబాద్‌లో ఎంఐఎంను టార్గెట్ చేస్తూ హిందుత్వ ఎజెండాను సమర్ధంగా వినిపించిందని, భవిష్యత్తులో తమకు కావలసిన మైలేజీని పెంచుకుందంటున్నారు. నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలే మైనస్. తెలంగాణలో సంస్థాగతంగాపార్టీ బలోపేతమే లక్ష్యంగా కాషాయ పార్టీ అడుగులు వేస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల జోష్‌ను కంటిన్యూ చేయాలనే ఆలోచనలో అధిష్టాన పెద్దలు ప్రణాళికలకు పదును పెడుతున్నారంట. కానీ రాష్ట్ర నేతల వ్యవహారం మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తుండటంతో అధిష్టానం తలలు పట్టుకుంటుందంటున్నారు.పార్టీలో ఉన్న నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలు పార్టీ ఎదుగుదలకు మైనస్ అవుతున్నాయనే టాక్ వినిపిస్తోంది. వీటన్నింటిని కవర్ చేస్తూ కొత్త కొత్త కార్యక్రమాలను డిజైన్ చేస్తోంది కమలం పార్టీ. 11 ఏళ్ల పాలనపై ప్రజల్లోకి వెళ్లాలని బీజేపీ భావిస్తోంది. వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ కొట్టడంతో పాటు ఈ 11 ఏళ్లలో తెలంగాణ అభివృద్ధికి కేటాయించిన నిధులు వంటి వివరాలను ప్రజలకు వివరించేందుకు కాషాయ దళం సిద్ధమవుతోంది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు, పథకాలపై చర్చలు. వికసిత్ భారత్ లక్ష్యానికి 11 ఏండ్లు అంటూ ప్రజల్లో మమేకం అయ్యేందుకు కసరత్తులు చేస్తున్నారు ఆ పార్టీ నేతలు. మరోవైపు తెలంగాణలో 8 ఎంపీ, 8 ఎమ్మెల్యేలు, 3 ఎమ్మెల్సీ లను కైవసం చేసుకున్న కాషాయా పార్టీ పూర్తి స్థాయిలో రాబోయే సమరానికి గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటుంది. గెలిచిన వారంతా కూడా తమ తమ అసెంబ్లీ, పార్లమెంట్ సెగ్మెంట్ లకు తీసుకొచ్చిన నిధుల వివరాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై దృష్టిసారిస్తున్నారు. అందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలతో పాటు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నా నిధులు, సంక్షేమ పథకాలపై మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లోకి విస్తృతంగా చొచ్చుకెళ్లి పార్టీకి మైలేజ్ వచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. ప్రతి గ్రామానికి ఏమిచ్చాం? ఎంత మేరకు నిధులు కేటాయించామనే వివరాలు వారికి వివరించేలా బీజేపీ ప్రణాళికలు చేపడుతోందనీ పార్టీ వర్గాలు చెప్పుకొస్తున్నాయి. మొత్తానికి ఇటు తెలంగాణలో బీజేపీ భరోసా, అటు 11 ఏళ్ల మోడీ పాలనా భరోసా రాష్ట్ర బీజేపీకి ఏ విధంగా సహకరిస్తాయి అనేది చూడాలి.

## కిల్ సెల్ ఎనీమియా పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

### జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్




జగిత్యాల,సికిల్ సెల్ ఎనిమియా వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహనా పొందాలని ఆదిశగా మన ప్రయత్నాలు సాగాలని జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి డా. ఎన్. శ్రీనివాస్ కోరారు. గురువారం ప్రపంచ సికిల్ సెల్ ఎనీమియా నివారణ దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల గవర్నమెంట్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా జన్యుపరమైన వ్యాధి అని దీనిపైన ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ముందస్తు పరీక్షల ద్వారా గుర్తినీచి చికిత్స చేయడం అత్యవసరం అని ఆయన తెలిపారు. మామూలుగా ఎర్ర రక్త కణాల జీవితకాలం 100 నుంచి 120 రోజులని కానీ సికిల్ సెల్ ఎనీమియా బాధితులలో ఎర్ర రక్త కణాల ఆకారము కొడవలి లాగా వంపు తిరిగి ఉంటుంది అవి చిన్న రక్తనాళాల గుండా ప్రవహించినప్పుడు ఒత్తిడికి తట్టుకోలేక 10 నుంచి 20 రోజులలో కణాలు చనిపోతాయని తెలిపారు. అందువలన పేషెంట్లకు వారి కుటుంబ సభ్యులకి సంబంధించిన లేదా సేమ్ బ్లడ్ గ్రూప్ కు సంబంధించిన రక్త కణాలను డైరెక్ట్ గా ఎక్కించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుధీర్, డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయ సంఘాలకు కోటి రూపాయల రుణం మంజూరు




ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 19 : మందమర్రి మున్సిపాలిటీ 100 రోజుల ప్రణాళికలో భాగంగా మెప్మా స్వయం సహాయక (8)సంఘాలకు 1 కోటి రూపాయల ఋణమును స్థానిక యూనియన్ బ్యాంకు కళ్యాణి ఖని బ్రాంచి ద్వారా మంజూరు చేశారు. గురువారం యూనియన్ బ్యాంక్ బ్రాంచ్లో స్వయం సహాయక సంఘాలకు బ్రాంచ్ మేనేజర్ మహేందర్ కోటి రూపాయల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులు ఇచ్చినటువంటి రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. రుణం తీసుకున్న మహిళలు వివిధ వ్యాపారాలు చేసుకోవాలని భవిష్యత్తులో ఇంకా ఎక్కువ ఆర్థిక సహాయం బ్యాంకుల తరపున అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా టిఎంసి ఏనుగు రఘురాం, మెప్మా ఆర్పీ భాస్కరి సునీత, సంఘ సభ్యురాలు పాల్గొన్నారు.

# గోదావరిలో ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు నిర్మించుకుందాం: చంద్రబాబు




అమరావతి, జూన్ 19)సముద్రంలో కలిసే నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంత వరకు సమంజసమని ఆంధ్రప్రదేశ్ మఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. అమరావతిలోని సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ నీటి ప్రాజెక్టులపై మాట్లాడారు. గోదావరిలో నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుకుంటున్నాయని, పోలవరం తప్ప మిగతావన్నీ అనుమతి రాని ప్రాజెక్టులేనని చెప్పారు.మనం మనం కొట్లాడుకుంటే ఎవరికి లాభం? తెలంగాణపై ఎప్పుడైనా గొడవ పడ్డానా? అని అడిగారు. కృష్ణాలో తక్కువ నీటిపై గొడవ పడితే లాభం లేదని, కొత్త ట్రైబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలని తెలిపారు.

నేనేమీ అడ్డుచెప్పను గోదావరిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, గోదావరి నీళ్లను రెండు రాష్ట్రాలు ఉపయోగించుకుంటున్నాయని, నీళ్లు ఉన్నాయి కాబట్టి వాళ్లు తీసుకోవచ్చు, మేము తీసుకోవచ్చనని అన్నారు. కృష్ణా నదిలో మాత్రమే నీళ్లు తక్కువ ఉన్నాయని, కొత్త అథారిటీ ఎలా కేటాయిస్తే అలా తీసుకుందామని తెలిపారు. దేవాదుల, కల్వకుర్తి తాను ప్రారంభించిన ప్రాజెక్టేలేనని, కాళేశ్వరం ప్రాజెక్టును తాను ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదని గుర్తు చేశారు. ప్రారంభించిన ప్రాజెక్టులన్నీ నిర్మించుకోమ్మని చెప్తున్నానని, వాళ్లు ప్రాజెక్టులు నిర్మించుకుంటే నేనేమీ అడ్డుచెప్పనని స్పష్టం చేశారు.

గోదావరిలో ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు నిర్మించుకుందాం? అని అన్నారు గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం ఉండదు : గోదావరిలో నీళు పుష్కలంగా ఉన్నాయని, ఏపీ, తెలంగాణ రెండూ వాడుకోవచ్చని, కృష్ణా నదిలో మాత్రమే నీళ్లు తక్కువ ఉన్నాయని చంద్రబాబు తెలిపారు. గోదావరిలో ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు నిర్మించుకుందామని వెల్లడించారు. రెండు రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉందామని అన్నారు. ఎవరూ ఎవరిపైనా పోరాడాల్సిన అవసరం లేదని, కూర్చుని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయని, కేటాయింపుల చట్టబద్ధత కోసం కేంద్రం వద్ద కూర్చుని మాట్లాడుకుందామని కోరారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం ఉండదని, తెలంగాణ కూడా ప్రాజెక్టులు కట్టుకుని బాగుపడాలని కోరుకుంటానని తెలిపారు. గొడవలు చేసి ప్రజలను మభ్యపెట్టొద్దని కోరారు. ఏపీ, తెలంగాణ.. రెండు రాష్ట్రాలు అభివృద్ధి కావాలని అన్నారు.

తెలంగాణ, ఆంధ్ర రెండూ అభివృద్ధి చెందాలి : నేను అభివృద్ధి చేసిన హైదరాబాద్ వల్ల తెలంగాణకు ఇప్పుడు 70 శాతం వస్తోందని, జీఎస్‌డీపీలో ఇప్పుడు తెలంగాణ నంబర్‌వన్‌గా ఉందని అన్నారు. నేను చేసిన పని వల్ల ఇప్పుడు వాళ్లు ఎంజాయ్ చేస్తున్నారని, నాకూ సంతోషమేనని తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటే అభివృద్ధి చెందుతుందని ముందే చెప్పానని, సొంత ఓటు బ్యాంకుకు కొంత ఫేవర్ చేయాలని ఎవరైనా భావిస్తారని, తెలంగాణలో మంచి ఎకో సిస్టమ్ ఉన్న రాష్ట్రమని పేర్కొన్నారు. తెలంగాణ వంటి పరిస్థితులు ఏపీలో రావాలంటే సమయం పడుతుందని, ప్రజాహితం కోసమే నా పోరాటాలు ఉంటాయని, తెలంగాణ, ఆంధ్ర రెండూ అభివృద్ధి చెందాలని తెలిపారు.నల్గొండ జిల్లాలో విపరీతమైన ఫ్లోరైడ్ సమస్య ఉండేదని, ఆ జిల్లా కోసం ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టును నేనే చేపట్టానని తెలిపారు. ఏఎంఆర్ విజయవంతం కాగానే దేవాదుల చేపట్టానని అన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాహుల్

## జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

### క్యాంపు ఆఫీస్ లో ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు



జగిత్యాల, మన ప్రియతమ నేత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, దేశ భవిష్యత్ నాయకులు, లోక్ సభ ఫ్లోర్ లీడర్ రాహుల్ గాంధీయే నని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. గురువారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్బంగా డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ భారత దేశ భవిష్యత్ ఆశా జ్యోతి రాహుల్ గాంధీ అని కొనియాడారు. త్యాగాల కుటుంబం నుండి వచ్చిన నాయకుడు ప్రధాన మంత్రి పదవి చేపట్టే అవకాశం వచ్చినా దేశం కోసం పార్టీ కోసం పనిచేస్తున్నారన్నారు. ఎస్సారెస్పి ప్రాజెక్ట్ పునాది వేసింది రాహుల్ గాంధీ గారి తాత జవహర్ లాల్ నెహ్రూనన్నారు. దేశంలో ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదన్నారు. ప్రతిపక్ష నాయకుడుగా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ ప్రజల పక్షాన ఎల్లప్పుడు నిలబడి వున్నాడని ఉన్నారు. జగిత్యాల నియోజకవర్గ ప్రజల పక్షాన వారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువల జ్యోతి లక్ష్మణ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు ఉన్నారు.

# సీఎం, నీళ్ల మంత్రి బేసిక్ నాలెడ్జ్ లేకుండా ఉంటారని ప్రజలు అనుకుంటున్నారు.

## తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి హరీష్ రావు మీడియా సమావేశం



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు మీరు రాష్ట్ర ప్రజలందరూ కూడా చూశారు గత కొంతకాలంగా బనకచర్లను అడ్డుకోండి అని మేము మాట్లాడితే బోడి గుండు కు మోకాలుకు లంకె పెట్టినట్లు నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడారు.

అసలు విషయాన్ని పక్కనపెట్టి సొల్లు వాగుడు వాగారు ముఖ్యమంత్రి బేసిన్ ల గురించి బేసిక్ నాలెడ్జ్ లేకుండా నేను రేవంత్ రెడ్డి మాట్లాడారు.

బ్యాగుల మీద మంచి నాలెడ్జ్ ఉన్నట్టుంది గాని బేసిన్ల మీద నాలెడ్జ్ లేదు.

పిపిటి పెట్టి మరీ రేవంత్ రెడ్డి , ఉత్తంకుమార్ రెడ్డి తమ అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారు.

సీఎం, నీళ్ల మంత్రి బేసిక్ నాలెడ్జ్ లేకుండా ఉంటారని ప్రజలు అనుకుంటున్నారు.

దేశం ముందు పరువు పోయే పరిస్థితి. అవగాహన లేకుండా మాట్లాడడం రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం.

రేవంత్ రెడ్డి గారు అంతులేనటువంటి అజ్ఞానంతో మూర్తిభవించిన మూర?త్వంతో మాట్లాడారు.

దేవాదుల ఏ బేసిన్ లో ఉందో తెలియదు,

బనకచర్ల ఏ బేసిన్లో కడుతున్నారో తెలియదు.

రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నట్లు.

బనకచర్ల ప్రాజెక్టు మీద ఆంధ్రప్రదేశ్ ఆరు నెలల నుండి పనిచేస్తుంటే, కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరాల రాస్తూ కేంద్ర ఆర్థిక మంత్రిని కలుస్తూ కేంద్ర జల మంత్రిని కలుస్తూ ఆంధ్రప్రదేశ్ ముందుకు పోతుంటే అమాయకంగా ముఖ్యమంత్రి అడుగుతారు బనకచర్ల ఏ బీసీల్లో ఉందని.

నీకు ఎంత కమిట్మెంట్ ఉందో నీకు ఎంత సిన్సియార్టీ ఉందో ఆరు నెలల నుంచి నువ్వు ఎంత శ్రద్ధ పెట్టినావో నిన్న బయటపడ్డది.

ఆంధ్ర దోపిడీ అడ్డుకొని తెలంగాణ పొలాలకు నీళ్లు పారియ్యి ముఖ్యమంత్రి అంటే, అక్రమ ప్రాజెక్టును ఆపవయ్యా రేవంత్ రెడ్డి అంటే అది చేతగాక అడ్డు అదుపు లేకుండా అబద్దాల ప్రవాహాన్ని ముఖ్యమంత్రి పారించారు.

అసలు విషయం మాట్లాడమంటే మొత్తం విషయాన్ని పక్క తోవ పట్టించారు.

రాజకీయ వేదికగా మార్చకు, బనకచర్ల ఆపాలి అని మా ఇంటి రవిచంద్ర గారు అంటే అబద్ధాలకు వేదికగా మార్చారు.

రేవంత్ రెడ్డి కుసంస్కారి. వదులుబోతు. ఉద్యమాల నుంచి మేము వచ్చినం. నీలాగా అడ్డమైన తొక్కులు తొక్కుతూ రాలేదు

దేవాదుల కూడా గోదావరి బేసిన్ కదా అని కొత్తగా అడుగుతున్నాడు.

బనకచర్ల ఏ బేసిన్ లో ఉంది అంటడు.

బూతులు తెలుసుకున్నంత సులువు కాదు బేసిన్ ల గురించి తెలుసుకోవడం.

అజ్ఞానం బయట పెట్టుకుని రాష్ట్ర ముందు పరువు తీసుకుని నిన్ను నువ్వు.

ఆయన సలహాదారుడు ఆదిత్యా దాస్ బనకచర్ల ప్రకాశం జిల్లాలో ఉంది అంటాడు. అది ఉన్నది నంద్యాల జిల్లాల్లో.

ముఖ్యమంత్రి అట్లంటే ఆయన సలహాదారుడు అంతకంటే గొప్ప ఘనుడుగా ఉన్నాడు.

మాట్లాడితే నల్లమల్ల బిడ్డ అంటాడు. తొక్కుకుంటా వచ్చిన అంటడు.

నల్లమల్ల తెలంగాణ కిందికి వస్తదా ఆంధ్ర కిందికి వస్తదా అంటాడు

నల్లమల్ల బిడ్డ కాదు వెకిలి మాటలే వెర్రిబిడ్డ రేవంత్ రెడ్డి.

రేవంత్ రెడ్డిలో విషయం తక్కువ విషం ఎక్కువ.

బనకచర్ల విషయంలో మొద్దునిద్ర లేపింది బిఆర్ఎస్ పార్టీ.

నేను రెండు సార్లు ప్రెస్ మీట్ పెట్టి వాయిస్తే పాత డేట్లు వేసి ఉత్తరాలు విడుదల చేశారు.

రాష్ట్ర ప్రయోజనాలు కాపాడకుండా రాజకీయ వేదికగా మార్చిండు.

బనకచర్ల ను ఆపడానికి ప్రయత్నం చేయలేదు బనకచర్లను గ్రీన్ సిగ్నల్ ఇచ్చావు.

గోదావరిలో వెయ్యి, కృష్ణాలో 500 టిఎంసీలు ఇచ్చి ఎంతైనా తీసుకుపో అంటాడు.

మీ అయ్యా జాగిరా. నువ్వేమైనా రాజువా. నువ్వు ఎలా చెబుతావు.

ఇది డెమొక్రటిక్ ప్రభుత్వం. స్టేట్ ఆఫ్ తెలంగాణ. హూ ఆర్ యు టెల్ లైక్ దట్.

మీ మూర?త్వం వల్ల రాష్ట్రం నష్టపోయే ప్రమాదం ముందు రేవంత్ రెడ్డి తెలియకపోతే తెలుసుకొని మాట్లాడు.

నిన్నటి ప్రెజెంటేషన్ లోనే సుబ్రమణ్య ప్రసాద్ స్పష్టంగా చెప్పాడు.

968 టీఎంసీలకు తెలంగాణలో ప్రాజెక్టుగా రూపకల్పన జరిగింది, అందులో 946 %ఖఎఎ జఔజ% హైడ్రాలజీ క్లియరెన్స్ ఇచ్చింది అని చెప్పిండు.

చంద్రబాబును అడుక్కునే బుద్ధి పోతలేదు. చంద్రబాబు దయా దక్షిణాల మీద బతికే బుద్ధి పోతలేదు.

చంద్రబాబు ఇచ్చేది ఏంది వెయ్యి టీఎంసీలు. తెలంగాణ రాష్ట్రానికి ఆల్రెడీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోనే 968 టీఎంసీలు కేటాయిస్తూ జీవోలు ఇచ్చారు కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ 968 లో 946 టీఎంసీలకు అన్ని అనుమతులు సాధించాము.

చంద్రబాబు ఎవడు ఇచ్చేది? మనకు అనుమతులు వచ్చాక.

అంటే బనకచర్ల కట్టుకో అనే అర్థం. గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నవా.

సోయి ఉంది మాట్లాడుతున్నావా లేదా?

కేసీఆర్ గారు జల శక్తిమంత్రికి రాసిన లేఖలో.. గోదావరిలో 968 %ఃవీజ% మాకు కేటాయించారు, 3000 %ఃవీజ% నీళ్లు సముద్రంలో కలుస్తున్నాయి అందులో 1950 %ఎఎ% మాకు కావాలి అని పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డి మాత్రం వేయి ఇచ్చి మొత్తం తీసుకో అంటున్నాడు.

కెసిఆర్ గారు 968 మరియు 1950 మా లెక్క అంటున్నాడు.

ఎవరు ఏపీకి దాసోహం అవుతున్నారు. రేవంత్ రెడ్డి ఈ రికార్డు తెప్పించి చూసుకో.

కృష్ణ విషయంలోనూ అదే అజ్ఞానం. ఆ జిల్లాలో పుట్టి కృష్ణ నదిపై అవగాహన లేకపోవడం దారుణం.

ముఖ్యమంత్రి పక్కన పెట్టు జడ్పిటిసి ఎమ్మెల్యేగా చేసినావు కదా.

అందులో కూడా 500 టిఎంసి ఇచ్చి మొత్తం నీళ్లు తీసుకో అంటడు.

రేవంత్ రెడ్డి చేసిన ద్రోహానికి ఉరి తీసిన తప్పులేదు.

కెసిఆర్ గారు తెలంగాణ కోసం, నీళ్ల కోసం ఎంతో పోరాటం చేశారు.

కెసిఆర్ పాదయాత్ర తర్వాత అప్పటి దిగివచ్చి ఎడమ కాలువ లిఫ్టులు కూడా కుడి కాలువలే ప్రభుత్వమే మెయింటైన్ చేస్తున్నది.

అది పోరాడి సాధించిన వ్యక్తి కేసీఆర్.

అణువణువు క్షణక్షణం నీళ్ల కోసం తపించిన వ్యక్తి కేసీఆర్.

750 టీఎంసీల నీళ్ళు రావాలని బ్రిడ్జెస్ కుమార్ ట్రిబ్యునల్ ముందు రాష్ట్రం తరపున వాదించాం.

సెక్షన్ 3 కోసం పోరాడిండు కేసీఆర్.

కృష్ణాలో తాత్కాలిక ఒప్పందం ప్రకారం మనకు 299 టీఎంసీలే వచ్చాయి.

అది ఈ కాంగ్రెస్ దరిద్రం వలనే. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో ప్రాజెక్టులు కట్టకపోవడం వల్ల నీటి కేటాయింపులు చేయకపోవడం వల్ల నిర్ణయం జరిగింది.

ఆ పాపం కాంగ్రెస్దే.

న్యాయమైన వాటా కోసం సుప్రీం వెళ్ళారు.

763 %ఎఎ% నీళ్ళు రావాలని విధించాలని లాయర్లకు సూచించారు.

పోలవరం ద్వారా మళ్ళించే 80 %ఎఎ% లో 45 రావాలని కూడా చేర్చారు.

దాని ప్రకారం 75% డిపెండబిలిటీ కింద 555 %ఎఎ%, 65 డిపెండబులిటీ కింద 43 %ఎఎ , ఖజవత్ఖుస్త్రవ% కింద 120 %ఎఎ%, వాటర్ డైవర్షన్ కింద 45 టీఎంసీ అన్ని కలిపి 763 టీఎంసీలు కృష్ణా బేసిన్లో తెలంగాణకు రావాలని ట్రిబ్యునల్ ముందు అఫిడవిట్ ఫైల్ చేసింది.

మీరు చెబుతున్నది ట్రిబ్యునల్ ను ఎఫెక్ట్ చేయదా? 500 చాలు అని ఎలా అంటావు. మన వాదనకు విలువ ఉంటదా?

బేసిక్ నాలెడ్జ్ లేకుండా ఎందుకు మాట్లాడుతున్నావు.

గోదావరి కృష్ణా జలాలు మీ అయ్య సొమ్ము. నువ్వు తెలంగాణకు కాపలాదారుడు మాత్రమే.

రాష్ట్ర హక్కులను చంద్రబాబు కు రాసిస్తా ఆంధ్ర ప్రదేశ్కు రాసిస్తా అంటే రాష్ట్ర ప్రజలు ఊరుకోరు.

ఎవరు చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తుతున్నారు. ఎవరు చంద్రబాబుకు దాసోహం అంటున్నారు.

తప్పుడు సమాచారం ఇస్తే జైల్లో వేస్తామని హెచ్చరికలు పొందిన వ్యక్తి ఈరోజు రేవంత్ రెడ్డికి సలహాదారుడు.

తెలంగాణ ప్రయోజనాలు దెబ్బకొడుతూ ఏపీకి వత్తాసు పలుకుతూ.. ఏపీ అక్రమ ప్రాజెక్టులను కాపాడే ప్రయత్నం చేస్తే జైల్లో వేస్తామని కోర్టు బెదిరించింది.

భగవంతుడికి భక్తుడికి అనుసంధానం అంబికా దర్బార్ బత్తి అంటున్నాడు రేవంత్.

ఈరోజు చంద్రబాబు అనే భగవంతుడికి రేవంత్ అనే భక్తుడికి మధ్య ఉన్న అంబికా దర్బార్ బత్తి ఈ ఆదిత్యనాథ్.

3000 టీఎంసీ అనే బ్రహ్మ పదార్థం కేసీఆర్ కనిపెట్టిండు అంటడు.

గోదావరి నుండి ఎన్ని నీళ్లు సముద్రంలో కలుస్తాయని 60 ఏళ్ల లెక్కలు %ఓఓఓ% చెప్పింది.

దాని ప్రకారం ప్రతి ఏటా కనీసం 3000 %ఎఎ% సముద్రములో కలుస్తున్నాయి.

ఇదే విషయాన్ని కేసీఆర్ గారు అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ లో చెప్పారు.

దీనికి కూడా రేవంత్ రెడ్డి వక్రీకరించారు. బనకచర్లనే ముచ్చట ఇక్కడ లేదు.

తన తప్పును కప్పిపుచ్చుకునేందుకు పది అబద్దాలు మాట్లాడడం రేవంత్ రెడ్డి అలవాటు.

నిన్న రేవంత్ రెడ్డి అపెక్స్ కౌన్సిల్లో చదివిన దాన్ని నేను కూడా చదువుతాను.

బనకచర్లకు నీళ్లు తీసుకువెళ్లాలని అందులో ఎక్కడా లేదు.

కృష్ణా నదిలో రెండు రాష్ట్రాలకు నీటి వినియోగం 1000 టీఎంసీలకు మించడం లేదు. ప్రతి సంవత్సరం 3000 టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని సెంట్రల్ వాటర్ కమిషన్ చెప్తుంది ఈ నీటిని రెండు రాష్ట్రాలు ఎలా ఉపయోగించుకోవాలి అనే అంశంపై ఇద్దరు కూర్చొని మాట్లాడుకోవాలని రెండు రాష్ట్రాలకు లాభం చేకూరే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని కేసిఆర్ గారు సూచించారు.

అదే పేజీలో చెప్పిన ఇంకో అంశాన్ని మాత్రం కావాలని చదవలేదు.

చాలా స్పష్టంగా గోదావరి కృష్ణ నదుల అనుసంధాన విషయంలో తెలంగాణను సంప్రదించకుండా ఎట్టి పరిస్థితుల్లో ముందుకు పోకూడదని ఒకవేళ వెళ్తే తెలంగాణ అందుకు అంగీకరించదు అని చెప్పారు.

దీని మాత్రం దాచి పెట్టిండు. వేయి ఇచ్చ ఎన్నైనా పట్టుకోపో అంటున్నాడు.

తెలంగాణ ఉద్యమం జరిగిందే నీళ్ల గురించి. ఎంతోమంది ఆత్మబలి దానాలు చేసుకున్నారు. నువ్వు ఉద్యమం చేయలేదు కాబట్టి నీకు తెలియదు.

అడ్డదారిలో పార్టీలు మార్చుకుంటూ అధికారంలోకి వచ్చావు తప్ప ఉద్యమం చేయలేదు

అపెక్స్ కౌన్సిల్ మీటింగ్లో కేసీఆర్ ఎన్నడూ అగ్రి చేయలేదు అసలు బనకచర్ల అనే చర్చ లేదు.

జగన్తో ఏమి మాట్లాడామో ఎజెండా ఉంటే బయట పెట్టు. రెండు రాష్ట్రాలకు నది జిలాల గురించి కేసీఆర్ గారు మాట్లాడారు. వాస్తవానికి ఆ ప్రస్తావన ముందుకు పోలేదు. జగన్ అంగీకరించలేదు.

నది మార్గంగా నీళ్లు తేవాలని అప్పుడు అనుకున్నారు. దానివల్ల నాగార్జునసాగర్, శ్రీశైలం పరిధిలో నీళు వస్తాయి అని.

కానీ ఈరోజు వీళ్లు చేస్తున్నది నది మార్గంగా కాకుండా తెలంగాణ టచ్ కాకుండా 200 టీఎంసీలు తన్నుకు పోతున్నారు.

దీని ఆపాల్సిన బాధ్యత మన మీద లేదా?

తెలంగాణలో ఒక్క ప్రాజెక్టు కట్టలేదు అంటరు రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ 2004- 14 మధ్యలో ఆయకట్టు 6.64 లక్షల ఎకరాలు

%దీతీం% 2014- 23 మధ్యలో 48. 74 లక్షల ఎకరాలు.

గోదావరి మీద కెసిఆర్ గారూ అనేక ప్రాజెక్టులు కట్టారు.

సమ్మక్క సాగర్ సీతమ్మ సాగర్ ఇలా అన్ని ప్రాజెక్టులకు హైడ్రాలజీ క్లియరెన్స్ తెచ్చాం.

కల్వకుర్తి బీమా నెట్టెంపాడు కోయిల్ సాగర్ పూర్తిచేసి 6.50 లక్షలు ఎకరాలకు నీళ్లు ఇచ్చాము.

18 నెలల్లో ఒక్క ప్రాజెక్ట్ పూర్తి చేసావా, ఒక్క చెక్ డామ్ కట్టావా?

పెద్దవాగు కొట్టుకుపోయింది, %ూాదీజ% కూలింది. వట్టెం పంపు మునిగింది.

తమ్మిడిహట్టి వద్ద గ్రావిటీ తో నీళ్ళు వస్తాయి అంటడు.

రెండు లిఫ్టులు అవసరం. ప్లాన్ లోనే ఉంది. ఇంత అబద్ధం.

ముఖ్యమంత్రి హోదాలో ఎందుకు అబద్ధాలు మాట్లాడుతున్నావు.

ఆచితూచి మాట్లాడు మిస్టర్ రేవంత్ రెడ్డి.

నాడు 4000 కోట్లు ఎవరి జేబుల్లో పోయాయి అని నువ్వే అన్నావు, ఇప్పుడు ప్రాజెక్టులను పడావు పెట్టింది బిఆర్ఎస్ పార్టీ అంటున్నావు.

ప్రాజెక్టులు అప్పగించేది లేదు అని ఆనాడు తెగేసి చెప్పినం.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రాజెక్టు అప్పగించింది.

కెసిఆర్ ప్రశ్నిస్తే ప్రాజెక్టులు అప్పగించమని అసెంబ్లీలో చెప్పారు.

హరీష్ రావు కేసీఆర్ సంతకాలు పెట్టరు సెక్రటరీలు సంతకం పెట్టరు

66:34 రేషియోలో పదేళ్లు బి ఆర్ ఎస్ వాడుకున్నది.

కానీ కాంగ్రెస్ వచ్చాక తాత్కాలిక ఒప్పందం ప్రకారం కూడా వాడుకోలేదు.

కాంగ్రెస్ అధికారం లోకి రాగానే శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ పనులు ప్రారంభమయ్యాయి.

ఆపించాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డి మీద ఉంది.

దానిమీద ఎందుకు స్పందించవు.

%ూాదీజ% కూలి ఇన్ని రోజులు అవుతుంది %అఃయి% ఎందుకు రాదు. బిజెపి ఎందుకు పంపదు.

మేం ప్రశ్నిస్తే ఆనందం అంటున్నావ్ సిగ్గు లేదు నీకు క్షమాపణ చెప్పు.

మీ నిర్లక్ష్యం వల్ల ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు కుప్పకూలింది. నీటిపారుదుల శాఖ మంత్రిగా ఉత్తం రాజీనామా చేయి.

ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు భవితవ్యం ప్రశ్నార్థకమైంది.

ఇప్పటికి శవాలు కూడా బయటికి తేలేదు. తప్పు మీది కాదా?

ప్రొఫెసర్ జయశంకర్ గారు కేసీఆర్ గారు మేమందరం తెలంగాణ కోసం పోరాటం చేసినోళ్లం.

నీళ్ల మీద నదుల మీద ప్రజలకు అవగాహన కల్పించి సమాయత్తం చేసింది కేసీఆర్.

పోతిరెడ్డి ప్రాజెక్టును నిరసిస్తూ ఆరుగురు మంత్రులం రాజీనామా చేశాము.

## భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు

## సమీక్షా సమావేశం నిర్వహించిన కార్యనిర్వాహణాధికారి

శ్రీశైలం భక్తులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవలసిన ఆయా చర్యలపై చర్చించేందుకు కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కార్యాలయ భవనములోని సమావేశమందిరం నందు జరిగిన ఈ సమీక్షలో అన్నివిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ మరింత భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి విభాగం కూడా ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి కూడా ఇందుకు తనవంతు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా క్యూలైన్ నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. నడవలేని వారు, దివ్యాంగుల సౌకర్యార్థం విరాళాల కేంద్రం వద్ద మరిన్ని చక్రాల కుర్చీలను అందుబాటులో ఉంచాలన్నారు. దర్శనానికై చక్రాల కుర్చీ ఏర్పాట్లను పొందాలనుకునేవారు ఆన్లైన్ కూడా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఐ.టి.విభాగాన్ని ఆదేశించారు. ఇప్పటికే క్యూ కాంప్లెక్సు నందు బేబి ఫీడింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, సదరు సదుపాయాన్ని భక్తులు వినియోగించుకునే విధంగా భక్తులలో అవగాహన కలిగించాలన్నారు. క్యూకాంప్లెక్సు సిబ్బంది ఈ విషయమై తగు శ్రద్ధను కనబర్చాలన్నారు.క్యూకాంప్లెక్సులో వేచివున్న భక్తులకు కాలాతీతం కాకుండా నిరంతరం అల్పాహారం, మంచినీటిని అందిస్తుండాలన్నారు. క్యూకాంప్లెక్సు మరియు క్యూలైన్ల వద్ద తగినంత స్థాయిలో శివసేవకులను, సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ విషయములో నిర్దిష్టమైన విధానాన్ని రూపొందించుకుని తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర సమయాలలో వినియోగించుకునేందుకు క్యూలైన్లలో ఏర్పాటు చేయబడిన అత్యవసర గేట్లు ( ఎమర్జెన్సీ గేట్లు) సజావుగా పనిచేసే విధంగా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలన్నారు. క్యూకాంప్లెక్సులోని మరియు క్యూలైన్లలోని మంచినీటి కుళాయిలు మరియు వాష్ బేషన్లు అన్ని కూడా వినియోగానికి అందుబాటులో ఉండాలన్నారు. అన్ని వాటర్ పాయింట్లకు కూడా నిరంతరం నీటిసరఫరా ఉండాలన్నారు. క్యూకాంప్లెక్సులోని అన్ని శౌచాలయాలలో శుభ్రత నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు వీటిని శుభ్రపరిచేవిధంగా అధికారులు పర్యవేక్షిస్తుండాలన్నారు. అదేవిధంగా అన్నప్రసాదాల వితరణ కూడా నిర్దిష్టమైన పద్ధతిలో ఉండాలన్నారు. అన్నప్రసాదాలలోని వంటకాలన్నీ రుచికరంగా ఉండేటట్లుగా అధికారులు జాగ్రత్త వహించాలన్నారు. అన్నప్రసాదవితరణకు సంబంధించి సమయపాలనను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఉదయం వేళలో అన్నప్రసాదాలను, సాయంకాలం అల్పాహారాన్ని ఎటువంటి కాలతీతం కాకుండా భక్తులకు అందజేస్తుండాలన్నారు.ముఖ్యంగా అన్నప్రసాదవితరణ హాలులో కూడా అన్నప్రసాదాల వడ్డన సజావుగా జరిగేటట్లుగా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలన్నారు. ప్రతి హాలును కూడా ప్రత్యేకంగా సిబ్బంది ఒకరు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు.అన్నప్రసాదవితరణలో కూడా శివసేవకుల సేవలను విరివిగా వినియోగించుకోవాలన్నారు. సిబ్బంది అందరు కూడా భక్తులతో మర్యాదగా మెలగాలన్నారు.ఈ విషయమై శివసేవలకు కూడా అవగాహన కల్పించాలన్నారు.

## వాకథాన్ లో పాల్గొన్న పలువురు మంత్రులు

విశాఖపట్నం దేశ ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష మేరకు ఈ నెల 21న విశాఖ వేదికగా నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలో ప్రజలంతా స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని, సాగరతీరంలో సరికొత్త రికార్డు సృష్టించేందుకు సహకరించాలని రాష్ట్ర మంత్రులు డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, సత్యకుమార్ యాదవ్, సవిత పిలుపునిచ్చారు. ఆయుష్ శాఖ, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఏయూ కన్వెన్షన్ హాలు నుంచి విశ్వప్రియ ఫంక్షన్ హాలు వరకు నిర్వహించిన వాక్ థాన్ ర్యాలీలో మంత్రులు పాల్గొన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. 2 కోట్ల మందికి రిజిస్ట్రేషన్ చేయించాలని లక్షించగా అతి కొద్దికాలంలోనే లక్ష్యాన్ని చేరుకున్నామని, యోగా ప్రజలకు అతి చేరువైందని చెప్పడానికి ఇదే నిదర్శమన్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం బాగుంటుందని, ప్రతి రోజూ ఒక గంట యోగా చేయాలని సత్యకుమార్ యాదవ్ సూచించారు.యోగా వేడుకల సన్నాహాలు, విస్తృత ప్రచారంలో భాగంగా ఆయుష్ శాఖ, యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన వాక్ థాన్ ఉత్సాహంగా సాగింది. ఏయూ కన్వెన్షన్ హాలు నుంచి విశ్వప్రియ ఫంక్షన్ హాలు వరకు సాగిన వాక్ థాన్ లో మంత్రులు, రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, యోగా అసోషియేషన్ ప్రతినిధులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం వారంతా విశ్వప్రియ ఫంక్షన్ హాలు ముందు భాగంలో ఉన్న యోగాంధ్ర వేదికలో యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో భాగంగా మంత్రులు, అధికారుల చేతుల మీదుగా యోగా అభ్యసకులకు టీషర్టులు పంపిణీ చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

## లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శాంబాబు

పత్తికొండ/తుగ్గలి: నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శ్యాంబాబు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం రోజున పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 28 మంది లబ్ధిదారులకు గాను 24 లక్షల 19వేల రూపాయల విలువ గల చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఈ శ్యాంబాబు మాట్లాడుతూ ప్రజలకు తెలుగుదేశం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు. పత్తికొండ నియోజకవర్గం నందు ఏడాది పాలనలో 98 లక్షల 50 వేల రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం లబ్ధిదారుల అందజేసినట్లు ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి పేద ప్రజల కుటుంబంలో పెద్ద కొడుకుల నిలుస్తూ వారికి ఆర్థికంగా భరోసానిస్తున్నాడని ఆయన తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నైపుణ్యతతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతూ, ప్రజలకు సంక్షేమ పాలనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిస్తున్నాడని ఆయన తెలియజేశారు.ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ప్రభుత్వం ఒక్కొక్కటి నెరవేరుస్తుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట రాముడు,రాతన మనోహర్ చౌదరి, తుగ్గలి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒకే కారు, రెండు ప్రమాదాలు, ఇద్దరు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు.

### వేములవాడ అర్బన్ మండలంలో కారు బీభత్సం.
### వివాహమై నెలరోజులు కాకముందే దుర్మరణం చెందిన యువకుడు.
### సిమెంట్ బ్రిక్స్ లో పనిచేసే యువకుడు మృతి.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఒక కారు( టి ఎస్ 08 జి జె 8526 )బుధవారం రాత్రి బీభత్సం సృష్టించింది. వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం, ఆరేపల్లి ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనాలను కారు ఢీకొంటూ వెళ్లడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వారిని కరీంనగర్ ఏరియా ఆసుపత్రికి తరలించినారు. అయితే మృతులలో ఒకరు వేములవాడ పట్టణం సుబ్రహ్మణ్య నగర్ కు చెందిన మల్యాల పండరినాథ్ అనే యువకుడు గత నెల 23వ తేదీన వివాహం చేసుకొని, బుధవారం రాత్రి జరిగిన కారు ప్రమాదం లో దుర్మరణం చెందడంతో వారి కుటుంబంలో ప్రమాదం తీరని శోకం మిగిల్చింది. అయితే మరో వ్యక్తి రుద్రవరంలోని సిమెంట్ బ్రిక్స్ లో పనిచేసే ఆంధ్ర ప్రాంతానికి చెందిన దర్శి అనే వ్యక్తి ఈ ప్రమాదంలో





మృతి చెందినట్లు రుద్రవరం గ్రామస్తులు తెలిపారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో వారిని అంబులెన్స్ లో హుటాహుటిన కరీంనగర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సంఘటనను పోలీసులు సీరియస్ గా తీసుకొని, కేసు నమోదు చేసుకొని, విచారణ ప్రారంభించారు.

# భూముల సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం ఒకటే మార్గం

### మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి ఎమ్మార్వో సిహెచ్ సుధాకర్




**ఇల్లందు ప్రతినిధి జూన్ 19 (ప్రజాబలం)** ఇల్లందు నియోజక వర్గం తెలంగాణలోని భూముల సమస్యల పరిష్కారం కొరకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని గుర్తించి సులభంగా పరిష్కరించే విధానానికి నాంది పలుకుతూ తెలంగాణ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, ఈ చట్టమైన అనేక ప్రయోజనాలు ఉన్నాయని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు భూభారతి చట్టంపై అవగాహన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కామేపల్లి ఎమ్మార్వో సిహెచ్ సుధాకర్ అధ్యక్షతన కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో గురువారం నాడు అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో పాల్గొన్న డిసిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ అనేక అంశాలు ప్రస్తావించారు గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి చట్టం లోప భూయిష్టంగా ఉందని, దీనివల్ల రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, రైతుల ప్రయోజనాలు కాపాడటానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలోరెవెన్యూ, చట్టాన్ని అన్ని అంశాలను పరిశీలించి తీసుకువచ్చిందని, ఈ చట్టాన్ని ప్రతి ఒక్కరి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు, అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న గ్రామకంఠం సమస్యలు, పెండింగ్లో ఉన్న సాదా బైనామాల సమస్యలు పరిష్కరించి క్రమబద్ధీకరించటం, ప్రతి వ్యక్తికి ఆధార్ నెంబర్ లాగా వారి భూమికి కూడా భూదార్ నెంబర్ కేటాయిస్తారని, కొత్తగా పాస్ బుక్కులు జారీ చేస్తారని, ప్రతి సర్వే నెంబర్ కు గూగుల్ మ్యాప్ ద్వారా టాగింగ్ చేసి భూమి సరిహద్దులను కూడా నిర్ణయించే అవకాశం ఉంటుందని, దీనివలన భూమి ఆక్రమించ బడడం గాని, తప్పుడు రిజిస్ట్రేషన్ చేయడా నికి కూడా ఎలాంటి అవకాశం ఉండదని భూ సమస్య పరిష్కారాలు కోర్టులకు వెళ్లకుండా ఎమ్మార్వో ఆర్డీవో కలెక్టర్ స్థాయిలలో 60 రోజులలో పరిష్కారం అయ్యే అవకాశం ఉందని, చట్టం పారదర్శకంగా ఉంటుందని




వివరించారు .ఈ కార్యక్రమం లో ఆర్ ఐ. సక్రు, కొండాయిగూడెం పీఏసీఎస్ కార్యదర్శి ముత్తయ్య, కామేపల్లి కార్యదర్శి నాగయ్య, బానోతు నరసింహ నాయక్, కొండాయి గూడెం మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు శీలం పుల్లయ్య, గుగులోత్ రవి ధనియాకుల హనుమంతరావు కొమ్మినేని శ్రీను, అంబడిపూడి సత్యనారాయణ, ముత్యాల వెంకటేశ్వర్లు, పల్లె ఉపేందర్ తిరుమల కొండ బాబు రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి రోజు యోగా సాధనతో ఆరోగ్యం

### యోగా శిక్షకులు శ్రీనివాస్, స్వప్న
### ఐడీఓసీలో దశాబ్ది ఉత్సవాలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ – 19 (ప్రజాబలం ప్రతినిధి)** నిత్యం యోగా సాధనతో ఆరోగ్యంగా ఉంటారని ఆయుష్ యునాని డిస్పెన్సరీ యోగా శిక్షకులు బీ శ్రీనివాస్ టీ స్వప్నపేర్కొన్నారు. అంతర్జాతీయ యోగ దశాబ్ది ఉత్సవాలు కార్యక్రమంలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం ఉదయం కామన్ యోగా ప్రోటోకాల్ పై జిల్లా అధికారులు, సిబ్బందికి ఆయుష్ యునాని డిస్పెన్సరీ యోగా శిక్షకులు బి శ్రీనివాస్ టి స్వప్న యోగ ఆసనాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యోగా ఆసనాలు, ప్రాణాయామం ముద్రలు ధ్యానము తదితర అంశాలపై వివరిస్తూ..చేయించారుప్రతి రోజు యోగా చేయడం వలన కలిగే లాభాలు, ఆరోగ్యం ఆనందం ఎలా పొందవచ్చు వంటి వివరాలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు , సిబ్బంది, కలెక్టరేట్ కార్యాలయ ఏవో రామ్ రెడ్డి, ఆయుష్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ శశి ప్రభ, డాక్టర్ సౌమిని, డాక్టర్ శ్వేత, డాక్టర్ స్వరూప ,డాక్టర్ కళ్యాణి, డీపీఎం తిరుపతి ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20వ తేదీ వరకు రైతు భరోసా కొరకు దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా వ్యవసాయ అధికారి కల్పన



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 19 :** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన రైతుభరోసా పథకం కొరకు అర్హులైన రైతుల నుండి ఈ నెల 20వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా,వానాకాలం -2025 కొరకు జూన్ 5, 2025 నాటికి నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు ఈ వానాకాలం రైతు భరోసాలో నమోదు చేసుకునేందుకు అర్హులు అని, గత సంవత్సరం దరఖాస్తు చేసుకోని రైతులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇందు కొరకు దరఖాస్తు ఫారం,పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా పుస్తకం నకలు ప్రతులతో ఆయా గ్రామాలకు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులను రైతు వేదికలో సంప్రదించి ఈ నెల 20వ తేదీలోగా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని తెలిపారు.జిల్లాలోని 18 మండలాలలోని 419 గ్రామాలలో 1 లక్షా 71 వేల 307 మంది రైతులకు 205 కోట్ల రూపాయల రైతు భరోసా అందించవలసి ఉండగా 1 లక్షా 44 వేల 425 మంది రైతులకు సంబంధించిన 165 కోట్ల 69 లక్షల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు పంపించడం జరిగిందని, 1 లక్షా 27 వేల 469 మంది రైతుల ఖాతాలలో 114 కోట్ల 75 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు.అర్హత గల రైతులు ఈ నెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రైతుభరోసా పథకం ఫలాలు పొందాలని తెలిపారు.

# సహాయ ఉపకరణాల దరఖాస్తు గడువు పొడిగింపు

### జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 19 :** అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు కొరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువును ఈ నెల 18వ తేదీ నుండి 27వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని జిల్లా మహిళ-శిశు,దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వం దివ్యాంగులు,వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ, తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ద్వారా జిల్లాలోని ప్రతి దివ్యాంగుడికి సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాకు 45 రెట్రోఫిట్మెంట్ స్కూటీలు,14 బ్యాటరీ వీల్ చైర్స్, 18 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళు ,1బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 5 హైబ్రిడ్ వీల్ చైర్లు,14 ల్యాప్ టాప్స్ (డిగ్రీ విద్యార్థులకు),7ల్యాప్టాప్స్ (ఉన్నత సాంకేతిక విద్య),22 టాబ్స్,25జి స్మార్ట్ ఫోన్,11చేతి కర్రలు,3 వీల్ చైర్లు,1చెవిటి మిషన్,6 ట్రై సైకిల్లు, 6 వీల్ చైర్స్,23 క్రచెస్,2 చెవిటి మిషన్లు, 23 వాకింగ్ స్టిక్స్,11స్మార్ట్ కేన్స్, 11 ఎం.సి.ఆర్.చెప్పల్ మంజూరయ్యాయని తెలిపారు. అర్హత కలిగిన వికలాంగులు ఆన్లైన్లో https://tgobmms.cgg gov.in లో ఈ నెల 27వ తేదీలోగా పూర్తి వివరాలతో జాగ్రత్తగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు హెల్ప్ లైన్ నం.155326 లో సంప్రదించాలని, అర్హత గల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూన్ 19 :** మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మనసిపాలిటీలో స్థానిక విశ్రాంతి భవనంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించిన లక్షెట్టిపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...ప్రజల కోసం తమ జీవితాలను అంకితం చేసిన కుటుంబం అంటే గాంధీ కుటుంబం అని,ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజల శ్రేయస్సు కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అలాంటి మా నాయకుడు లోకసభ కాంగ్రెస్ పార్టీ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు అని,రాహుల్ గాంధీ కాశీ నుండి కన్యాకుమారి భారత్ జోడో యాత్ర నిర్వహించిన నాయకుడు రాహుల్ గాంధీ గారే అని,మా నియోజకవర్గంలో నుండి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆదేశానుసారం ప్రతి కార్యకర్త కూడా జోడో యాత్ర లో పాల్గొని వారికి మద్దతగా నిలిచాము అని,రాహుల్ గాంధీ ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని రాబోవు రోజులలో భారత దేశ ప్రధాని కూడా అవుతారని ధీమా వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజల కోసం నిరంతరం పోరాడే నాయకులు మా రాహుల్ గాంధీ అని తెలిపారు.ఈ కార్యక్రమంలలో నాయకులు అంతా కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్,జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్,మాజీ ఎంపిటీసీ వెంకట్ స్వామి గౌడ్,గుత్తికొండ శ్రీధర్,నవాబ్,అమీర్, హాజీ,రాజు,రవీందర్,గోపతి రమేష్,బుద్దె దేవా,రాకేష్, లచ్చన్న,కిషన్,కాంగ్రెస్ నాయకులు తదితరులు వివిధ వార్డ్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళలకు చీరల పంపిణీ, అనంతరం అన్నార్తులకు పేదలకు అన్నదానం.

### దాతల సహకారంతో 1519 రోజులుగా అన్నదాన కార్యక్రమం.

### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1519 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్థులకు అన్నదాన కార్యక్రమం, పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నేటి అన్నదాతలుగా బీరెల్లి నిఖిత - శ్రీకాంత్ రెడ్డి పెళ్లిరోజు సందర్భంగా, ఇది అక్క బావ హేయ్ రెడ్డి శ్రీలత- విజయసింహారెడ్డి దంపతులు, అక్కన్న పెళ్లి పోచయ్య వర్ధంతి సందర్భంగా అక్కనపల్లి పరుశురాం - మౌలిక దంపతులు, మరి శాశ్వత దాతలు ఉన్నారని ట్రస్టు నిర్వాహకులు తెలిపా రు.

అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, మహ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్, పొలాస రాజేందర్, తోటరాజు, అక్కనపల్లి పరశురాం, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ బండి సంజయ్ నిధులతో హనుమాజీపేట ప్రభుత్వ పాఠశాలలో హైమాస్ లైట్ ఏర్పాట్లు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామ ప్రభుత్వ పాఠశాలలో కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిధులతో హైమాస్ లైట్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తోడ్పాటు అందించిన కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు, రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ లకు గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల అభ్యున్నతికి, రాత్రిపూట సురక్షిత వాతావరణం కోసం హైమాస్ లైట్ ఏర్పాటు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ అభివృద్ధి కార్యక్రమానికి పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి అనుమాజిపేట గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ బిజెపి అధ్యక్షులు పల్లికొండ నారాయణ, ఆడెపు విజయ్, నరేష్, మధు, మనోజ్ పాల్గొన్నరు.

# వేములవాడ పట్టణంలో జనశక్తి అగ్ర నేతల ఇల్లు కూల్చివేత.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** ప్రసిద్ధ శైవ క్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కొలువై ఉన్న వేములవాడ పట్టణంలో రాజన్న ఆలయం నుండి తిప్పాపూర్ మూల వాగు బ్రిడ్జి వరకు 80 ఫీట్ల వెడల్పుతో ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న భవనాలను ప్రభుత్వ అధికారులు గత ఐదు రోజులుగా కూల్చివేయడం జరుగుతున్నది. అందులో భాగంగా వేములవాడ పట్టణానికి చెందిన సిపిఐ ఎంఎల్,( జనశక్తి) అగ్ర నాయకులైన కూర రాజన్న, కూర దేవేందర్,ఏ అమర్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్కలకు చెందిన పాత ఇంటిని రోడ్డు వెడల్పు లో భాగంగా అధికారులు కూల్చివేయడం జరిగింది. కోర్టు స్టే ఉన్న భవనాలను ప్రభుత్వ అధికారులు కూల్చివేయడం లేదు.

# డాక్టర్ చెన్నాడి రవీందర్రావు అస్తమయం.

### అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ మృతి.

### గురువారం బోయినపల్లి మండలం కొరెంలో అంత్యక్రియలు.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి, ( ప్రజాబలం ),** సీనియర్ జనరల్ సర్జన్, కరీంనగర్ లోని ప్రతిమ ఆస్పత్రి డి ఎం ఈ డాక్టర్ చెన్నాడి రవీందర్రావు కన్నుమూశా రు. అనారోగ్యంతో హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సీనియర్ జనరల్ సర్జన్ గా పనిచేస్తున్న ఆయన, పేద ప్రజలకు ఉచితంగా చికిత్స అందిస్తూ వారి మన్ననలు పొందారు. ఆయన మృతికి హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ సంతాపం ప్రకటించారు. 1975 సంవత్సరంలో భారత దేశంలో ఎమర్జెన్సీ విధించిన సమయంలో తనతో పాటు చాలామంది మీసా చట్టం కింద చంచల్ గూడ జైల్లో నిర్బంధించినప్పుడు డాక్టర్ చెన్నాడి రవీందర్రావు జైలు డాక్టర్ గా సేవలందించారని బండారు దత్తాత్రేయ గుర్తు చేశారు. ఆయన మృతికి కరీంనగర్ లోని సీనియర్ వైద్యులు ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ యనమల్ల నరేష్ తో పాటు ప్రతిమ, చల్మెడ ఆస్పత్రుల వైద్యులు తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. ఆయన అంత్యక్రియలను సొంత గ్రామమైన రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కోరెం గ్రామంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# భారతదేశ అభివృద్ధి నరేంద్ర మోడీ తోనే సాధ్యం.

### వేములవాడ రూరల్ బిజెపి అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోనేది భారత దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని బిజెపి వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ అన్నారు. వేములవాడ మండల కేంద్రంలో పత్రిక సమావేశంలో గురువారం ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారం చేపట్టి 11 సంవత్సరాల లో నరేంద్ర మోడీ సారద్యంలో భారతదేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తూ ప్రపంచ ఆర్థిక శక్తిలో భారతదేశంలో నాలుగో స్థానంలో నిలిపిన ఘనత నరేంద్ర మోడీకి చెందుతుంది అన్నారు. భద్రత రంగంలో భారతదేశాన్ని అత్యంత ప్రతిష్టంగా మార్చారన్నారు.



దేశంలో కోట్లాది ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని ప్రారంభించి దేశంలోని ఇల్లు లేని నిరుపేదలకు పక్కా ఇల్లు కట్టించి ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చెందుతుంది అన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్, ఫసల్ బీమా యోజన, కిసాన్ క్రెడిట్ కార్డు వంటి అనేక కార్యక్రమాలతో రైతు సంక్షేమ కోసం పాటుపడుతున్న ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీకి అత్యధిక స్థానాలు వచ్చే విధంగా పార్టీ కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు ఆది జలంధర్, నల్ల వెంకటరెడ్డి, ఆడెపు విజయ్, కల్లెడ నరేష్, లింగంపల్లి రాజు, చొప్పరి కరుణాకర్, గంగుల ప్రసాద్, కుమారస్వామి, బిజెపి నాయకులు గోపు ప్రవీణ్, సుంకరి నరేందర్, లింగంపల్లి కుంటయ్య, తోట శేఖర్, మల్యాల రాజు, ఎల్లయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు వేములవాడలో ఘనంగా నిర్వహణ.

### ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లో భారత జాతీయ కాంగ్రెస్ అగ్ర నేత, లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీకి వేములవాడ రాజన్న ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, దేశంలోని అసమానతలు రూపు మాపుటకు ఆయన ప్రపంచంలో ఎవరు చేయలేని విధంగా పాదయాత్ర నిర్వహించారని పేర్కొన్నారు. కాశ్మీర్ నుండి



కన్యాకుమారి వరకు, ముంబై నుండి మేఘాలయ వరకు పాదయాత్ర చేస్తూ పేద ప్రజల జీవితాలను దగ్గరగా గమనించారని తెలిపారు. రాహుల్ గాంధీ గత శాసనసభ ఎన్నికల నాటికి వేములవాడ నియోజకవర్గాన్ని రెండుసార్లు సందర్శించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మేడిపల్లి మండల కేంద్రంలో రోడ్ షో, వేములవాడ పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి, నా గెలుపు కోసం, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం కోసం ప్రజలను చైతన్యపరిచారని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆశీస్సులతోనే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నాం అన్నారు. దేశంలోని కుల అసమానతలు తొలగించడానికి రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని ఆయన ప్రకటించారని పేర్కొన్నారు. దానికి అనుగుణంగా తెలంగాణలో కుల గణన ప్రారంభించామని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో రాహుల్ నాయకత్వంలో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికర రాకేష్, కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, బింగి మహేష్, అరుణ్ తేజ చారి, కట్కూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి... ఎంపీడీవో విశ్వమోహన్

తుగ్గలి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 21 శనివారం రోజున ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొన్నాలని తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు.ఈ సందర్భంగా గురువారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తుగ్గలి మండలంలో ఎంపిక చేసిన కేంద్రాలలో ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని గల అన్ని గ్రామాల యందు గ్రామ సర్పంచ్,వార్డు మెంబర్ల అధ్యక్షతన యోగా ట్రైనర్ల ఆధ్వర్యంలో 6:45 యోగా కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎంపీడీవో తెలియజేశారు.కావున అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ ఉద్యోగులు,పుర ప్రముఖులు,పౌరులు,విద్యార్థులు తదితరులు పాల్గొని యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు.

# ఆటవీ అధికారులపై తిరగబడ్డ రైతులు

ఆసిఫాబాద్ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో అటవీశాఖ అధికారులు దౌర్జన్యం చేసారంటూ రైతులు తిరగబడ్డారు. ఈ నేపథ్యంలో కాగజ్ నగర్ మండలం అంకుశపూర్ గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. వ్యవసాయ పనులు చేసుకుంటున్న శంకర్ అనే రైతుకు చెందిన ట్రాక్టర్లను అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. రిజర్వు ఫారెస్టులో వ్యవసాయ పనులు చేయడంపై అటవీ శాఖ అధికారుల అభ్యంతరం వ్యక్తం చేసారు. రైతు శంకర్ కు మద్దతుగా వచ్చిన గ్రామస్తులకు, అటవీశాఖ అధికారులకు మధ్య వాగ్వాదం జరిగింది. తన భూమికి సంబంధించి రెవెన్యూ పట్టా ఉన్నప్పటికీ అటవీశాఖ అధికారులు అడ్డుకోవడం పై రైతు శంకర్ ఆగ్రహం వ్యక్తం చేసాడు. మేము 60 ఏండ్ల నుండి భూమి సాగు చేస్తున్నామని.. మాకు రైతు బంధు కూడా పడుతుందని అప్పుడు మమ్మల్ని ఎవరు ఆడుకోలేదని ఇప్పుడు ఎందుకు ఇలా చేస్తున్నారని రైతుల ఆవేదన

# త్వరలో రోడ్డు విస్తరణ పనుల సమస్య పరిష్కారానికి చర్యలు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి( జూన్ 19 ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా, ఆందోల్ నియోజకవర్గం చౌటకూర్, మండల పరిధిలో గల సుల్తాన్పూర్,161వ,జాతీయ రహదారి సంగారెడ్డి, నాందేడ్ అకోలా, రహదారిపై గల, మజీదును రోడ్డు విస్తరణకు, వక్ఫ్ బోర్డు ఈవో ఇబ్రహీం, మత పెద్దలతో, ఆర్డీవో పాండు, డిఎస్పి సత్తయ్య, ప్రత్యేకంగా సమావేశమై, రోడ్డు నిర్మాణానికై చర్చించారు, జాతీయ రహదారి పనులు పూర్తయి మూడేళ్లు గడుస్తున్న, సుల్తాన్పూర్ లోని మసీదు, సర్వీసు రోడ్డు విస్తరణలో కోల్పోయింది, రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్న తరుణంలో ప్రార్థన మందిరాన్ని తొలగించకుండా అడ్డుకోవడంతో, కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనులను అర్థాంతరంగా ఆపేశాడు, రోడ్డు అసంపూర్తిగా ఉండడంతో,తరచూ రోడ్డు ప్రమాదాలు,చోటు చేసుకుండడంతో, సమస్య పరిష్కారానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, పోలీసు, రెవెన్యూ, అధికారులు వక్ఫ్ బోర్డ్,అధికారులతో పలుమార్లు సమావేశమై సమీక్షించారు, సుల్తాన్పూర్ సమస్యతోపాటు, సుల్తాన్పూర్,శివంపేట, గ్రామాల మధ్య ఫ్లైఓవర్ వంతెనలను నిర్మించాలని, సూచించారు,మత ఘర్షణకు ఆస్కారం లేకుండా ఉండేలా, తమ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని, త్వరలో సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందని, ఆర్డీవో పాండు,పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు ఈవో, మీర్ మున్వర్ అలీ, తహసిల్దార్ సంధ్యారాణి, ఉప తహసిల్దార్ అనుదీప్, శ్రీనివాస్ గౌడ్, సర్వేయర్ ప్రభాకర్, జోగిపేట సిఐ, అనిల్ కుమార్, పుల్కల్ ఎస్సై,క్రాంతికుమార్ పాటీల్,వక్ఫ్ బోర్డు నాయబ్ తహసిల్దార్ అసిరాఖాన్, ఏరియా ఇన్స్పెక్టర్ సాబీర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు...

# పోసానిపేట రహదారిలో దుర్గంధం

### ఎక్కడిదో వ్యర్థం దారంతా దుర్గంధం
### రోడ్డు వెంట వ్యర్థాలను పారబోస్తున్న కొందరు
### ముక్కుపుటాలదిరే వాసనతో ప్రజలు అవస్థలు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూన్ 19 ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా, ఆందోల్ నియోజకవర్గం జోగిపేట మున్సిపాలిటీ పట్టణం నుండి, పోసానిపేట, గ్రామం వైపు వెళ్లే ప్రధాన రహదారి పక్కన వ్యర్థ పదర్థాలను, తీసుకొచ్చి వడివేయడంతో దుర్గంధం విడుదలతోంది, పరిసర ప్రజలే కాకుండా కొందరు వ్యాపారులు, చెత్త,చికెన్, చేపల, వ్యర్థాలను కూడా పడి వేస్తుండడంతో, ప్రజలు ఆ రహదారి వెంబడి ప్రయాణించాలంటే, అవస్థలు పడుతున్నారు, మున్సిపల్ సిబ్బంది ప్రతిరోజూ ఉదయం ఇంటింటికి చెత్తను స్వీకరిస్తున్న, జోగిపేట నుండి పోసానిపేటకు, వైపు వెళ్లే రహదారిలో చెత్త, వ్యర్థాలను వేయడం మాత్రం మానడం లేదు, వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశామని, ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రహదారి పక్కన వ్యర్థాలను వేయకుండా చర్యలు తీసుకోవాలని పోసానిపేట, గ్రామస్తులు, ఆ రహదారి వెంబడి ప్రయాణించే ప్రయాణికులు, జోగిపేట, మునిసిపల్ అధికారులను కోరుతున్నారు

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### - రాజ్యాంగ పరిరక్షకుడు రాహుల్ గాంధీ
### - హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జన్మదిన వేడుకలు.



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూన్ 19**దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ,ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఏఐసీసీ అగ్ర నాయకుడు,ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి,కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.అనంతరం వారు మాట్లాడుతూ భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా అందరికీ చేరువై అన్ని వర్గాల సమస్యలను తెలుసుకొని తెలంగాణలో కులగణన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని అన్నారు.రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ,మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, యువజన విభాగం,మహిళా అధ్యక్షురాలు,యువజన కాంగ్రెస్,ఎస్సీ ఎస్టీ మైనారిటీ సేవాదళ్ అనుబంధ సంఘాల అధ్యక్షులు,నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# ఆబాది జమ్మికుంటలో రెవెన్యూ సదస్సు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూన్ 19** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది రైతు వేదిక లో నిర్వహించిన రెవెన్యూ సదస్సు కు విశేష స్పందన లభించింది. రైతుల నుండి అత్యధికంగా 415 దరఖాస్తులు వివిధ భూ సమస్యలపై రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నల్ల వెంకట రెడ్డి, నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్లు గడ్డం శంకర్, సత్యనారాయణ ఎంపీఎస్ఓ, రమేష్ సర్వేయర్ మనోజ్ రావు ఇతర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న ఆలయానికి ఈవోగా ఐఏఎస్ అధికారిని నియమించాలి.

### ఇన్చార్జి ఈవోల వల్ల భక్తులకు ఇబ్బంది.
### బి ఆర్ ఎస్ సి నాయకుడు పోతు అనిల్ కుమార్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గురువారం రోజున వేములవాడ పట్టణంలో బి ఆర్ ఎస్ వి వేములవాడ నియోజకవర్గ నాయకుడు పోతు అనిల్ కుమార్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి పూర్తిస్థాయి ఈవో ఇప్పటివరకు లేకపోవడం ప్రభుత్వ అసమర్థగా భావిస్తున్నామని, ప్రతి సంవత్సరం 138 కోట్ల రూపాయల ఆదాయం వస్తున్న రాజన్న ఆలయానికి ఐఏఎస్ అధికారిని ఈవో గా నియమించాలని, ఇన్చార్జి ఇవల వల్ల ఆలయంలో పనిచేసే అధికారుల చేతివాటం ఎక్కువైందని, ఇప్పటికే లడ్డు తయారీ విభాగంలో జరిగిన అవినీతితో అధికారుల పనితీరు భక్తులకు అర్థమైందని, ఏటా కోడె మొక్కుల ద్వారా 28 కోట్ల రూపాయల ఆదాయం వస్తున్న రాజన్న గోశాలలో కోడెలు మృతి, రాజన్న భక్తులకు సరియైన దర్శన సదుపాయం లేకపోవడం, పి ఆర్ ఓ కార్యాలయ అధికారులు వీఐపీల కోసం పనిచేయడం ఇలాంటి వాటి వల్ల హిందువుల మనోభావాలు దెబ్బతింటున్నాయని రాజన్న ఆలయంలో ఇంతలా అవినీతి జరుగుతుంటే ప్రభుత్వం ఎందుకు సరియైన ఈవోను నియమించలేకపోతుందని వెంటనే ఆలయానికి ఐఏఎస్ అధికారిని నియమించి ఆలయ ప్రతిష్టను కాపాడాలని ఆయన కోరారు.

# కోడెలను నిత్యం పర్యవేక్షిస్తూ సంరక్షించాలి: జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి.

### గోశాలలకు ఎంపిక చేసిన సిబ్బందికి అవగాహన సదస్సు.

**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన రెండు గోశాలలలోని కోడెలను నూతనంగా ఎంపిక చేసిన సిబ్బంది వాటిని నిత్యం పర్యవేక్షిస్తూ సంరక్షించాలని జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి సూచించారు.



వేములవాడ లోని రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాల, ఆలయానికి సమీపంలోని కట్టకింద గోశాలలో పనిచేసేందుకు ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసి అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. వారిలోనుంచి పలువురిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పనాధికారి రాఘవేందర్ గురువారం అవగాహన కల్పించారు. అనంతరం ఆయా గోశాలలో నియామకమైన సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి శ్రీధర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కోడెలు, ఆవుల సంరక్షణ పై వివరించారు. ప్రతిరోజు జీవాలకు పచ్చి గడ్డి, ఎండు గడ్డి, ధాన మూడుసార్లు ఇవ్వాల్సి ఉంటుందని, వాటికి నిత్యం పరిశుభ్రమైన నీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. జీవాలు ఉండే పరిసరాలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. అలాగే వాటి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఘోషాలలోని పశు వైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. గోశాలలో పశువైద్యాధికారి, సహాయకులు, అటెండర్ తదితరులు అందుబాటులో ఉంటారని వెల్లడించారు. గోశాలలోని జీవాలకు సీజనల్ గా అన్ని టీకాలు వేసేలా చూసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క సిబ్బంది బాధ్యతగా తమ విధులు నిర్వర్తించి జీవాలను సంరక్షించాలని స్పష్టం చేశారు.

# రాజన్న నిత్య అన్నదానం కు దాతల విరాళం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** న్యూఢిల్లీలో ప్రస్తుతం నివాసం ఉంటున్న బోయినపల్లి మండలం వరదవెల్లి వాస్తవాడైన పీచర శ్రీహర్ష, సుప్రీంకోర్టు న్యాయవాదిగా, ఆయన కుటుంబ సమేతంగా శ్రీ హర్ష స్నేహితులైన శ్రీ కృష్ణ కుమార్ తో కలిసి గురువారం రోజున వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ని దర్శించుకున్నారు.

స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ నిత్య అన్నదాన ట్రస్టుకు పీచర శ్రీహర్ష, ఒక లక్ష రూపాయలు, మరియు ఆయన స్నేహితుడు మరొక సుప్రీంకోర్టు అడ్వకేట్ శ్రీకృష్ణ ఒక లక్ష రూపాయలు మొత్తం 2 లక్షల రూపాయలు విరాళంగా పరిపాలన విభాగం సహాయ కార్యనిర్వహణాధికారి శ్రావణ్ కు అందజేశారు.

# వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వ కులాభరణం శ్రీనివాస ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం, మతతత్వ బిజెపి పార్టీతో అలుపెరుగని పోరాటం చేస్తున్నాడు అన్నారు.

కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ఎండనక, వాన అనక, చలిలో సైతం 4500 కిలోమీటర్ల పాదయాత్ర చేసి దేశంలో బిజెపి అరాచకాలను ఎండగట్టిన ఘనుడు రాహుల్ గాంధీ అన్నారు.

దేశంలోని పేద బడుగు బలహీన వర్గాలను, యువతను అభివృద్ధి వైపు నడిపించడమే లక్ష్యంగా రాహుల్ గాంధీ ముందుకు వెళ్తున్నారని కొనియాడారు. రాహుల్ గాంధీ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమినేని కరుణాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నేదురి రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్, రాధాకృష్ణ, జాగిరి సురేష్, గణేష్, సుధీర్, గంగరాజు, పింగళి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు సమస్యలను అసిస్టెంట్ సివిల్ సప్లైస్ ఆఫీసర్ దృష్టికి తీసుకువెళ్ళిన శ్రీకాంత్ యాదవ్



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గంలో డివిజన్ల వారిగా పాదయాత్ర చేసి ప్రజాసమస్యలని తెలుసుకుని సమస్యలల్లో రేషన్‌కార్డులు సంబంధిత అధికారులు ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని ప్రజలు మాదృష్టికి తీసుకోచ్చారు. ఈ సమస్యను గురువారంనాడు , గోషామహల్ నియోజకవర్గంలో రేషన్ కార్డుల జారీకి సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులతో కలిసి అసిస్టెంట్ సివిల్ సప్లైస్ ఆఫీసర్ మరియు సూపరింటెండెంట్‌ను కలిసి వారి దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కారం అయ్యేవిధంగా చేయాలని కోరడంతో సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ టీపీసీసీ మీడియా కోఆర్డినేటర్ మాట్లాడుతూ ప్రజాసమస్యలపై గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలు ప్రజలకు తెలిసే విధంగా పనిచేస్తున్నాం. స్థానిక సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం అయ్యేవిధంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ యాదవ్ టీపీసీసీ మీడియా కోఆర్డినేటర్, (గోషామహల్ నియోజకవర్గం)ఎస్. ధన్ రాజ్ నగర ఉపాధ్యక్షుడు, కేడీసీసీడి. రాజ్ కుమార్ తదితరులు పాల్గోన్నారు.

# బేగంబజార్ డివిజన్‌లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** గోషామహల్ నియోజకవర్గం బేగంబజార్ డివిజన్ ఉస్మాన్ షాయి ప్రాంతంలోని నిర్మల్ కుమార్ యాదవ్ ఓబీసీ కాంగ్రెస్ పార్టీ నేషనల్ కో ఆర్డినేటర్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పార్లమెంట్లో ప్రతి పక్ష నాయకులు జన్మ దినోత్సవం సందర్భంగా కేక్ కోసి ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో బద్దం సతీష్ గౌడ్ కన్వీనర్ గోషామహల్ నియోజకవర్గం డెవలప్మెంట్ ఫోరమ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శామ్ సింగ్ బి బ్లాక్ ప్రెసిడెంట్, బద్రీనాథ్ డివిజన్ ప్రెసిడెంట్, కిషన్ టీపీసీసీ ఓబీసీ వైస్ చైర్మెన్, చేతన్ యాత్ కాంగ్రెస్ నాయకులు, రాధా క్రిష్ణ ఎస్ సి సెల్ నగర వైస్ ఛైర్మెన్,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# బనకచర్ల పాపం కేసీఆర్‌దే డాక్టర్ కోట నీలిమ.



**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం తలపెట్టిన బనకచర్ల – గోదావరి ప్రాజెక్ట్ నిర్మాణానికి పునాది వేసిన పాపం ముమ్మాటికీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, సనత్ నగర్ నియోజకర్గ ఇంచార్జ్ డాక్టర్ కోట నీలిమ అన్నారు. కేసీఆర్ అప్పటి ఏపీ ముఖ్యమంత్రితో చేతులు కలిపి తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారని తెలిపారు. తెలంగాణ నీటి ప్రయోజనాలను గత ప్రభుత్వం కాపాడలేదని చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిందంతా చేసి అధికారం పోయాక బయటకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని తెలిపారు.

కేసీఆర్ అప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లి రాయలసీమను సస్యశ్యామలం చేసి రతనాల సీమగా మారుస్తాను అని మీడియా ముఖంగా చెప్పింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఏపీలో తలపెట్టబోయే ప్రతి ప్రాజెక్ట్‌కు పెద్దన్నగా ఉంటానని కేసీఆర్ హామీ ఇచ్చింది మర్చిపోయారా అని బీఆర్ఎస్ నేతలను నిలదీశారు. కేసీఆర్ ఇచ్చిన భరోసాతోనే ఏపీ ప్రభుత్వం ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్ట్ కడుతుందని పేర్కొన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసే పనులు మానుకోవాలని డాక్టర్ కోట నీలిమ సూచించారు. 3 వేల టీఎంసీల మిగులు జలాలు గోదావరిలో ఉన్నాయని కేసీఆర్ చెప్పడం వల్లే ఏపీ సీఎం చంద్రబాబు బనకచర్ల చేపట్టారని కానీ.. గోదావరి బేసిన్‌లో తెలంగాణకు 968 టీఎంసీలు, ఏపీకి 518 టీఎంసీలు మాత్రమే ఉన్నాయని తెలిపారు.

గోదావరిపై తెలంగాణ కట్టిన ప్రాజెక్టులకు 968 టీఎంసీలు వాడుకోవడానికి ముందుగా అనుమతులు రావాలని.. తెలంగాణ ప్రాజెక్టులు కట్టి వాడుకున్నాక మిగిలిన నీళ్లు కిందకు పోతే.. వాటిని మిగులు జలాలు అంటారని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని డాక్టర్ కోట నీలిమ తెలిపారు. అలా వెళ్లిన నీటిని ఏపీ ప్రభుత్వం వాడుకుంటే మాకు అభ్యంతరం లేదని సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు గుర్తు చేశారు. కానీ ఏపీ ప్రభుత్వం సమ్మక్క సాగర్, సీతారామ్ సాగర్‌తో సహా మరికొన్ని ప్రాజెక్టులకు అడ్డుపడి అనుమతులు రాకుండా చేసి.. ఇప్పుడు మిగులు జలాలు అని అంటున్నారని పేర్కొన్నారు. అసలు మిగులు జలాలు ఎక్కడున్నాయి.. నిజంగా 3000 టీఎంసీల మిగులు జలాలు ఉంటే.. అందులో 1500 టీఎంసీలు వాడుకునేలా ఏపీ ప్రభుత్వం తెలంగాణ నుంచి ఎన్‌వోసీ తీసుకోవాలన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఆమె సమర్థించారు. కేసీఆర్ చేసిన ద్రోహం వల్లే తెలంగాణకు ఈ నీటి కష్టాలు వచ్చాయన్నారు.

గడిచిన పదేళ్లు కేసీఆర్ అబద్ధాలతో తెలంగాణ ప్రజలనే కాకుండా ఆంధ్రప్రదేశ్ ప్రజలను కూడా మోసం చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బనకచర్లను అడ్డుకుంటామని వివరించారు. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన కేసీఆర్.. బనకచర్లకు అనుమతులు ఇచ్చి తెలంగాణ ప్రజల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు.

ఇకనైనా బీఆర్ఎస్ నేతలు అబద్ధాలు చెప్పడం మానుకోవాలని హితవు పలికారు. అప్పుల్లో ఉన్నా కూడా ధైర్యం కోల్పోకుండా ఓ వైపు సంక్షేమాన్ని.. మరోవైపు అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ.. రేయింబవళ్లు తెలంగాణ భవిష్యత్ తరాల కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సహకరించాలని కోరారు. ప్రజలు అమాయకులు కాదని వారికి అన్నీ తెలుసని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధికి అడ్డుపడవద్దని బీఆర్ఎస్ నేతలకు సూచించారు డాక్టర్ కోట నీలిమ.







**శేర్ లింగం ప్రజాబలం ప్రతినిధి:** గురువారంనాడు లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు మరియు ప్రియతమ నేత రాహుల్ గాంధీ 55 వ జన్మదినాన్ని పురస్కరించుకొని మియాపూర్ లోని ఓంకార్ నగర్ వీకర్ సెక్షన్ కాలనీలో ఒక ఎన్జీవో స్కూల్ నడుపుతున్నారు అక్కడ పిల్లలు ఇదివరకు రోడ్లమీద అడుక్కోవడం లేదా వాళ్ళ తల్లిదండ్రులు చెత్త ఏరుకునే వారు మరియు చెత్త బండ్లు నడిపే వాళ్ళు.. ఆ చిన్నారుల మధ్య ఈరోజు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి చాక్లెట్స్ పంచడం జరిగింది. వాళ్ళ మొఖంలో చిరునవ్వు చూసి చాలా ఆనందంగా అనిపించింది మరియు సంతోషాన్ని కలిగించింది. పి.చంద్రిక ప్రసాద్ శేర్లింగంపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

# బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ తో మంత్రి లోకేష్ భేటీ

### ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యలో ఎఐ టూల్స్ వినియోగంపై చర్చ

### నైపుణ్య శిక్షణ అంశాలు మరియు గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ స్థాపన కు సహకారం పై ఒప్పందం

### ఉన్నత విద్యలో సంస్కరణలు, సాంకేతిక మద్దతుపై సమీక్ష







న్యూఢిల్లీ: బ్రిటన్ మాజీ ప్రధాని, టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్(టిబిఐ) వ్యవస్థాపకుడు టోనీ బ్లెయిర్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. న్యూఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ లో టోనీ బ్లెయిర్ ను మంత్రి లోకేష్ కలుసుకుని పలు అంశాలపై చర్చించారు. గత ఏడాది జులైనెలలో బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముంబాయిలో కలిశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యావ్యవస్థలో ఎఐ టూల్స్ ను ఉపయోగించడానికి తమ సంస్థ అయిన టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్(టిబిఐ) ద్వారా సహకరించేందుకు టోనీ బ్లెయిర్ అంగీకరించారు. ఆ మేరకు విద్యారంగంలో అధునాతన సాంకేతికతను అమలుచేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడానికి ఎపి విద్యాశాఖ, టోనీబ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ (టిబిఐ) నడుమ 2024 డిసెంబర్ లో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా టిబిఐ విజయవాడలో తమ ఎంబెడెడ్ బృందాన్ని మోహరించి రెండు ప్రధాన అంశాలపై దృష్టి సారించి అభివృద్ధి చేస్తోంది. అందులో 1). ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యలో సంస్కరణలు 2). గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ స్థాపన. ఎపి విద్యాశాఖ, టిబిఐ నడుమ ఒప్పందం తర్వాత ఏ మేరకు పురోగతి సాధించారనే అంశంపై ఇద్దరు నేతలు సుదీర్ఘంగా సమీక్షించారు. రాష్ట్రంలో అమలుచేస్తున్న నైపుణ్యాభివృద్ధి ఎజెండా, స్కిల్ సెన్సస్, దేశం వెలుపల యువతకు ఉపాధి వంటి అంశాల్లో టిబిఐ సాంకేతిక మద్దతుపై ఈ సమావేశంలో చర్చించారు. గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (GiGG) సలహాబోర్డులో చేరాల్సిందిగా టోనీ బ్లెయిర్ ను మంత్రి లోకేష్ ఈ సందర్భంగా ఆహ్వానించారు.
నైపుణ్య శిక్షణ అంశాలు మరియు గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ స్థాపన కు సహకారం పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్ మధ్య ఒప్పందం కుదిరింది. ఆగస్టులో విశాఖపట్నంలో జరగబోయే రాష్ట్రాల విద్యామంత్రుల కాంక్లేవ్ కు TBI భాగస్వామిగా ఉంటుందని టోనీ బ్లెయిర్ అన్నారు. ఈ సమావేశంలో విద్య శాఖ కార్యదర్శి కోన శశిధర్, టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీవారికి దర్శించుకున్న మంత్రి వివేక్

తిరుమల తెలంగాణ కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గురువారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. మంత్రి బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చా . ఆ దేవదేవుని ఆశీస్సులు తీసుకోవడం చాలా సంతోషంగా ఉంది . తెలంగాణ ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలని, సంక్షేమ పథకాలు అమలు కావాలని శ్రీవారిని ప్రార్థించా. ఇందిరమ్మ ఇల్లుల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇందిరమ్మ పక్క ఇళ్లలు కట్టిస్తే 12 ఏళ్ల తెలంగాణ ప్రజల కల నెరవేరుతుంది. రైతు భరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ, సన్నబియ్యం వితరణతో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com